21-6Pg1exHMNWJQE.qxd:21-6Pg1exHMNWJQE.qxd 01/01/01 8:27 AM Page 1

: fb.com/vaartha Digital

WWW.VAARTHA.COM

epaper.vaartha.com

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

21-6-2025 శనివారం

సంపుటి: 31 సంచిక: 140

పేజీలు: 12 వెల: 6.50

# వన్ ఎర్త్.. వన్ హెల్త్

## నేటి 'యోగా డే' సందేశం

### దేశ, విదేశాల్లో పెద్దఎత్తున వేడుకలు

### లక్ష పైగా కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

### విశాఖలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూన్ 20:** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రత్యేక కేంద్రాల్లో యోగా దినోత్సవం జరగనున్నది. ప్రధాని మోడీ స్వయంగా పాల్గొనే ఈకార్యక్రమాన్ని ప్రతి ఏటా జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినంగా పరిగణించాలని ఐక్యరాజ్యమితి 2014డిసెంబరు 11వ తేదీన ప్రకటించింది. అంతకుముందు 2014 సెప్టెంబరు 27వ తేదీ జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధుల సభ 69వ సదస్సులో ప్రధాని మోడీ స్వయంగా యోగా డేను ప్రతిపాదించారు. >>2

# గిన్నిస్ 'యోగా'

### నేడు విశాఖలో అపూర్వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

### ప్రధాని మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రత్యేక అతిథులు హాజరు

### గిన్నిస్ రికార్డు లక్ష్యంగా లక్షల మందితో 'యోగా'

### ఉదయం 6.30 గం. నుంచి కార్యక్రమం ఆరంభం



శుక్రవారం విశాఖ విమానాశ్రయంలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 20, ప్రభాతవార్త:** యోగాంధ్ర కార్యక్రమానికి విశాఖ ముస్తాబైంది. అంతర్జాతీయ యోగా దినోత్సవంని గిన్నిస్ బుక్ రికార్డు లక్ష్యంగా భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసారు. సాగరతీరం 26 కిలోమీటర్లలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు మూడు రోజులుగా నగరంలో తిష్టవేసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. శుక్రవారం ఉదయం మంత్రి నారా లోకేష్ రాగా సాయంత్రం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచ్చేసారు. విశాఖపట్నం సముద్ర తీరంలో గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సుమారు 5 లక్షలమందితో శనివారం యోగా ప్రదర్శన నిర్వహించేందుకు ప్రభుత్వం యంత్రాంగం శుక్రవారంనాటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. విశాఖ సముద్ర తీరం లో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేశారు. బీచ్‌రోడ్డులోని కాళీమాత ఆలయం నుంచి భీమునిపట్టణం వరకు మొత్తం 26 కిలోమీటర్ల మేర యోగాభ్యాస ప్రదర్శనను నిర్వహిస్తారు. దీని >>2

# పుట్టిన రోజున రాష్ట్రపతి కంటతడి

### అంధ విద్యార్థుల గీతాలాపనతో భావోద్వేగం



డెహ్రాడూన్‌లోని ఓ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము కంటతడిపెట్టిన దృశ్యం

**డెహ్రాడూన్, జూన్ 20:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన పుట్టిన రోజున ఒక ప్రత్యేక కార్యక్రమంలో భావోద్వేగానికి గురయ్యారు. డెహ్రాడూన్‌లోని అంధ విద్యార్థులు తమ గానంతో శుభాకాంక్షలు తెలుపగా, ఆమె కంటతడి పెట్టారు. ఈ సంఘటన పలువురి హృదయాలను హత్తుకుంది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన జన్మదినోత్స >>2

# అమరావతి రైతులపై కేసుల ఉపసంహరణ

**విజయవాడ,జూన్20.ప్రభాతవార్తప్రతినిధి:** మూడు రాజధానుల ప్రతిపాదనకు వ్యతిరేకంగా విజయవాడలోని సీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అమరావతి రైతులపై గత ప్రభుత్వ హయంలో సెట్టిన కేసును రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించుకుంది. 2020 ఆగస్టు 26న గవర్నర్‌పేట లోని సీఆర్‌డీఏ కార్యాలయం వద్ద అమరావతి రైతులు మూడు రాజధానులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. నిరసన ర్యాలీ తీసేందుకు ప్రయత్నించారు. అప్పట్లో అమరావతి రైతులపై తీవ్ర నిర్బంధం,అణచివేత అమలు చేసిన జగన్ ప్రభుత్వం వారిపై దాష్టీకానికి పాల్పడింది. మూడు రాజధానులకు వ్యతిరేకంగా గొంతెత్తిన ప్రతి ఒక్కర్నీ అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించింది.

జొన్నలగడ్డ మనోజ్‌కుమార్,జొన్నలగడ్డ రవి,గద్దల వెంకటేశ్వరరావు,కొమ్మినేని సాంబశివరావు, అంబూరి రామాంజనేయులు,జమ్ముల నాగబాబు,జమ్ముల సురేష్,మోతుకూరి వెంకట్రావు,పెన్మత్స ఉదయ్ శంకర్,యుగంధర్,కొమ్మినేని వరలక్ష్మీ,గద్దె ప్రభావతి,అల్లూరి కనకదుర్గ సహా మొత్తం 44 మంది రైతులపై గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఐపీసీ 143,341,188,269 రెడ్‌విత్ 149 సెక్షన్ల క్రింద కేసు పెట్టింది. ఆవేదన తెలియచేసిన పాపానికి అప్పటి నుంచి వీరు వాయిదాలకు నిత్యం న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ కేసు ఉపసంహరించుకూంటూ హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చట్టం ఊరుకోదు: డి సిఎం పవన్


**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** నోరుంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చట్టం చూస్తూ ఊరుకోదని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. చట్టాన్ని అతిక్రమించాలని చూస్తే పరిణామాలు కఠినంగా ఉంటాయన్నారు. అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడే వారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలన్నారు. అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. సినిమాలో చెప్పే డైలాగ్‌లు థియేటర్ వరకే బాగుంటాయని, వాటిని అనుసరిస్తామంటే ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదన్నారు. ఎవరైనా చట్టం, నియమ నిబంధనలను పాటించాల్సిందేనని సూచించారు. డీ సీఎంవో కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో వైకాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరిని తప్పుపట్టారు. జగన్ సినిమా డైలాగుల చెబుతూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో స్పందించారు. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాల్సిందేనని పవన్ కల్యాణ్ తెలిపారు. దీనిపై పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసిందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని స్పష్టం చేశారు. వారిపై రౌడీషీట్లు తెరిచి అసాంఘిక >>2

# ఎపి ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ ఎడ్‌సెట్ రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విడుదల చేశారు. ఈ ప్రవేశ పరీక్ష ఆచార్య నాగర్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో జూన్ 5న నిర్వహించి ఇటీవల ప్రాథమిక కీ విడుదల చేసింది. అధికారులు తాజాగా ఇవాళ ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా 202526 విద్యా సంవత్సరానికి బీఈడీ, బీఈడీ (స్పెషల్) కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ పరీక్షకు ఆంగ్లం, గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం,సామాజిక అధ్యయనం వంటి ఐదు విభాగాల్లో 99.42శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,795మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. అందులో 14,527 మంది అర్హత సాధించినట్లు మంత్రి వెల్లడించారు.అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, ఎడ్‌సెడ్ హాల్‌టికెట్‌తో పాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి ఫలితాలు, ర్యాంక్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలాగే మన మిత్ర వాట్సాప్ 9552300009 ద్వారా ర్యాంకు కార్డులు పొందొచ్చు.

PATANJALI®

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆరోగ్యవంతమైన, సుసంపన్నమైన మరియు ఉజ్వలమైన భారతదేశ నిర్మాణంలో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేయండి



ప్రపంచంలోనే ప్రముఖ యోగా గురు

యోగా ఋషి స్వామి రామ్‌దేవ్ మహరాజ్ నుండి నేరుగా యోగా నేర్చుకోండి

आस्था LIVE — ప్రతీరోజూ ఉ.5.30 గం. నుండి 7.30 గం. మరియు రాత్రి 8.00 గం.

INDIA TV — ప్రతీరోజూ ఉ.7.56 గం. నుండి



యోగాతో నిండిన భారత్: స్వామీ రామ్‌దేవ్‌జీ ఆహ్వానం

ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవనాడు స్వామీజీ నేతృత్వంలో యోగవ్రతులు, స్వదేశీవ్రతులుగా మారి ఆరోగ్యవంతమైన, సుసంపన్నమైన, సమర్థవంతమైన, వ్యవస్థీకృతమైన మరియు అత్యంత ఉజ్వలమైన భారతదేశ నిర్మాణంలో పాల్గొనండి.
పతంజలి ద్వారా గత మూడు దశాబ్దాలలో యోగా, ఆయుర్వేదం మరియు స్వదేశీ విధానాలు ప్రపంచలోని 200 దేశాలలో 200 కోట్ల మందికి పైగా ప్రజలకు వ్యాధుల నుండి విముక్తి, వ్యసనాల నుండి విముక్తి మరియు ఆధ్యాత్మిక జాగృతికి మార్గాలను చూపించాయి. దీనివలన లక్షల కోట్ల రూపాయలు ఆదా కావడమే కాకుండా ఆధ్యాత్మిక, సనాతన జీవన విధానానికి పునాది వేయడం జరిగింది.

"మేల్కొలిపే దేవుడు"

దేశంలోని అగ్రశేణి సాధువులు మరియు ఋషులతోసహా కోట్లాది మంది ప్రజలు స్వామీజీ మహరాజ్‌ను "మేల్కొలిపే దేవుడు'గా భావిస్తారు. దేశమంతటా 25 లక్షల కంటే ఎక్కువ కిలోమీటర్లు ప్రయాణించి 10 కోట్ల మందికిపైగా వ్యక్తులకు యోగాలో శిక్షణ ఇచ్చారు. ఒక కోటి మంది కంటే ఎక్కువ అంకితభావం గల వాలంటీర్లను తయారు చేశారు. వీరు నిస్వార్థంగా మరియు కోరికలు లేకుండా మానవాళికి సేవలందిస్తున్నారు. శిక్షణ పొందిన పతంజలి యొక్క ఈ యోగా సోదరులు, సోదరీమణులు ఒక లక్షకంటే ఎక్కువ యోగా శిబిరాలు మరియు దేశంలోని ప్రతీ గ్రామం, నగరం, వీధి మరియు ప్రాంతాలలో క్రమబద్ధంగా యోగా తరగుతుల ద్వారా ఆరోగ్యం మరియు జాగృత సందేశాన్ని వ్యాపింపజేస్తున్నారు. ప్రతీరోజూ ఉదయమే మేల్కొని యోగా ఆచరించడమనే ఈ విప్లవం భారతదేశాన్ని నూతన దిశగా తీసుకువెళుతోంది.

**నిస్వార్థంగా మానవ సంక్షేమం కొరకు ప్రచారం** దేశమంతటా వ్యాపించిన 10,000 కంటే ఎక్కువ పతంజలి కేంద్రాలు మరియు 2,500 మంది అర్హత పొందిన, శిక్షణ పొందిన వైద్యుల ద్వారా యోగా, ఆయుర్వేదం మరియు స్వదేశీ రంగాలలో పతంజలి విస్తృతమైన సేవలను అందిస్తోంది. ఆర్థికపరంగా మనము లెక్కించినట్లయితే, దేశ నిర్మాణం నిమిత్తం ఒక లక్ష కోట్ల రూపాయల కంటే ఎక్కువగా తోడ్పాటు అందించినట్లవుతుంది. పతంజలి యొక్క ప్రతీ ప్రాజెక్టు భారతమాత సేవకు అంకితం చేయబడుతోంది.

**స్వదేశీ నుండి సుసంపన్నత : దాతృత్వం కొరకు సంపన్నత** ఆక్స్‌ఫామ్ గ్లోబల్ (యూకే) మరియు ఇతర ఏజెన్సీల సర్వే ప్రకారం, 1765 మరియు 1900 మధ్య, అక్రమణదారులైన విదేశీ కంపెనీలు 100 ట్రిలియన్ డాలర్లకు పైగా విలువ గల వాటిని భారతదేశం నుండి దోచుకున్నాయి మరియు ఈ దోపిడీ నేటికీ కొనసాగుతున్నది. స్వదేశీ ఉద్యమం ద్వారా ఈ దోపిడీని ఆపాలని మరియు భారతదేశాన్ని ఆర్థికపరంగా శక్తివంతంగా తీర్చిదిద్దుటలో సహకరించాలని స్వామీజీ నిర్ణయించుకున్నారు. "దాతృత్వం కొరకు సంపన్నత" : పతంజలి తన లాభాలలో 100% భారతదేశ సేవ కోసం నిస్వార్థంగా పెట్టుబడి పెట్టింది. పెడుతోంది మరియు పెట్టుబడి పెట్టుట కొనసాగిస్తుంది.

**భారతీయ శిక్షా బోర్డ్ ద్వారా మెకాలే విద్యా విధానం నుండి విముక్తి** 1835 తర్వాత బ్రిటీష్‌వారి ద్వారా అమలులోకి తీసుకురాబడిన మెకాలే విద్యా విధానం నుండి భారతదేశానికి విముక్తి కల్పించేందుకు, పతంజలి గురుకులం మరియు ఆచార్యకులం వంటి సంస్థలలో పిల్లలను భారతీయ శిక్షా బోర్డ్ మార్గదర్శకత్వంలో ఉత్తమ వ్యక్తిత్వం, స్వభావం మరియు నాయకత్వ లక్షణాలు కలిగిన వారిగా తీర్చిదిద్దుతోంది. తదుపరిగా, భారతీయ శిక్షా బోర్డ్‌తో లక్షలాది పాఠశాలలను అనుబంధంగా చేసుకుని మేము నూతన భారత దేశాన్ని నిర్మిస్తున్నాం. పతంజలి గురుకులం, ఆచార్యకులం, పతంజలి విశ్వవిద్యాలయాలలో మీ పిల్లలను చదివించండి మరియు BSBతో కలిసి దేశ నిర్మాణమనే ఉత్తమ యజ్ఞంలో మీ పాత్ర పోషించండి.

**ఆరోగ్య విప్లవం : ఆరోగ్యవంతమైన భారతదేశం** చరక, సుశ్రుత, ధన్వంతరి మరియు పతంజలి వంటి గొప్ప ఋషుల నుండి పొందిన సాంప్రదాయ పరిజ్ఞానం ఆధారంగా శాస్త్రీయ పరిశోధనతో పతంజలి వెల్‌నెస్, యోగాగ్రాం మరియు నిరామయం వంటి ప్రపంచ స్థాయి ఇంటిగ్రేటెడ్ ట్రీట్‌మెంట్ సెంటర్లు నెలకొల్పబడినవి. ఈ సెంటర్ల ద్వారా కోట్లాది మంది ఆరోగ్యవంతంగా, దృఢంగా మారుతున్నారు. ప్రతీ వ్యక్తి స్వయంగా యోగా ఆచరించాలని మరియు 10 మంది ఇతరులను యోగా ఆచరించుటకు ప్రోత్సాహించాలని స్వామీజీ పిలుపునిస్తున్నారు. అవగాహన కలిగిన కనీసం 1% మంది ప్రజలైనా ఉదయమే యోగా చేయడం మరియు యోగా ఆధారిత సనాతన జీవన విధానాన్ని అనుసరిస్తూ ఉంటే, భారతదేశ హెల్త్ బడ్జెట్ ఒకనాటికి జీరోకు చేరుకుంటుంది.

**పరిశోధన మరియు పరిష్కారాలు : సైన్స్ మరియు సాంప్రదాయాల సంగమం** పతంజలి వద్ద 500 మందికి పైగా శాస్త్రవేత్తలు కాలేయం, మూత్రపిండాలు, గుండె మెదడు మరియు శ్వాసకోస వ్యవస్థ వ్యాధుల కొరకు ఏళ్ల తరబడి పరిశోధన చేసిన తరువాత రుజువు ఆధారిత ఔషధాలను అభివృద్ధి చేశారు. మా శాస్త్రవేత్తలు 5,000కు పైగా పరిశోధన ప్రోటోకాల్స్ మరియు పరిశోధన పత్రాలు 500కు పైగా అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయి. ఆయుర్వేదాన్ని ఔషధాల పరిశోధన మరియు రుజువు ఆధారిత వ్యవస్థగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేందుకు దోహదం చేసింది.

**యోగా ధర్మం ఇప్పుడు యుగధర్మంగా మారాలి : సనాతనమే ఏకైక పరిష్కారం** ప్రస్తుతం యోగా మరియు సనాతన ధర్మం ప్రపంచానికి అవసరం. యోగా మరియు సనాతన విలువల ద్వారా పతంజలి ఒత్తిడి, వ్యాధులు, సామాజిక మరియు సాంస్కృతిక క్షీణతతో పోరాడుతున్న ప్రపంచానికి క్రొత్త దిశానిర్దేశం చేస్తుంది. **రండి, యోగా ధర్మం ఆధారంగా సనాతన జీవన విధానాన్ని స్వీకరించండి.**

**ఐదు గొప్ప విప్లవాలకు ఆహ్వానం** విద్య, వైద్యం, ఆర్థిక మరియు సాంస్కృతిక బానిసత్వం నుండి విముక్తి కల్పిస్తూనే భారతదేశాన్ని ఆర్థిక మరియు ఆధ్యాత్మిక శక్తిగా మార్చడానికి పతంజలి కృషి చేస్తోంది. పతంజలి లక్షకుపైగా గోవులను పెంచుతోంది మరియు గోవులను రక్షించడానికి ఒక పెద్ద కార్యాచరణ ప్రణాళికపై పనిచేస్తోంది.

**పతంజలి వారి స్వచ్ఛమైన మరియు సాత్విక ఉత్పత్తులను ఉపయోగించండి, మీ పిల్లలను మరియు కుటుంబాన్ని కల్తీ అనే విషం నుండి రక్షించండి.**



# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం (నమూనా) నెం.6ఎ

జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, తిరుపతి.

ఆర్.ఒ.సి.నెం.G2/327/2025 తేది. 19.06.2025

(2013వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసము, పునస్తాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టములో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2018లో రూల్స్19 సబ్ రూల్-(1) ననుసరించి)

## ప్రాధమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలు లో చూపబడిన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలము, కరేడు గ్రామము నందలి య. 506.34 సెంట్లు (హెక్టార్లు 204.90) భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయముల సంస్థవారుఉలవపాడు మండలము కరేడు గ్రామము నందు పారిశ్రామికవాడస్థాపన కోసంకరేడు గ్రామములో భూములు అవసరమై వున్నవని, శ్రీయుత జిల్లా కలెక్టర్,శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా వారు భావించినందున భూసేకరణ, పునరావాసము, పున:స్థాపనలో పునరుపాధికల్పనచట్టం-2013 నందలి 11 వ విభాగపు 1 వ ఉప విభాగములోని నిభంధనలనుఅనుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంభందించినయావన్మందికిఎరుకనిమిత్తము ఇందుమూలముగా నోటీసు జారీ చేయడమైనది.

2018 భూసేకరణ, పునరావాసము, పున: స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013 లో 30 వ చట్టం) సెక్షన్ 10(ఎ) ప్రకారము "ఉలవపాడు మండలము కరేడు గ్రామములో పారిశ్రామిక వాడ ఏర్పాటు కోసంభూములు అవసరమై వున్న విషయములో "సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియూ లేవు.

శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు వారు చట్టములోని విభాగము 12 క్రింద సంక్రమించబడిన అధికారములను వినియోగించేందుకు శ్రీయుత స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కావాలి వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది. తద్వారా శ్రీయుత స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కావాలి వారు మరియు వారి సిబ్బంది ప్రతిపాదిత భూమిలోనికి ప్రవేశించుటకు, సర్వే చేయుటకు, మట్టి, నీరు నమూనా సేకరించుటకు భూ పరీక్ష నిర్వహించుటకు అధికారమివ్వడమైనది.

పై చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాధమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి శ్రీయుత జిల్లా కలెక్టర్,శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, మరియు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,కావాలి వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము మరియు కొనుగోలు (క్రయ, విక్రయాలు) ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

భూములకు సంబందించి శ్రీయుత నెల్లూరు జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కావలి వారి కార్యాలయములందు ఉంచబడిన పటమును కార్యాలయపు పని దినములలో పరిశీలించుకొనవచ్చును.

పై చట్టములో సెక్షన్-15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు ఆక్షేపణలు ఉన్నయెడల సంభందించిన వ్యక్తి /వ్యక్తులు ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది)దినములలోగా శ్రీయుత జిల్లా కలెక్టర్,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,నెల్లూరు మరియు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,కావాలి వారి ఎదుట అభ్యంతరములు దాఖలు చేసుకొనవచ్చును.

### షెడ్యూల్

జిల్లా: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు మండలం: ఉలవపాడు గ్రామము: కరేడు

| క్రమ సంఖ్య | సర్వేనం. ఉపసబ్ డివిజన్ నెం. | పూర్తివి స్తీర్ణం | భూమిరకం | సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | సంబందితఆసామిపేరు మరియు పట్టాదారుని చిరునామా పట్టాదారు/అనుభావదారు | సరిహద్దులు | | | | చెట్లు,కట్టడములు, మరియు ఇతరముల వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | – | 309 | 309/B | 306 | |
| 2 | | | పట్టా | | మందలపుతిరుమల దేవి (శ్రీనివాసులు) | – | 309 | 309/B | 306 | |
| 3 | | | పట్టా | | మందలపుశేషమ్మ (శేషయ్య) | – | 309 | 309/B | 306 | |
| 4 | | | పట్టా | | మందలపురమణయ్య (వెంకట సుబ్బయ్య) | – | 309 | 309/B | 306 | |
| 5 | | | పట్టా | | బొడ్డుసాంబశివరావు (NA) | – | 309 | 309/B | 306 | |
| 6 | | | పట్టా | | మందలపువెంకటరావు (వెంకట సుబ్బయ్య ) | – | 309 | 309/B | 306 | |
| 7 | | | పట్టా | | మందలపుసిద్ధయ్య (వెంకట సుబ్బయ్య) | – | 309 | 309/B | 306 | |
| 8 | | | పట్టా | | మందలపుబ్రహ్మయ్య (కృష్ణయ్య ) | – | 309 | 309/B | 306 | జామాయిల్ &అక్కా |
| 9 | 307 | 17.76 | పట్టా | 16.60 | మందలపుకమలేంద్ర కుమార్ (శ్రీరాములు) | – | 309 | 309/B | 306 | |
| 10 | | | పట్టా | | మందలపురమేష్ (వెంకటేశ్వర్లు ) | – | 309 | 309/B | 306 | |
| 11 | | | పట్టా | | బొడ్డుసాంబశివరావు (NA) | – | 309 | 309/B | 306 | |
| 12 | | | పట్టా | | మందలపురమేష్ (వెంకటేశ్వర్లు ) | – | 309 | 309/B | 306 | |
| 13 | | | పట్టా | | కుంకాళవెంకారెడ్డి (సుబ్బారెడ్డి) | – | 309 | 309/B | 306 | |
| 14 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | – | 309 | 309/B | 306 | |
| 15 | | | పట్టా | | ఉప్పలపాటిలలిత కుమారి (వెంకట హరిప్రసాద్ రాజు ) | – | 309 | 309/B | 306 | |
| 16 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | – | 309 | 309/B | 306 | |
| 17 | 309/B | 7.02 | పట్టా | 2.46 | ఇతరులు (ఇతరులు) | 311/A | – | 310 | 307, 308 | |
| 18 | 310 | 5.98 | పట్టా | 4.77 | ఇతరులు (ఇతరులు) | 309/B | 311/B | 311/A | – | సపోటా |
| 19 | | | పట్టా | 0.65 | కుంకాళవెంకారెడ్డి (సుబ్బారెడ్డి) | 310 | – | 311/A | – | |
| 20 | 311/B | 5.63 | పట్టా | 0.66 | కుంకాళశివప్రసాద్ రెడ్డి (సుబ్బారెడ్డి) | 310 | – | 311/A | – | జామాయిల్ |
| 21 | | | పట్టా | 2.16 | కుండామల్లారెడ్డి (పిచ్చిరెడ్డి) | 310 | – | 311/A | – | |
| 22 | | | పట్టా | 2.14 | ఇతరులు (ఇతరులు) | 310 | – | 311/A | – | |
| 23 | 312 | 3.00 | పట్టా | 1.59 | కుంకాళవెంకారెడ్డి (సుబ్బారెడ్డి) | 311/A | 313 | 315/B | 311/B | జామాయిల్ |
| 24 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 311/A | 313 | 315/B | 311/B | |
| 25 | | | పట్టా | 0.73 | గనిపినేనిశ్రీనివాసులు (వెంకటేశ్వర్లు ) | 310 | 314 | 312 | No.65 Sanampudi | |
| 26 | 313 | 5.83 | పట్టా | 1.68 | మేడూరి.వెంకటసుబ్బయ్య (పిచ్చయ్య) | 310 | 314 | 312 | No.65 Sanampudi | |
| 27 | | | పట్టా | 3.42 | ఇతరులు (ఇతరులు) | 310 | 314 | 312 | No.65 Sanampudi | |
| 28 | | | పట్టా | 1.18 | కుంకాళ్ళమల్లారెడ్డి (వెంకా రెడ్డి) | 313 | 319 | 315/B | No.65 Sanampudi | |
| 29 | | | పట్టా | 2.23 | కుంకాళవెంకారెడ్డి (సుబ్బారెడ్డి) | 313 | 319 | 315/B | No.65 Sanampudi | |
| 30 | | | పట్టా | 2.23 | కుంకాళశివప్రసాద్ రెడ్డి (సుబ్బారెడ్డి) | 313 | 319 | 315/B | No.65 Sanampudi | |
| 31 | 314 | 17.88 | పట్టా | 2.24 | కుంకాళరామకృష్ణారెడ్డి (నరసింహారెడ్డి ) | 313 | 319 | 315/B | No.65 Sanampudi | సపోటా |
| 32 | | | పట్టా | 1.18 | కుంకాళ్ళరామసుబ్బారెడ్డి (వెంకట రెడ్డి) | 313 | 319 | 315/B | No.65 Sanampudi | |
| 33 | | | పట్టా | 2.24 | కుంకాలఆదిశేషారెడ్డి (నరసింహారెడ్డి) | 313 | 319 | 315/B | No.65 Sanampudi | |
| 34 | | | పట్టా | 4.35 | కుండామల్లారెడ్డి (పిచ్చిరెడ్డి) | 313 | 319 | 315/B | No.65 Sanampudi | |
| 35 | | | పట్టా | 2.23 | నల్లపురెడ్డిశివరామిరెడ్డి (నారాయణ రెడ్డి) | 313 | 319 | 315/B | No.65 Sanampudi | |
| 36 | | | పట్టా | 0.70 | కుంకాళ్ళమల్లారెడ్డి (వెంకా రెడ్డి) | 312 | 316 | 295/B | 314 | |
| 37 | 315/B | 3.60 | పట్టా | 0.70 | కుంకాళ్ళరామసుబ్బారెడ్డి (వెంకట రెడ్డి) | 312 | 316 | 295/B | 314 | జామాయిల్ |
| 38 | | | పట్టా | 0.58 | నల్లపురెడ్డిశివరామిరెడ్డి (నారాయణ రెడ్డి) | 312 | 316 | 295/B | 314 | |
| 39 | | | పట్టా | 1.87 | కుంకాళవెంకారెడ్డి (సుబ్బారెడ్డి) | 315/B | – | 305 | 314 | |
| 40 | | | పట్టా | 1.87 | కుంకాళశివప్రసాద్ రెడ్డి (సుబ్బారెడ్డి) | 315/B | – | 305 | 314 | |
| 41 | | | పట్టా | 0.46 | కుంకాళరామకృష్ణారెడ్డి (నరసింహారెడ్డి ) | 315/B | – | 305 | 314 | |
| 42 | | | పట్టా | 3.45 | కుండామల్లారెడ్డి (పిచ్చిరెడ్డి) | 315/B | – | 305 | 314 | |
| 43 | 317 | 11.87 | పట్టా | 0.61 | కుంకాలమాల కొండారెడ్డి (ఆది శేషా రెడ్డి) | 315/B | – | 305 | 314 | సపోటా&జామాయిల్ |
| 44 | | | పట్టా | 1.23 | నల్లపురెడ్డిశివరామిరెడ్డి (నారాయణ రెడ్డి) | 315/B | – | 305 | 314 | |
| 45 | | | పట్టా | 0.25 | కుంకాలసరస్వతి (శివప్రసాద్ రెడ్డి) | 315/B | – | 305 | 314 | |
| 46 | | | పట్టా | 0.25 | కుంకాలశ్రీలత (వెంకారెడ్డి ) | 315/B | – | 305 | 314 | |
| 47 | 318 | 4.36 | పట్టా | 1.09 | కుండామల్లారెడ్డి (పిచ్చిరెడ్డి) | 317 | 319 | – | – | జామాయిల్ |
| 48 | | | పట్టా | 3.27 | కుంకాలమాల కొండారెడ్డి (ఆది శేషా రెడ్డి) | 317 | 319 | – | – | |
| 49 | | | పట్టా | 1.20 | కుంకాళవెంకారెడ్డి (సుబ్బారెడ్డి) | 319 | 320 | – | 322 | |
| 50 | | | పట్టా | 1.21 | కుంకాళశివప్రసాద్ రెడ్డి (సుబ్బారెడ్డి) | 319 | 320 | – | 322 | |
| 51 | 321 | 9.62 | పట్టా | 2.40 | కుండామల్లారెడ్డి (పిచ్చిరెడ్డి) | 319 | 320 | – | 322 | జామాయిల్ |
| 52 | | | పట్టా | 2.24 | కుంకాలమాల కొండారెడ్డి (ఆది శేషా రెడ్డి) | 319 | 320 | – | 322 | |
| 53 | | | పట్టా | 2.58 | ఇతరులు (ఇతరులు) | 319 | 320 | – | 322 | |
| 54 | 322 | 16.26 | పట్టా | 16.26 | శ్రీస్కందపురి జనార్ధనస్వామి వారు (శ్రీ స్కందపురి జనార్ధనస్వామి వారు) | 319 | 323 | 321 | No.65 Sanampudi | |
| 55 | | | పట్టా | 1.29 | మల్లిబోయిన.బూబమ్మ (వెంకట సుబ్బయ్య) | 322 | 330 | 324 | No.65 Sanampudi | |
| 56 | | | పట్టా | 1.29 | గోత్తుల.సింగయ్య (పెద్ద సోమయ్య) | 322 | 330 | 324 | No.65 Sanampudi | |
| 57 | 323 | 11.70 | పట్టా | 1.29 | గోత్తులశ్రీనివాసులు (శింగయ్య ) | 322 | 330 | 324 | No.65 Sanampudi | సపోటా |
| 58 | | | పట్టా | 0.84 | గోత్తులకోటయ్య (సోమయ్య ) | 322 | 330 | 324 | No.65 Sanampudi | |
| 59 | | | పట్టా | 5.89 | ఇతరులు (ఇతరులు) | 322 | 330 | 324 | No.65 Sanampudi | |
| 60 | | | పట్టా | 1.10 | గోత్తులరామయ్య (గంగయ్య) | 322 | 330 | 324 | No.65 Sanampudi | |
| 61 | | | పట్టా | 1.45 | అనుమోలుసుధారాణి (శ్రీ రామారావు ) | 320 | 328 | 325 | 323 | |
| 62 | | | పట్టా | 1.97 | వంకాయలపాటిరామయ్య (ముసలయ్య ) | 320 | 328 | 325 | 323 | |
| 63 | | | పట్టా | 0.33 | గోత్తులరామయ్య (గంగయ్య) | 320 | 328 | 325 | 323 | |
| 64 | | | పట్టా | 0.20 | చిలువూరిఉషారాణి (జయ ఆనంద్ విజయకుమార్ ) | 320 | 328 | 325 | 323 | |
| 65 | | | పట్టా | 0.40 | తిరుమలరాజుచంద్రశేఖర్ రాజు (దసరధ రామరాజు ) | 320 | 328 | 325 | 323 | |
| 66 | | | పట్టా | 1.00 | అనుమోలుసుధారాణి (శ్రీ రామారావు ) | 320 | 328 | 325 | 323 | |
| 67 | | | పట్టా | 2.00 | అనుమోలుసుధారాణి (శ్రీ రామారావు ) | 320 | 328 | 325 | 323 | |
| 68 | 324 | 12.94 | పట్టా | 0.33 | గోత్తులసుబ్బయ్య (గంగయ్య ) | 320 | 328 | 325 | 323 | సపోటా |
| 69 | | | పట్టా | 0.34 | గోత్తులకోటయ్య (గంగయ్య) | 320 | 328 | 325 | 323 | |
| 70 | | | పట్టా | 0.77 | పెయ్యిలశ్రీనివాసులు (రాఘవులు) | 320 | 328 | 325 | 323 | |
| 71 | | | పట్టా | 2.00 | అనుమోలుసుధారాణి (శ్రీ రామారావు ) | 320 | 328 | 325 | 323 | |
| 72 | | | పట్టా | 0.20 | పీవరవెంకట నరశింగరావు (నారాయణరావు ) | 320 | 328 | 325 | 323 | |
| 73 | | | పట్టా | 0.00 | మద్దిబోయినసరస్వతి (శంకరయ్య ) | 320 | 328 | 325 | 323 | |
| 74 | | | పట్టా | 0.00 | గోత్తులరాధ (రంగరాజు ) | 320 | 328 | 325 | 323 | |
| 75 | | | పట్టా | 1.45 | అనుమోలుసుధారాణి (శ్రీ రామారావు ) | 320 | 328 | 325 | 323 | |
| 76 | | | పట్టా | 0.50 | అనుమోలుసుధారాణి (శ్రీ రామారావు ) | 320 | 328 | 325 | 323 | |
| 77 | | | పట్టా | 8.84 | బోలిగర్లకోటయ్య (లక్ష్మయ్య) | 320 | 326 | 305/304 | 324 | |
| 78 | | | పట్టా | 0.65 | అనుమోలుశ్రీ రామారావు (హనుమంత రావు ) | 320 | 326 | 305/304 | 324 | |
| 79 | 325 | 15.60 | పట్టా | 0.12 | మిరియంకోటేశ్వరమ్మ (రమణయ్య ) | 320 | 326 | 305/304 | 324 | మామిడి |
| 80 | | | పట్టా | 0.53 | అనుమోలుశ్రీ రామారావు (హనుమంత రావు ) | 320 | 326 | 305/304 | 324 | |
| 81 | | | పట్టా | 0.23 | గోత్తులసుబ్బయ్య (గంగయ్య ) | 320 | 326 | 305/304 | 324 | |
| 82 | | | పట్టా | 0.42 | అనుమోలుశ్రీ రామారావు (హనుమంత రావు ) | 320 | 326 | 305/304 | 324 | |
| 83 | | | పట్టా | 0.65 | అనుమోలుశ్రీ రామారావు (హనుమంత రావు ) | 320 | 326 | 305/304 | 324 | |
| 84 | | | పట్టా | 0.80 | అనుమోలుశ్రీ రామారావు (హనుమంత రావు ) | 320 | 326 | 305/304 | 324 | |
| 85 | | | పట్టా | 0.69 | పీవరవెంకట నరశింగరావు (నారాయణరావు ) | 320 | 326 | 305/304 | 324 | |
| 86 | | | పట్టా | 0.74 | జోగిన్నల్లి సుజాత (వెంకట రామారావు ) | 320 | 326 | 305/304 | 324 | |
| 87 | | | పట్టా | 0.49 | తిరుమలరాజువెంకట రమణమ్మ (దశరధరామరాజు ) | 320 | 326 | 305/304 | 324 | |
| 88 | | | పట్టా | 0.74 | తిరుమలరాజుదశరధ రామరాజు (వెంకటరామరాజు ) | 320 | 326 | 305/304 | 324 | |
| 89 | | | పట్టా | 0.11 | ఇతరులు (ఇతరులు) | 320 | 326 | 305/304 | 324 | |
| 90 | | | పట్టా | 0.60 | అనుమోలుశ్రీ రామారావు (హనుమంత రావు ) | 320 | 326 | 305/304 | 324 | |
| 91 | | | పట్టా | 0.38 | యేజర్లచిన్నమ్మి (వెంకట సుబ్బయ్య ) | 325 | 334 | 305/304 | 327 | |
| 92 | | | పట్టా | 0.90 | పులివర్తిఆది శేషయ్య (నరసింహం ) | 325 | 334 | 305/304 | 327 | |
| 93 | | | పట్టా | 0.15 | యేజండ్లశ్రీ రాములు (Late వెంకటకృష్ణయ్య) | 325 | 334 | 305/304 | 327 | |
| 94 | | | పట్టా | 0.22 | యేజండ్లశ్రీ రాములు (Late వెంకటకృష్ణయ్య) | 325 | 334 | 305/304 | 327 | |
| 95 | | | పట్టా | 0.43 | ధాన్యాసిమలకొండయ్య (కొండయ్య) | 325 | 334 | 305/304 | 327 | |
| 96 | | | పట్టా | 0.50 | గోత్తులవెంకటేశ్వర్లు (పందిళ్ళయ్య) | 325 | 334 | 305/304 | 327 | |
| 97 | | | పట్టా | 0.55 | బల్లెలప్రభాకర్ రెడ్డి (కోటి రెడ్డి ) | 325 | 334 | 305/304 | 327 | |
| 98 | 326 | 16.68 | పట్టా | 0.75 | బల్లెలప్రభాకర్ రెడ్డి (కోటి రెడ్డి ) | 325 | 334 | 305/304 | 327 | సపాకా |
| 99 | | | పట్టా | 0.74 | అద్దంకిశ్రీనివాసులు (సుబ్బరాయుడు ) | 325 | 334 | 305/304 | 327 | |
| 100 | | | పట్టా | 2.24 | కొంగరివీరారెడ్డి (చిత్తారెడ్డి) | 325 | 334 | 305/304 | 327 | |
| 101 | | | పట్టా | 0.74 | ఆముదాలపల్లిశ్రీనివాసులు (మాలకొండయ్య ) | 325 | 334 | 305/304 | 327 | |
| 102 | | | పట్టా | 0.87 | పీవరవెంకట నరశింగరావు (నారాయణరావు ) | 325 | 334 | 305/304 | 327 | |

# గిన్నిస్ 'యోగా'

>> కోసం మొత్తం 326 కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో కంపార్ట్‌మెంట్‌కు గెజిటెడ్ స్థాయి అధికారిని ఇన్‌ఛార్జిగా నియమించారు. ప్రతీ కంపార్ట్‌మెంట్లో యోగా శిక్షకులు, ముగ్గురు ప్రదర్శకులు, పదిమంది వాలంటీర్లు, ఒక ఏఎన్ఎం, ఆశా వర్కర్, పోలీసు అధికారి, గిన్నీస్ రికార్డు నమోదు కోసం కంపార్ట్‌మెంట్‌కు 10 మంది చొప్పున మొత్తం 4,600 మంది ప్రతినిధులు, ఫుడ్ ఇన్‌ఛార్జి ఒకరు, ఇద్దరు సూపర్‌వైజర్లు, పారిశుధ్య పర్యవేక్షకులు, నలుగురు పారిశుధ్య పనివారు ఉంటారు. యోగా ప్రదర్శకులు 1,438 మంది, శిక్షకులు 907 మంది ఈ కంపార్ట్‌మెంట్లలో సిద్ధంగా ఉంటారు. మొత్తం 4,280 మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ముందుజాగ్రత్త చర్యగా 35 మంది పాములు పట్టేవారితో పాటు పెద్ద సంఖ్యలో గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు. ప్రదర్శనలో పాల్గొనే ప్రతీ ఒక్కరికీ యోగా మేట్, టి షర్ట్ పంపిణీ చేస్తారు. కొన్ని ప్రదేశాల్లో విష పురుగులు చేరకుండా మూడుసార్లు క్రిమిసంహారక మందులను పిచికారీ చేసి, కంపార్ట్‌మెంట్లను సిద్ధం చేశారు. అవసరమైన అత్యవసర మందులు, 104 వాహనాలతో పాటు ప్రతీ ఐదు కిలోమీటర్లకు ఒక 5 పడకల ఆసుపత్రిని సిద్ధం చేశారు. మొత్తం 326 వైఫై పాయింట్స్, 335 ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. అధికారులను, ప్రజలను వేదికల వద్దకు తరలించడానికి మొత్తం 9,995 వాహనాలను వినియోగిస్తున్నారు. వీటిలో 7,295 బస్సులు, 2,500 ఆటోలు, 200 మేక్సీ క్యాబ్‌లు ఉన్నాయి. మొత్తం 75 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. మొత్తం 10,000 మంది పోలీసులు అధికారులు, సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు.18 క్రీడా మైదానాల్లో ప్రదర్శనలు మొత్తం 26 కిలోమీటర్ల సాగర తీరంతో పాటుగా మరో 18 క్రీడా మైదానాల్లో కూడా యోగా ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏయూ మైదానం, చినగదిలి గోల్ఫ్ క్లబ్, పిఎం పాలెం క్రికెట్ స్టేడియం, కొమ్మాది స్టేడియం, ఫోర్ట్ స్టేడియం, రైల్వే ఎగ్జిబిషన్ గ్రౌండ్, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం తదితర 18 క్రీడా మైదానాలు, మరో 30 అదనపు ప్రాంతాల్లో కూడా యోగా ప్రదర్శనలు నిర్వహిస్తారు. **ప్రధాని పర్యటన వివరాలు..** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రమే నగరానికి చేరుకున్నారు. శనివారం ఉదయం 6.25కి ఆర్కే బీచ్‌లోని ప్రధాన వేదిక వద్దకు వస్తారు. 6.30 నుంచి 7.45 వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.

# వన్ ఎర్త్.. వన్ హెల్త్

>> సభలో 69/131కింద ప్రవేశపెట్టిన నాటి తీర్మానానికి మొత్తం 175 సభ్యదేశాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. అప్పటినుంచి ఒక్కొక్క సందేశంతో ప్రతి ఏటా జూన్ 21వ తేదీ యోగా డే నిర్వహిస్తున్నారు. 11వ పర్యాయం నిర్వహిస్తున్న 21వ తేదీ యోగా డేకు 'ఒకే పుడమి ఒకే ఆరోగ్యం'(వన్ ఎర్త్, వన్ హెల్త్) అన్న సందేశాత్మక ప్రచారంతో ఈ యోగా దినోత్సవం అమలుచేస్తున్నారు. ప్రాచీన సాంప్రదాయంనుంచి వచ్చిన అమూల్యమైన వ్యాయామ కసరత్తులుగా పేర్కొంటున్న యోగా వల్ల మన శరీరం, ఆలోచనలు మెరుగుపడతాయని ప్రాచీనకాలంనాటి రుషి పుంగవులే చెప్పారు. వాస్తవానికి ప్రకృతి పరంగా జూన్ 21వ తేదీ సంవత్సరంలో అత్యంత సుదీర్ఘసమయం ఉన్న వేసవి కాలపు చివరిరోజు అని చెపుతారు. ఆరోజు ప్రకృతి మానవశ్రేయస్సు మధ్య సామరస్యాన్ని సూచించేరోజు అయినందున జూన్21వ తేదీనే యోగాడే నిర్వహించాలని నిర్ణయించారు. శనివారం యోగాను దేశంలోని లక్షకుపైగా కేంద్రాల్లో ఏకకాలంలో నిర్వహించనున్నారు. యోగా సంగమంగా పేర్కొంటున్న ఈ ఏడాది కార్యక్రమంలో విశాఖ పట్టణంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న యోగా డే కార్యక్రమాల్లో ప్రధానిమోడీ స్వయంగా పాల్గొని యోగాసనాలు వేస్తారు. ఉదయం 6.30 గంటలనుంచి 7.45 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుంది.

**ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చట్టం ఊరుకోదు: డి సిఎం పవన్**

>> శక్తులను అదుపు చేస్తామని చెప్పారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయాలని వివరించారు. అలాంటి వారిని కట్టడి చేయకపోగా సమర్థించేలా మాట్లాడేవారి నేర ఆలోచనను ప్రజలంతా గమనించాలన్నారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోవద్దని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

# రూ.3,525 కోట్లకు గ్రామీణ రహదారుల నిర్మాణ ప్రాజెక్టు సవరణ

## 2,551 పనులు 2028 ఫిబ్రవరి నెలాఖరుకు పూర్తి చేయాలి

**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త:** గ్రామీణ రహదారుల అభివృద్ధికి చేపడుతున్న ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టిమెంట్ బ్యాంకరు (ఏఐఐబీ)ప్రాజెక్టుకు సంబంధించి రూ.3,525 కోట్లకు సవరించిన అంచనాలను ప్రభుత్వం ఆమోదించింది.ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల "ఎక్స్" వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. 2,551 పనులకు పరిపాలన అనుమతులిస్తూ 2028 ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించింది. గ్రామీణ రహదారులను రూ.5,028 కోట్లతో చేపట్టే ప్రాజెక్టుని 2014-19 సంవత్సరాల మధ్య టిడిపి ప్రభుత్వ హయాంలో ఏఐఐబీ ఆమోదించింది. అంచనా వ్యయంలో బ్యాంకు 70% రుణం, 30%రాష్ట్ర వాటా కిందసమకూర్చాలన్నది ఒప్పందం.

### వారం - వర్జ్యం

తేది : 21-06-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
దశమి ఉ.7.18, ఏకాదశి రా.4.28
అశ్వని రా.7.47
వర్జ్యం సా.4.06-5.35
దు.ఉ.8.13-9.05, మ.12.36-1.28
శుభసమయం: ఉ.5.20-6.00
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** బంధువుల తాకిడి పెరుగును. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** దూర ప్రాంతాలనుండి వచ్చిన వార్తవల్ల కొంత ఊరటచెందుతారు. వస్తుసేకరణ.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కర్కాటకం :** ముఖ్యమైన క్రయ విక్రయాలు నిదానంగా పూర్తిచేస్తారు. ప్రయాణాలలో పరిచయాలు.

**సింహం:** కోర్టుకేసుల నుండి బయట పడతారు. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

**కన్య :** పనులలో ఎదురైన అవరోధాలు, తొలగి ఊరటచెందుతారు. స్వల్ప ధనలాభం.

**తుల :** పరపతి పెరుగుతుంది. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** శ్రమాధికంతో ముఖ్యమైన పనులు పూర్తిచేస్తారు. బాధ్యతలు నెరవేరుస్తారు.

**కుంభం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహన సౌఖ్యం.

**మీనం :** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెరుగుతాయి. వివాహయత్నాలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కంటతడి

>>కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ పాఠశాలలోని పలువురు అంధ విద్యార్థులు ప్రత్యేక గీతాలను ఆలపించి రాష్ట్రపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల నిష్కల్మషమైన ప్రేమ, వారి గాన మాధుర్యానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చలించిపోయారు. వారి ప్రదర్శన సమయంలో ఆమె భావోద్వేగాన్ని ఆపుకోలేక కన్నీటి పర్యంతమయ్యారు. ఈ అపురూపదృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్య మాల్లో వైరల్ అవుతున్నాయి. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ తన ప్రజా జీవితంలో ఇది అత్యంత హత్తుకున్న క్షణాలలో ఒకటని పేర్కొన్నారు. "కల్మషంలేని ఈ చిన్నారుల స్వరం, వారిలోని అంతర్గత బలం, స్ఫూర్తి మనభారతదేశ నిజమైన ఆత్మను ప్రతిబింబిస్తున్నాయి"అని ఆమె వ్యాఖ్యానించారు. విద్యార్థుల ప్రతిభను, వారి ఆత్మ విశ్వా సాన్ని ఆమె ప్రశంసించారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. నెటిజన్లు రాష్ట్రపతి నిరాడంబరతను, చిన్నారుల ప్రతిభను కొనియాడుతున్నారు.

21-06Pg3fBPGOL.qxd:21-06Pg3fBPGOL.qxd 01/01/01 9:29 AM Page 1



| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 103 | | | పట్టా | 0.84 | జోగిన్నపల్లి సుజాత (వెంకట రామారావు ) | 325 | 334 | 305/304 | 327 | |
| 104 | | | పట్టా | 0.80 | తిరుమలరాజువెంకట రమణమ్మ (దశరధరామరాజు ) | 325 | 334 | 305/304 | 327 | |
| 105 | | | పట్టా | 0.84 | తిరుమలరాజుదశరథ రామరాజు (వెంకటరామరాజు ) | 325 | 334 | 305/304 | 327 | |
| 106 | | | పట్టా | 0.20 | గవనిరమేష్ (లక్ష్మి నారాయణ) | 325 | 334 | 305/304 | 327 | |
| 107 | | | పట్టా | 0.33 | జోగిన్నపల్లి సుజాత (వెంకట రామారావు ) | 325 | 334 | 305/304 | 327 | |
| 108 | | | పట్టా | 0.52 | తిరుమలరాజుదశరథ రామరాజు (వెంకటరామరాజు ) | 325 | 334 | 305/304 | 327 | |
| 109 | | | పట్టా | 0.66 | కొంగరివీరారెడ్డి (చిత్తారెడ్డి) | 324 | 333 | 326 | 328 | |
| 110 | | | పట్టా | 0.88 | పీచరవెంకట నరశింగరావు (నారాయణరావు ) | 324 | 333 | 326 | 328 | |
| 111 | | | పట్టా | 0.64 | చిలువూరిఉషారాణి (జయ ఆనంద్ విజయకుమార్ ) | 324 | 333 | 326 | 328 | |
| 112 | | | పట్టా | 0.25 | జోగిన్నపల్లి సుజాత (వెంకట రామారావు ) | 324 | 333 | 326 | 328 | |
| 113 | | | పట్టా | 0.25 | తిరుమలరాజువెంకట రమణమ్మ (దశరధరామరాజు ) | 324 | 333 | 326 | 328 | |
| 114 | 327 | 7.92 | పట్టా | 0.64 | తిరుమలరాజుచంద్రశేఖ ర్ రాజు (దసరధ రామరాజు ) | 324 | 333 | 326 | 328 | |
| 115 | | | పట్టా | 0.25 | తిరుమలరాజుదశరథ రామరాజు (వెంకటరామరాజు ) | 324 | 333 | 326 | 328 | |
| 116 | | | పట్టా | 0.03 | ఇతరులు (ఇతరులు) | 324 | 333 | 326 | 328 | |
| 117 | | | పట్టా | 0.86 | బల్లెలప్రభాకర్ రెడ్డి (కోటి రెడ్డి ) | 324 | 333 | 326 | 328 | |
| 118 | | | పట్టా | 0.86 | కొంగరివీరారెడ్డి (చిత్తారెడ్డి) | 324 | 333 | 326 | 328 | |
| 119 | | | పట్టా | 0.86 | అద్దంకిశ్రీనివాసులు (సుబ్బరాయుడు ) | 324 | 333 | 326 | 328 | |
| 120 | | | పట్టా | 0.89 | కొంగరివీరారెడ్డి (చిత్తారెడ్డి) | 324 | 333 | 326 | 328 | |
| 121 | | | పట్టా | 0.86 | ఆముదాలపల్లిశ్రీనివా సులు (మాలకొండయ్య ) | 324 | 333 | 326 | 328 | |
| 122 | | | పట్టా | 1.94 | మల్లిబోయిన.బూబ మ్మ (వెంకట సుబ్బయ్య) | 324 | 333 | 326 | 328 | |
| 123 | | | పట్టా | 0.65 | గొత్తులసుబ్బయ్య (గంగయ్య ) | 324 | 333 | 326 | 328 | |
| 124 | | | పట్టా | 0.64 | గొత్తులకోటయ్య (గంగయ్య) | 324 | 333 | 326 | 328 | |
| 125 | 328 | 7.75 | పట్టా | 0.50 | మద్దిబోయినరజిని (రాజేంద్ర భారత చైతన్య ప్రసాద్ ) | 324 | 333 | 326 | 328 | |
| 126 | | | పట్టా | 0.50 | గొత్తులప్రసన్న (ఏలికా శ్రీనివాసులు ) | 324 | 333 | 326 | 328 | |
| 127 | | | పట్టా | 0.93 | ఇతరులు (ఇతరులు) | 324 | 333 | 326 | 328 | |
| 128 | | | పట్టా | 1.94 | గొత్తులశ్రీనివాసులు (శింగయ్య ) | 324 | 333 | 326 | 328 | |
| 129 | | | పట్టా | 0.65 | గొత్తులరామయ్య (గంగయ్య) | 324 | 333 | 326 | 328 | |
| 130 | | | పట్టా | 0.33 | మల్లిబోయిన.బూబ మ్మ (వెంకట సుబ్బయ్య) | 323 | 331 | 328 | No.65 Sanampudi | |
| 131 | | | పట్టా | 0.30 | గొత్తులసుబ్బయ్య (గంగయ్య ) | 323 | 331 | 328 | No.65 Sanampudi | |
| 132 | | | పట్టా | 0.81 | గొత్తులకోటయ్య (గంగయ్య) | 323 | 331 | 328 | No.65 Sanampudi | |
| 133 | 330/1 | 10.04 | పట్టా | 1.28 | జాజులరామనయ్య (కోటయ్య) | 323 | 331 | 328 | No.65 Sanampudi | |
| 134 | | | పట్టా | 0.80 | గొత్తులశ్రీనివాసులు (శింగయ్య ) | 323 | 331 | 328 | No.65 Sanampudi | |
| 135 | | | పట్టా | 5.17 | ఇతరులు (ఇతరులు) | 323 | 331 | 328 | No.65 Sanampudi | |
| 136 | | | పట్టా | 0.68 | గొత్తులనరసింహం (గంగయ్య) | 323 | 331 | 328 | No.65 Sanampudi | |
| 137 | | | పట్టా | 0.67 | గోతులగంగాధరరావు (నరసింహం) | 323 | 331 | 328 | No.65 Sanampudi | |
| 138 | | | పట్టా | | గద్దగుంటనాగేశ్వరరావు (వెంకయ్య ) | 330 | – | – | No.65 Sanampudi | |
| 139 | | | పట్టా | | గద్దగుంటచంద్రమోహన్ (వెంకయ్య ) | 330 | – | – | No.65 Sanampudi | |
| 140 | | | పట్టా | | సాధంరమణమ్మ (మాల్యాద్రి) | 330 | – | – | No.65 Sanampudi | |
| 141 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 330 | – | – | No.65 Sanampudi | |
| 142 | 331 | 4.00 | పట్టా | 4.00 | గొత్తులవెంకట రమణమ్మ (యనాదయ్య) | 330 | – | – | No.65 Sanampudi | |
| 143 | | | పట్టా | | గొత్తులవెంకటేశ్వర్లు (అయ్యన్న ) | 330 | – | – | No.65 Sanampudi | |
| 144 | | | పట్టా | | గొత్తులవెంకటేశ్వర్లు (అయ్యన్న ) | 330 | – | – | No.65 Sanampudi | |
| 145 | | | పట్టా | | గొత్తులరమాదేవి (వెంకటేశ్వర్లు) | 330 | – | – | No.65 Sanampudi | |
| 146 | | | పట్టా | 0.50 | నంబూరు.బ్రహ్మయ్య (కోటయ్య) | 328 | 339 | 333 | 331 | |
| 147 | | | పట్టా | 0.65 | గొత్తులశేషయ్య (సుబ్బయ్య ) | 328 | 339 | 333 | 331 | |
| 148 | 332 | 5.41 | పట్టా | 0.68 | గొత్తులవెంకటేశ్వర్లు (అయ్యన్న ) | 328 | 339 | 333 | 331 | |
| 149 | | | పట్టా | 0.07 | గొత్తులవెంకటేశ్వర్లు (అయ్యన్న ) | 328 | 339 | 333 | 331 | |
| 150 | | | పట్టా | 3.51 | ఇతరులు (ఇతరులు) | 328 | 339 | 333 | 331 | |
| 151 | | | పట్టా | | గద్దగుంటశంకరమ్మ (వెంకయ్య ) | 327 | 338 | 334 | 332 | |
| 152 | | | పట్టా | | గద్దగుంటకోటేశ్వరమ్మ (కోటేశ్వరరావు) | 327 | 338 | 334 | 332 | |
| 153 | | | పట్టా | | నంబూరు.బ్రహ్మయ్య (కోటయ్య) | 327 | 338 | 334 | 332 | |
| 154 | | | పట్టా | | గొత్తుల.చినకొండయ్య (సుబ్బయ్య) | 327 | 338 | 334 | 332 | |
| 155 | 333 | 12.70 | పట్టా | 12.70 | గొత్తుల.రమణమ్మ (సింగయ్య) | 327 | 338 | 334 | 332 | సపోటా |
| 156 | | | పట్టా | | గొత్తులబ్రహ్మయ్య (పెదకొండయ్య) | 327 | 338 | 334 | 332 | |
| 157 | | | పట్టా | | గోతులశివరామయ్య (పెదకొండయ్య) | 327 | 338 | 334 | 332 | |
| 158 | | | పట్టా | | గొత్తులకోటయ్య (గంగయ్య) | 327 | 338 | 334 | 332 | |
| 159 | | | పట్టా | | మల్లెబోయినవెంకట సుబ్బయ్య (కొండయ్య) | 327 | 338 | 334 | 332 | |
| 160 | | | పట్టా | | అమ్మనబ్రోలుసుబ్బ య్య (చెంచయ్య) | 327 | 338 | 334 | 332 | |
| 161 | | | పట్టా | | మల్లెబోయినఅన్నపూ ర్ణ (మాధవరావు) | 327 | 338 | 334 | 332 | |
| 162 | | | పట్టా | | మల్లెబోయినగోపి కృష్ణ (సుబ్బారావు) | 327 | 338 | 334 | 332 | |
| 163 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 327 | 338 | 334 | 332 | |
| 164 | | | పట్టా | | పెయ్యాలఉమా (శ్రీనివాసులు ) | 327 | 338 | 334 | 332 | |
| 165 | | | పట్టా | | మల్లెబోయినకాంతారా వు (మాల కొండయ్య) | 327 | 338 | 334 | 332 | |
| 166 | | | పట్టా | | మల్లిబోయిన.బూబ మ్మ (వెంకట సుబ్బయ్య) | 326 | 305/304 | 337 | 333 | |
| 167 | | | పట్టా | | గొత్తుల.సింగయ్య (పెద్ద సోమయ్య) | 326 | 305/304 | 337 | 333 | |
| 168 | | | పట్టా | | గొత్తుల.రమణమ్మ (సింగయ్య) | 326 | 305/304 | 337 | 333 | |
| 169 | 334 | 8.82 | పట్టా | 6.20 | గోతులశివరామయ్య (పెదకొండయ్య) | 326 | 305/304 | 337 | 333 | సపోటా |
| 170 | | | పట్టా | | సాలిఉమా దేవి (రమేష్) | 326 | 305/304 | 337 | 333 | |
| 171 | | | పట్టా | | గొత్తులకోటయ్య (సోమయ్య ) | 326 | 305/304 | 337 | 333 | |
| 172 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 326 | 305/304 | 337 | 333 | |
| 173 | | | పట్టా | | గొత్తులరామయ్య (గంగయ్య) | 326 | 305/304 | 337 | 333 | |
| 174 | | | పట్టా | 0.64 | గొత్తులసుబ్బయ్య (గంగయ్య ) | – | 336 | 305/304 | – | |
| 175 | | | పట్టా | 0.71 | గొర్తులకోటయ్య (గొత్తుల) | – | 336 | 305/304 | – | |
| 176 | | | పట్టా | 0.41 | గొత్తులనారాయణ (కోటయ్య) | – | 336 | 305/304 | – | |
| 177 | 335 | 5.00 | పట్టా | 1.11 | నుకసానిహిమలత (చంద్ర శేఖర్) | – | 336 | 305/304 | – | సపోటా |
| 178 | | | పట్టా | 0.01 | గొత్తులనరసింహం (గంగయ్య) | – | 336 | 305/304 | – | |
| 179 | | | పట్టా | 0.50 | కేసవరపువెంకట శేషమ్మ (జాలిరెడ్డి) | – | 336 | 305/304 | – | |
| 180 | | | పట్టా | 1.06 | గొత్తులశ్రీనివాసులు (శింగయ్య ) | – | 336 | 305/304 | – | |
| 181 | | | పట్టా | 0.30 | బడితలరాములమ్మ (కోటయ్య ) | 335 | 340 | 305/304 | 337 | |
| 182 | | | పట్టా | 1.64 | ఇతరులు (ఇతరులు) | 335 | 340 | 305/304 | 337 | |
| 183 | 336 | 5.67 | పట్టా | 0.30 | ఇతరులు (ఇతరులు ) | 335 | 340 | 305/304 | 337 | సపోటా |
| 184 | | | పట్టా | 1.67 | రావిపాటిసూర్యనారా యణ (మాల్యాద్రి) | 335 | 340 | 305/304 | 337 | |
| 185 | | | పట్టా | 1.24 | టితిరెడ్డిమధుసూదనరా వు (కొండయ్య) | 335 | 340 | 305/304 | 337 | |
| 186 | | | పట్టా | 1.00 | బడితలరాములమ్మ (కోటయ్య ) | 334 | 340 | 336 | 338 | |
| 187 | | | పట్టా | 0.97 | బడితలరాజ్ కుమార్ (రమణయ్య లేటు) | 334 | 340 | 336 | 338 | |
| 188 | 337 | 3.97 | పట్టా | 0.50 | అమ్మనబ్రోలుశ్రీనివాసు లు (చిన్నకోటయ్య) | 334 | 340 | 336 | 338 | సపోటా |
| 189 | | | పట్టా | 0.50 | ఇతరులు (ఇతరులు ) | 334 | 340 | 336 | 338 | |
| 190 | | | పట్టా | 1.00 | రావిపాటిసూర్యనారా యణ (మాల్యాద్రి) | 334 | 340 | 336 | 338 | |
| 191 | 338 | 4.38 | పట్టా | 0.75 | బడితలరాములమ్మ (కోటయ్య ) | 333 | 340 | 337 | 339 | సపోటా |
| 192 | | | పట్టా | 0.33 | బడితలహరిబాబు (కోటయ్య) | 333 | 340 | 337 | 339 | |
| 193 | | | పట్టా | 0.34 | బడితలరామయ్య (కోటయ్య) | 333 | 340 | 337 | 339 | |
| 194 | | | పట్టా | 0.34 | బడితలశివకుమార్ (కోటయ్య) | 333 | 340 | 337 | 339 | |
| 195 | | | పట్టా | 0.67 | బడితలకౌశల్యమ్మ (వెంకట సుబ్బయ్య) | 333 | 340 | 337 | 339 | |
| 196 | | | పట్టా | 1.95 | ఇతరులు (ఇతరులు) | 333 | 340 | 337 | 339 | |
| 197 | | | చుక్కలభూమి | 1.09 | నంబూరిశంకర నారాయణ (కోటయ్య ) | 332 | 340 | 333 | No.66 Mannetikota | |
| 198 | 339 | 2.44 | చుక్కలభూమి | 0.27 | చౌటూరిమహాలక్ష్మి (క్రిష్ణయ్య) | 332 | 340 | 333 | No.66 Mannetikota | |
| 199 | | | చుక్కలభూమి | 1.08 | ఇతరులు (ఇతరులు) | 332 | 340 | 333 | No.66 Mannetikota | |
| 200 | | | ఇనంపట్టా | 0.57 | బడితలరాములమ్మ (కోటయ్య ) | 305/304 | – | 342 | 337 | |
| 201 | | | ఇనంపట్టా | 2.61 | దేవరపల్లివెంకట రామిరెడ్డి (మాలకొండారెడ్డి) | 305/304 | – | 342 | 337 | |
| 202 | | | ఇనంపట్టా | 2.99 | కంచర్లసామ్య (కంచర్ల . వెంకటరమణయ్య) | 305/304 | – | 342 | 337 | |
| 203 | | | ఇనంపట్టా | 1.32 | గొత్తులవెంకటేశ్వర్లు (యనాదయ్య ) | 305/304 | – | 342 | 337 | |
| 204 | | | ఇనంపట్టా | 1.60 | దేవరపల్లిరంగారెడ్డి (మాలకొండయ్య) | 305/304 | – | 342 | 337 | |
| 205 | | | ఇనంపట్టా | 0.28 | అమ్మనబ్రోలుశ్రీనివాసు లు (చిన్నకోటయ్య) | 305/304 | – | 342 | 337 | |
| 206 | 340 | 22.10 | ఇనంపట్టా | 1.31 | సత్తాజోసెఫ్ (ఇస్సాకు) | 305/304 | – | 342 | 337 | సపోటా&జా మాయిల్ |
| 207 | | | ఇనంపట్టా | 0.56 | బడితలకౌశల్యమ్మ (వెంకట సుబ్బయ్య) | 305/304 | – | 342 | 337 | |
| 208 | | | ఇనంపట్టా | 4.29 | బోగినేనిసరోజనమ్మ (వెంకప నాయుడు..) | 305/304 | – | 342 | 337 | |
| 209 | | | ఇనంపట్టా | 5.65 | ఇతరులు (ఇతరులు) | 305/304 | – | 342 | 337 | |
| 210 | | | ఇనంపట్టా | 0.30 | ఇతరులు (ఇతరులు ) | 305/304 | – | 342 | 337 | |
| 211 | | | ఇనంపట్టా | 0.21 | తన్నీరురమేష్ (కోటయ్య ) | 305/304 | – | 342 | 337 | |
| 212 | | | ఇనంపట్టా | 0.21 | ఆరికట్లశ్రీనివాసరావు (సుబ్బారావు ) | 305/304 | – | 342 | 337 | |
| 213 | | | ఇనంపట్టా | 0.21 | నేలపాటిఅలేఖ్య (శ్రీనివాసరావు ) | 305/304 | – | 342 | 337 | |
| 214 | | | పట్టా | 0.06 | చిమ్మిరిపుష్పాంజలి (వెంకయ్య ) | 340 | 342 | – | No.66 Mannetikota | |
| 215 | 341 | 2.59 | పట్టా | 1.35 | దేవరపల్లివెంకట రామి రెడ్డి (మాలకొండ రెడ్డి ) | 340 | 342 | – | No.66 Mannetikota | |
| 216 | | | పట్టా | 0.60 | చిమ్మిరిపుష్పాంజలి (వెంకయ్య ) | 340 | 342 | – | No.66 Mannetikota | |
| 217 | | | పట్టా | 0.60 | చిమ్మిరినాగేశ్వరమ్మ (సుబ్బారావు ) | 340 | 342 | – | No.66 Mannetikota | |
| 218 | | | పట్టా | 0.24 | జక్కంపూడిరామతుల సమ్మ (రమణయ్య ) | 341 | 350 | 343, 344 | No.66 Mannetikota | |
| 219 | 342/1 | 2.86 | పట్టా | 1.35 | దేవరపల్లివెంకట రామి రెడ్డి (మాలకొండ రెడ్డి ) | 341 | 350 | 343, 344 | No.66 Mannetikota | సపోటా&జా మాయిల్ |
| 220 | | | పట్టా | 0.30 | ఇతరులు (ఇతరులు) | 341 | 350 | 343, 344 | No.66 Mannetikota | |
| 221 | | | పట్టా | 0.97 | చిమ్మిరికోటేశ్వర రావు (రామకృష్ణయ్య) | 341 | 350 | 343, 344 | No.66 Mannetikota | |
| 222 | | | పట్టా | 2.30 | జక్కంపూడి.చెంచయ్య (వెంకయ్య) | 341 | 350 | 343, 344 | No.66 Mannetikota | |
| 223 | 342/2 | 3.20 | పట్టా | 0.48 | చిమ్మిరికోటేశ్వర రావు (రామకృష్ణయ్య) | 341 | 350 | 343, 344 | No.66 Mannetikota | సపోటా&జా మాయిల్ |
| 224 | | | పట్టా | 0.42 | చిమ్మిరికోటేశ్వర రావు (రామకృష్ణయ్య) | 341 | 350 | 343, 344 | No.66 Mannetikota | |
| 225 | 343 | 5.10 | పట్టా | 2.55 | కంచర్లపద్మావతి (వెంకట రమణయ్య ) | 340 | 345 | 305/304 | 342 | జామాయిల్ |
| 226 | | | పట్టా | 2.55 | కంచర్లఅరుణ (బుచ్చయ్య) | 340 | 345 | 305/304 | 342 | |
| 227 | 346 | 4.98 | పట్టా | 1.98 | పొందూరుచిన వెంకారెడ్డి (వీర రెడ్డి) | 345 | 347 | 305/304 | 349 | సపోటా |
| 228 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 345 | 347 | 305/304 | 349 | |
| 229 | | | పట్టా | | పొందూరుశ్రీనివాసుల రెడ్డి (చినవెంకారెడ్డి) | 346 | 351 | 305/304 | 349 | |
| 230 | | | పట్టా | | జక్కంపూడిరామతుల సమ్మ (రమణయ్య ) | 346 | 351 | 305/304 | 349 | |
| 231 | | | పట్టా | | జక్కంపూడి.చెంచయ్య (వెంకయ్య) | 346 | 351 | 305/304 | 349 | |
| 232 | 347 | 4.76 | పట్టా | 4.76 | బోగినేనిచెంచుప నాయుడు (సుబ్బనాయుడు) | 346 | 351 | 305/304 | 349 | సపోటా |
| 233 | | | పట్టా | | బోగినేనిసరోజనమ్మ (వెంకప నాయుడు..) | 346 | 351 | 305/304 | 349 | |
| 234 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 346 | 351 | 305/304 | 349 | |
| 235 | | | పట్టా | | బోగినేనిసరోజనమ్మ (వెంకప నాయుడు..) | 348 | 356 | 357 | 355 | |
| 236 | 348 | 3.31 | పట్టా | 3.31 | దద్దాలరాజేశ్వరి (మహేష్ ) | 348 | 356 | 357 | 355 | సపోటా |
| 237 | | | పట్టా | | బోగినేనిచెంచుప నాయుడు (సుబ్బనాయుడు) | 348 | 356 | 357 | 355 | |

# ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడంలో మీడియా కీలక పాత్ర కీలకం

## - భారత ఎన్నికల సంఘం ఉప సంచాలకులు పి.పవన్



**విజయవాడ జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులతో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో ఎలక్షన్స్ లో కీలక పాత్ర వహిస్తాయని భారత ఎన్నికల సంఘం ఉప సంచాలకులు పి.పవన్ అన్నారు. అటు వంటి ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచడంలో మీడియా అత్యంత ప్రాధాన్యతతో కూడిన పాత్ర వహిస్తుందన్నారు. ప్రాంతీయ స్థాయిలో భారత ఎన్నికల సంఘం కమ్యునికేషన్ ప్రభావాన్ని, పరిధిని పెంచడం ద్వారా ఓటర్లను చైతన్య పర్చడంలో ప్రాంతీయ మీడియా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం అద్యక్షతన శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు సోషల్ మీడియా ప్రతినిధులతో ముఖాముఖి చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ఎన్నికల సంఘం డిప్యూటీ డైరెక్టర్ పి పవన్ ముఖ్యఅతిధిగా పాల్గొని మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన 23 నూతన కార్యక్రమాలు, ఓటర్లు, రాజకీయ పార్టీలు, ఎన్నికల సిబ్బందికి కల్పిస్తున్న సదుపాయాలు, ప్రక్రియాత్మక సంస్కర్ణలు, చట్టపరమైన చర్యలు, ఇ.సి.ఐ. నూతన ఆవిష్కరణలు మరియు వనరులను వివరించారు.

# నారా భువనేశ్వరికి ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు



**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** తన సతీమణి నారా భువనేశ్వరికి ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ˇఎక్స్లో ఆయన పోస్ట్ చేశారు. భువనేశ్వరి ప్రేమే తమ కుటుంబానికి బలం, పునాది అని కొనియాడారు. ప్రతి ఒడిదొడుకులలో నా పక్కనే ఉన్నారన్నారు. భువనేశ్వరి తన జీవితానికి వెలుగు అని అన్నారు.భువనేశ్వరి తన జీవిత భాగస్వామిగా ఉన్నందుకు తాను కృతజ్ఞుడనని సీఎం అన్నారు. వ్యాపారం, దాతృత్వం ఇలా అన్నింట్లో ఆమె నాయకత్వం మాకు స్ఫూర్తి అని చంద్రబాబు పేర్కొన్నారు. అమ్మ మా కుటుంబానికి మార్గదర్శి తన తల్లి భువనేశ్వరికి కుమారుడు లోకేశ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నా బలం, మార్గదర్శి మా కుటుంబానికి ఆదర్శం అమ్మేనని లోకేశ్ అన్నారు. అమ్మ ప్రేమ, ధైర్యం తనను అనేక విధాలుగా తీర్చిదిద్దాయని ఆయన తెలిపారు. తల్లి భువనేశ్వరికి ఆనందం, మంచి ఆరోగ్యం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యఅరుదైన ఘనత



**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా,నందిగామ నియోజక వర్గ ఎంఎల్ఏ,ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య అరుదైన ఘనత సాధించారు.ఆమె సాధించిన ఘనతకు అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల విడుదలైన ఏపీ లాసెట్ ఫలితాల్లో ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. మొత్తం 95 మార్కులు సాధించి 739వ ర్యాంకును స్వంతం చేసుకున్నారు. బిటెక్ గ్రాడ్యుయేట్ అయిన తంగిరాల సౌమ్య తండ్రి తంగిరాల ప్రభాకరరావు న్యాయవాది,పీజీ చేసిన ఆయన తెలుగు,ఆంగ్ల సాహిత్యాల్లో మంచిపట్టున్న వ్యక్తి.2009లో నందిగామ పునర్విభజనతో ఎస్సీ రిజర్వ్డ్ కావడంతో ఆయన టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు.విపక్షంలో ప్రజల పక్షాన అనేకాంశాలుపై జాషువా పద్యాలు.,గోసంగి కావ్యంలో అంశాలు విన్పించి అప్పటి సీఎంల కంటతడిపెట్టించారు.2014లో మంచి మేజార్టీ రెండవ పర్యాయం కలిసినా ప్రమాణస్వీకారం చేయకుండానే మరణించారు.దాంతో ఆయన పెద్ద కుమార్తె తంగిరాల సౌమ్య ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు.

# యోగా భారతీయ వారసత్వ సంపదలో కలికితురాయి



ప్రపంచ రికార్డు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు అందజేస్తున్న వరల్డ్ రికార్డు యూనియన్

**విజయవాడ జూన్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ వారసత్వ సం పదలో కలికి తురాయి అయిన యోగాను ప్రపంచ దేశాలు అనుక రిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడంతో యోగాకు అంత ర్జాతీయ ఖ్యాతి లభించిం దని, యోగాంధ్ర కార్యక్ర మం ద్వారా ప్రతి ఒక్కరికి యోగాను చేరువ చేయా లనే లక్ష్యంతో కృష్ణా నదిలో యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా ఈవెంట్‌ను నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించడం అభినందనీయమని వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి ఎలీసా రేనాల్డ్స్ అన్నారు. ఇటీవల కృష్ణా నదిలో నిర్వహించి యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా ఈవెంట్‌లో పడవలపై వేలాధిమంది యోగాసనాలు వేసి ప్రపంచ రికార్డు సాధించిన నేపథ్యంలో శుక్రవారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి ఫ్రాన్స్‌కు చెందిన ఎలీసా రేనాల్డ్స్ జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశకు వరల్డ్ రికార్డు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎలీసా రేనాల్డ్స్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ దేశాలకు అందించిన విశిష్ట వరం యోగా అని అన్నారు. వసుధైక కుటుంబంలా ప్రపంచ దేశాలకు చెందిన వారందరూ సంపూర్ణ ఆరోగ్యం శాంతియుత జీవనాన్ని గడపాలన్న సదుద్దేశంతో ఎంతో చారిత్రాత్మక ప్రాచుర్యం కలిగిన గొప్ప యోగాను ప్రపంచ దేశాల ప్రజలందరూ ఆచరించేలా భారత ప్రభుత్వం గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. భారతదేశం అనేది శతాబ్దాల నుంచీ ఆధ్యాత్మికత ,విజ్ఞానానికి మార్గదర్శకంగా నిలుస్తూ వస్తోంది.

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
గ్రామీణాభివృద్ధి యొక్క విభాగం
ఆసక్తి వ్యక్తీకరణ

భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, తన మంత్రిత్వ శాఖ యొక్క కార్యక్రమాలు, పథకాలకు సంబంధించి పర్యవేక్షణ మరియు మూల్యాంకన సేవల కొరకు "జాతీయ స్థాయి పర్యవేక్షకులుగా సంస్థలు మరియు వ్యక్తుల జాబితా" రూపొందించటానికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి ఆసక్తి వ్యక్తీకరణ కోరుతోంది. https://rural.gov.in/hi/documents/advertisement-tenders మరియు https://eprocure.gov.in/eprocure/app నుండి టెండర్ డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.

దరఖాస్తులు ఆన్‌లైన్ పద్ధతి నుండి మాత్రమే స్వీకరింపబడతాయి. ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు చివరి తేదీ 14వ జూలై, 2025 సా.5.00 గం. https://rural.gov.in/hi/documents/advertisement-tenders

CBC 35101/11/0001/2526

SWAYAMBHU SRI VARASIDDI VINAYAKA SWAMI DEVASTHANAM
KANIPAKAM (V), Irala (M), Chittoor District.

R.C.No. Q1/99/2022 E-procurement TENDER NOTICE Dated: 20.06.2025

Tenders are invited for the some other Developmental works in the premises of Devasthanam, Kanipakam. E-procurement registered contractors are requested to download the Tender Bid & BOQ from https://tender.apeprocurement.gov.in tenders site. For further details contact ph:08573-281747.

1. Bid Document Download Starting Date : 25.06.2025 1.00 pm
2. Bid Document Download Ending Date : 08.07.2025 1.00 pm
3. Last Date & Time for Receipt of Bids : 08.07.2025 1.30 pm
4. Technical Bid Opening Date : 08.07.2025 2.00 pm
5. Price Bid Opening Date : 08.07.2025 5.00 pm

Executive Officer & Spl.Grade.Depurty Collector

వార్త

ఒక దేశం నిజమైన సంపద, ఆ దేశపు స్త్రీ, పురుషులలోనే ఉంది. వారు అల్పులు, అనారోగ్యవంతులు, అసంతృప్తులు అయితే అది బీద దేశంగానే ఉంటుంది. వారిది బీదజాతి.

-రిచర్డ్ ఆల్డింగ్టన్

# ఎన్నాళ్లీ రక్తపాతం?


యుద్ధోన్మాదం ఎవరిలో తలెత్తినా చేటు తెచ్చేది ముందుగా అమాయకుల ప్రాణాలకే. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో 3లక్షల మంది సైనికులు, 15వేల మంది పౌరులు, భారత్,పాక్ యుద్ధంలో 72మంది, తాజాగా ఇరాన్ ఇజ్రాయెల్ సమరంలో 663 మంది బలైపోయారు. వీళ్లంతా అమాయకులే. ఆయా దేశాల అధినేతల అహంకారానికి కానీ, అభిలాషలకు గానీ ఆకాంక్షలకు గానీ వీరు భాగస్వాములు కాదు. ఏదో పొట్టకూటి కోసం ప్రాణాలకు తెగించి అమరవీరులైనవారూ ఉన్నారు. సామాన్య జనం కూడా ఉన్నారు. ముప్పు మీదకొచ్చాక తప్పించుకోవడం ఎవరి తరమూకాదు. అసువులు బాయడమే చివరకు జరిగేది. భారత్‌ను తన చేతిలో పెట్టుకోవాలని ప్రయత్నించిన ట్రంప్‌కు పెత్తనం దొరకలేదు కనుక ఈ రెండు దేశాలనూ వారి కర్మకు వారినొదిలేశారు. ఎంతో మొనగాడి దేశంగా చెప్పుకున్న అగ్రరాజ్యం అమెరికా అధినేతగా ట్రంప్ దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాలకూ పెద్దన్న పాత్ర వహించాల్సి ఉండగా, కొన్ని దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, కొన్ని దేశాలతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడం, కొన్ని దేశాలను మిత్రులుగా భావించి వారితో సన్నిహితంగా ఉండడం చేయాలి. కానీ ట్రంప్ మాత్రం కొన్ని దేశాలపై పూర్తి ఆధిపత్యం కావాలని కోరుకుంటున్నారు. ఇప్పుడు ఇజ్రాయెల్ దేశం పనుపున ఇరాన్ ఇజ్రాయెల్‌ల మధ్య సయోధ్యకు కృషి చేయాల్సి ఉండగా ఇజ్రాయెల్ తరపున నేడో రేపో ఇరాన్‌ను అదరకొట్టనున్నారు. ఇరాన్ గగనతలం పూర్తిగా తమ ఆధీనంలో ఉన్నట్లు ట్రంప్ అత్యుత్సాహంగా ప్రకటన చేసేశారు. దీంతో ఇరాన్ ప్రజల ఆందోళన అంతా ఇంతా కాదు. ముందుగా ఎవరు ఎవరి మీద పైచేయి సాధించినా అమెరికాకు వచ్చే ప్రమాదమేమీ లేదు. ఇజ్రాయెల్ అమెరికాతో అంటకాగినా ఇప్పటికిప్పుడు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య మంటలు రేపేందుకు అమెరికా ప్రయత్నించడం ఏమీబాగో లేదు. ఏకంగా ఇరాన్‌ను లొంగదీసుకునేందుకే అమెరికా నేరుగా యుద్ధరంగంలోకి తరలి వచ్చింది. పశ్చిమాసియాలో అమెరికా తన బలగాలను మోహరిస్తోందంటే ప్రపంచవ్యాప్తంగా కలకలం మొదలైంది. యుద్ధ సన్నాహాలు చేస్తున్న విషయం నిజమేనని అమెరికా రక్షణ మంత్రి పీట్‌హెగ్ సెత్ ధృవీకరించారు కూడా. వ్యూహాత్మక ప్రదేశాలకు అదనంగా ఫైటర్‌జెట్లు, రీఫ్యూయెలింగ్ ట్యాంకర్లు, యుద్ధనౌకలను ఇరాన్‌వైపుకు పంపిస్తోంది. అంటే ఇరాన్ అధ్యక్షుడు ఖోమినీని అంతం చేసే పనికి ట్రంప్ కంకణం కట్టుకున్నారు. కాగా ఇరాన్‌కు ఇంకా కలిసొచ్చేకాలం రాలేదు. ఇరాన్‌కు మిత్రులుగా భావించే ఏ సంస్థా నేరుగా మద్దతు ఇవ్వగలిగిన పరిస్థితిలో లేదు. బలమైన మిత్రదేశాలుగా పేర్కొనబడే రష్యా, చైనా, ఉత్తర కొరియా వంటి దేశాలు ఇరాన్‌పై తమ వైఖరి వెల్లడించడానికి సమయం తీసుకుంటున్నారు. ఇరాన్ నుంచి భారీగా చమురును స్వీకరించే చైనా ఎందుకో మౌనంగా ఉంది. ఆర్థిక సహాయం ఇస్తుందేమో తప్ప ఆయుధ సంపత్తిని సమకూర్చలేకపోయింది. రేపోమాపో ఇరాన్ నుంచి చమురు సరఫరా జరిగే తావులు, బావులను మూసేస్తే అప్పుడు ప్రపంచ దేశాలే తలకిందులయ్యే పరిస్థితి ఏర్పడనుంది. ఇరాన్ ఇతర దేశాలకిస్తున్న చమురు రవాణా ఆగిపోతే అన్ని దేశాల్లోనూ చమురు ధరలు పెరిగిపోతాయన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. 33 కిలో మీటర్ల వెడల్పు ఉండే 'హర్మూజ్ జలసంధి చమురు రవాణాకు అత్యంత కీలకం. దానిని మూసివేస్తే ప్రపంచానికి సరఫరా అయ్యే చమురులో దాదాపు 25 శాతం హర్మూజ్ జలసంధి ద్వారానే ఇతర దేశాలకు వెళ్తుందని అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ వెల్లడిస్తోంది. ఈ జలసంధి దాదాపు అన్ని చమురు రవాణా చేసే దేశాల నుంచి చమురు అవసరమైన దేశాలకు సంధి మార్గం. దీన్నే మూసేస్తే 'చమురు గతి ఇంతే'లే! అని ఆందోళన పడాల్సిందే. ఈ హర్మూజ్ జలసంధిని మూసివేయడానికి ఇరాన్ పార్లమెంటు ఆమోదం ఉంది. ఏ క్షణంలోనైనా ఇరాన్ కఠిన నిర్ణయం తీసుకుంటే..చమురు రాక, వచ్చేదారి లేక భారత్‌తోసహా అనేక దేశాలు ఇక్కట్ల బారినపడతాయి. భారత్, పాక్‌ల మధ్యకాల్పుల విరమణ తానే చేసానంటూ డంబాలు పలికినట్రంప్ ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య సయోధ్య ఎందుకు చేయలేకపోతున్నారు. అహంకారమా? యుద్ధోన్మాదమా? ఆయుధ వ్యాపారం కోసమా? అన్నది ఇప్పుడు లోకవ్యాప్తంగా చర్చనడుస్తోంది. ఇదే సందర్భంలో ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య జరుగుతున్నదాడుల్లో వేలాది మంది సమాన్యుల ప్రాణాలు కోల్పోవడం ఎందరినో బాధిస్తోంది. అణుదాడికి ముందుకు ఊరకకుండా అమెరికాయే అన్ని దేశాలనూ తమాయించుకునేలా వ్యవహరిస్తోందని అందరూ అనుకుంటారు. సుద్దులు చెప్పే అమెరికాయే ఇరాన్‌పై యుద్ధసన్నాహాలు చేసుకోవడం దేశాలు విస్మయం చెందుతున్నాయి. ఇరాన్ ప్రజలెవరికీ తాము ఇతర దేశాలతో యుద్ధం చేయడం కానీ ఇతర దేశాలు తమపై దాడులు చేయడాన్ని స్వాగతించడం లేదు. అయినా జరుగరానిదేదో జరిగిపోతోంది. యుద్ధ భూమిలోకి అమెరికా దిగితే తామే మీ చేతులు ముడుచుకొని కూర్చోబోమని ఇరాన్ శ్రేయోభిలాషిగా రష్యా అధ్యకుడు పుతిన్ హెచ్చరించారు. ఇరాన్‌లో అణురియాక్టర్‌ను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. యురేనియం ఉతనపతినత కూడదనే అరాక్‌రియాక్టర్‌ను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌లోని దవాఖానాలను,నివాస భవనాలపై ఇరాన్ దాడులు చేయడం, యుద్ధ నేరమని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఇలా యుద్ధలక్ష్యాలేమిటో నిర్దిష్టంగా లేకుండానే జరుగుతున్న దాడులను ఏ సభ్య దేశమూ హర్షించలేకపోతోంది.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

రాపిడి లేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ అభివృద్ధి చెందలేదు.



డబ్ల్యు.ఎమర్సన్

## ప్రజావాక్కు



### తూకాలలో మోసాలు ఆగేదెలా

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్,చేపల మార్కెట్, చికెన్,మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీమోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారుపెట్టెతూకం బాట్లు కిలో వుండడంలేదు. ఎలక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసంచేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో పడి వారిమీద చర్యలు తీసుకోవడం లేదు.పండ్ల మార్కెట్‌లో కూడా మోసాలు జరుగుతున్నాయి. ఇకనయినా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘా వేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా

### శిక్షణ ఇప్పించాలి

తెలంగాణా ప్రభుత్వం నిర్వహించిన గద్దర్ అవార్డ్స్ ఫంక్షన్ అంగరంగ వైభవంగా జరిగిందన్నమాట నిజం. కాని గద్దర్ సామాజిక విలువలు అయన బడుగువర్గాల గురించి చేసిన సేవలు, ఆయన జీవిత లక్ష్యాలను ప్రతిబింబించే అంశాలను టచ్ చేస్తూ వచ్చిన సినిమాలు గాని, రాష్ట్ర పోరాటల అంశంగాఉన్నటువంటి వాతావరణం కనిపించడం లేదని చాలా మంది పెద్దలు బాహాటంగానే చెపుతున్నారు. అగ్రనటులనే చెప్పబడే వారి ప్రవర్తన సందేహ స్థితిలో నెట్టవేయబడింది. ముందు ఏ పి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విలువలు, ప్రవర్తనలు, క్రమశిక్షణలకు నియమించిన చాగంటి కోటేశ్వరరావు దగ్గర మన నటులకు శిక్షణ ఇప్పిస్తే బావుంటుంది ప్రజలకు కాదు. లక్షల మంది ఊరికే ఎగబడి జేబులు ఖాళీ చేసుకునే ప్రేక్షకులూ కళ్లు తెరచి చూస్తే కొంచెమైనా మారుతారేమో.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### క్రొయేషియాకు సహకారం

క్రొయేషియాకు ఇటీవల మోడీ పర్యటించడంతో రెండు దేశాల మధ్యసహకారం మొదలైయ్యింది. మోదీని అక్కడి భారతీయులు భారత సంస్కృతి,సంప్రదాయాలతో స్వాగతం పలికారు. క్రొయేషియాకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తాం అనగానే క్రొయేషియా ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు.

-కనుమ ఎల్లారెడ్డి, హైదరాబాద్

### లంచగొండుల్లో మార్పు రావడం లేదు?

ఈమధ్యన రోజూ ఏ వార్తా దినపత్రికలు తిరగవేసినా పత్రికల్లో లంచం తీసుకుంటూ ఉభయ రాష్ట్రాల్లో ఏ.సీ.బీకి చిక్కిన ప్రభుత్వ ఉద్యోగి అంటూ వార్తలు వస్తున్నాయి. రోజూ పత్రికల్లో ఇటువంటి వార్తలు కామన్ అయిపోయాయి. అయితే రోజూ ఉభయ రాష్ట్రాల్లో ఏ.సీ.బీ అధికారులు దాడులు చేస్తున్నా ప్రభుత్వ అధికారుల్లో ఎందుకు మార్పురావడం లేదు. కారణం వారిలో భయంలేకపోవడం. రోజులు మారుతున్నకొద్దీ చట్టాలు మారాలి. తప్పు చేస్తే వెంటనే శిక్ష పడాల్సిందే. ఇలా ఏ.సీ.బీకి చిక్కిన ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగి అయినా వెంటనే ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి వారికి పెన్షన్ సదుపాయం కూడా రద్దు చేయాలి.అప్పుడే మిగతాప్రభుత్వ ఉద్యోగులకు ఇంకోసారి లంచం అడగాలంటే భయపడతారు. కావున ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయం సీరియస్‌గా తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### యుద్ధాలు శాంతిస్థాపనకు అవరోధాలు

ఎవరి మధ్యవర్తిత్వం వల్ల ఆపరేషన్ సిందూర్‌ను ఆపలేదని కేవలం యుద్ధం చేయలేక పాకిస్తాన్ ప్రాధేయ పడితేనే కాల్పులను విరమించామని ప్రధాని మోడీ మరల ట్రంప్‌కు ఫోను చేసి చెప్పినప్పటికి ఆ మరుక్షణమే తనచొరవవల్లే యుద్ధం ఆగిందని ప్రగల్భాలు పలకడం మానలేదు. ఎవరి వల్ల ఎక్కడ దాడులు సంభవిస్తాయనే భయంతో సన్నద్ధంగా ఉండాలని అన్ని దేశాలు అణ్వాయుధాలను తయారు చేసుకుంటున్నాయి. ఈయుద్ధాలు శాంతి స్థాపనకు తీవ్ర అవరోధాలు. దేశాభివృద్ధి మానవ మనుగడకే పాటుపడాలి కాని స్వార్థచింతనతో వినాశనానికి దారి తీయకూడదు. దేశాభివృద్ధి మానవ మనుగడకే పాటుపడాలి కాని స్వార్థ చింతనతో వినాశనానికి దారితీయకూడదు. గత చరిత్రంతా యుద్ధాలమయం. ఏజాతి చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం నరజాతి సమస్తం పరపీడన పరాయణం అని మహాకవి శ్రీశ్రీ దశాబ్దాల క్రితమే అన్నాడు.

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### నిరుద్యోగులకే అవకాశం ఇవ్వాలి

డిఇడి., బిఇడి.,ఎంఇడి కళాశాలలో ఖాళీగా ఉన్న బోధన పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్లలో ఇదివరకే ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి పెన్షన్ తీసుకునే వారిని నియమించకుండా వారిని అనర్హులుగా ప్రకటించి, ప్రస్తుతం నిరుద్యోగులగా ఉన్న యువతకు ఆ పోస్టులను ఇవ్వాలి.

-మేడి. నరేష్ కుమార్,హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అడవులతోపాటు కనుమరుగవుతున్న వన్యప్రాణులు!

**ఇటు పోలీసులు, అటు స్మగ్లర్లు వారి వెనుక ఉన్న కొందరు రాజకీయ నాయకులు పదఘట్టనలతో నలమల శేషాచలం అడవులు అతలాకుతలం అవడం తరచుగా జరుగుతున్నది. దీంతో వన్యప్రాణులు తలదాచుకునేందుకు ఆ ప్రాంతాల్లో స్థావరాలు లేకుండాపోతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో మావోయిస్టులకు పోలీసులకు మధ్య జరుగుతున్న పోరుతో ఈ వన్యప్రాణులకు అడవుల్లో నివసించే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి.దేశంలోని ఇంకొన్ని ప్రాంతాల్లో వేట నిరాటకంగా జరుగుతున్నది. ఒకప్పుడు ఆహారం కోసం, ఆ తర్వాత సరదాగా ఆరంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా రూపాంతరం చెందింది.**

దామెర్ల సాయిబాబ

అటవీ రక్షణకు వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నాం, అడవులను ధ్వంసం చేసేవారిపై ఉక్కుపాదం మోపి అణచివేస్తామని అటు కేంద్ర పాలకులు, ఇటు రాష్ట్రాలపాలకులు ఎన్ని హెచ్చరికలు చేసినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది.యేటా దేశవ్యాప్తంగా వందలాది ఎకరాల అడవులు కనుమరుగైపోతున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. కొందరు అధికారుల నిర్లక్ష్యం, అవినీతి, అన్నింటి కంటే ముఖ్యంగా రాజకీయ జోక్యంతో చట్టాలున్నా ప్రయోజనం లేకుండాపోతున్నది. అరణ్యాలను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యాలకు పరిమితి కావడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. తాజాగా గత నెలలో ఒక పెద్దపులి స్మగ్లర్ల ఉచ్చులోపడి ప్రాణాలు వదిలింది. ఇలా పులి స్మగ్లర్ల కాటుకు బలికావడం ఇది మొదటిసారి కాదు చివరిదీ కూడా కాదు. అడవుల్లో ఆహారందొరకక జనవాసాల్లోకి చొచ్చుకు వస్తున్నాయి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలుగు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన నల్లమల, దండకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. దీంతో ఈ అటవీ సంపదతతోపాటు వాటిఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న వన్యప్రాణులు వేటగాళ్ల నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఇటీవల పులులు, ఎలుగుబంట్లు, అడవిపందులు, కొండముచ్చులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకువచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి.శ్రీకాకుళం, విజయనగరం, తదితర ఉత్తరాంధ్ర జిల్లాల్లో రాయలసీమలోని చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగులు చొచ్చుకువస్తున్నాయి. ఎన్నో వ్యయప్రయాసలకు ఒర్చి సాగుచేసుకుంటున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేయడంతో కరెంటు తీగలుపెట్టో, లేక పురుగు మందులతోనో వాటిని హతమార్చే ప్రయత్నాలు పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నిత్యంవేట కొనసాగుతున్నది. ఇకఅరుదైన ఎర్రచందనం వృక్షసంపదను విదేశాలకు తరలించి సొమ్ము చేసుకునేందుకు కడప, చిత్తూరు, నెల్లూరు,తదితర జిల్లాల్లో స్మగ్లర్ల ఆగడాలకు అంతేలేకుండాపోతున్నది. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కాల్పులు జరుపుతున్నా ప్రాణాలను లెక్కచేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. అత్యంత విలువైన ఈ అటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లో, వెలిగొండలు, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతాయి. ప్రపంచంలో ఇంకెక్కడ ఈ అరుదైన వృక్షాలు పెరగడం లేదు.పెరిగినా ఆశించిన స్థాయిలో నాణ్యత ఉండడంలేదు. అందుకు కారణం ఏమిటో కొన్ని వందల సంవత్సరాలుగా పరిశోధనలు చేసినా వృక్షశాస్త్రజ్ఞులు కొనుగొనలేకపోయారు. గతంలో ఒకసారి బ్రిటిష్ పాలకులు ఇంగ్లాండుకు తీసుకువెళ్లి అక్కడ పెంచే ప్రయత్నాలు కూడా సత్ఫలితాలు ఇవ్వలేదు. మరెక్కడా దొరక్కపోవడం, ఆంధ్రప్రదేశ్ నుంచి వీటిని తరలించుకుపోవడం పెరగడంతో ఈ అరుదైన వృక్షసందను కాపాడేందుకు 1973లో (కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్‌డేంజర్డ్ స్పీసీఎస్)లోకి చేర్చారు. దాంతో ఎర్రచందనం ఎగుమతులపై నిషేధం అమలులోకివచ్చింది.అయినా ఆనాటి నుంచి ఏదో ఒకరూపంలో విదేశాలకు ఎగుమతి అవు తూనే ఉంది. సముద్రమార్గాల ద్వారా దేశసరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్తవ్యూహాలు అనుసరిస్తూనేఉన్నారు. రోడ్డుమార్గం ద్వారా కూడా ఈ అక్రమరవాణా సాగిస్తున్నారు. ఢిల్లీ, చండీఘడ్ గోదాముల్లో దాచిన సరుకును సమయం చూసి నేపాల్‌కు తరలించి అక్కడ నుంచి చైనాకు

## ఒక్క మాట

చేరవేస్తున్నారు. మిజోరం, మణిపూర్ రాష్ట్రాలు అక్రమ రవాణాకు అడ్డాగా మారిపోయాయి. మొన్న ఆ మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీఎత్తున పోలీసు బలగాలను రంగంలోకి దించి భద్రతను కట్టుదిట్టం చేసింది. పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇరవై మందికిపైగా కూలీలు చనిపోయారు. ఈ కూలీల వెనుక ఉన్న పాత్రధారుల కోసం కూడా పోలీసులు గాలింపులు అప్పట్లో చేపట్టినా అంతగా ఫలితం లేకుండాపోయింది. ఇటు పోలీసులు, అటు స్మగ్లర్లు వారి వెనుక ఉన్న కొందరు రాజకీయ నాయకులు పదఘట్టనలతో నల్లమల శేషాచలం అడవులు అతలాకుతలం అవడం తరచుగా జరుగుతున్నది. దీంతో వన్యప్రాణులు తలదాచుకునేందుకు ఆ ప్రాంతాల్లో స్థావరాలు లేకుండాపోతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో మావోయిస్టులకు పోలీసులకు మధ్య జరుగుతున్న పోరుతో ఈ వన్యప్రాణులకు అడవుల్లో నివసించే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి.దేశంలోని ఇంకొన్ని ప్రాంతాల్లో వేట నిరాటంకంగా జరుగుతున్నది. ఒకప్పుడు ఆహారం కోసం, ఆ తర్వాత సరదాగా ఆరంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా రూపాంతరం చెందింది. ఆదిమానవుని జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెబుతున్నది. కేవలం తమ ఆకలిని తీర్చుకోవడానికి ఆనాటి ఆది మానవుడు వేటాడేవారని చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుల కాలంలో వేటను సరదాగానో, తమప్రతిష్ట కోసం కొనసాగించారు. పులులనువేటాడి చంపితే ఎంతో గౌరవప్రతిష్టలు లభించినట్లు భావించేవారు. విల్లంబులతో నాటు పద్ధతులతో పులిని వేటాడటం సామాన్యమైన విషయం కాదు. ఎంతో రిస్క్ ఉంటుంది. ప్రాణాలు కోల్పోయిన వారు కూడా ఉన్నారు.పులి అడుగుల గుర్తులను బట్టి మంచినీటి స్థావరాల వద్ద కొద్దిరోజులు మాటు వేసి మట్టుపెట్టేవారు. 1526 నుంచి 1857వరకు వేట జోరుగా సాగినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత మనదేశానికి బ్రిటిష్ వారితోపాటు తుపాకులు రావడంతో వేట మరింత సులభతరం అయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. కొందరు సంస్థానాధీశులు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దారు, పెద్దపెద్ద భూస్వాములు తాము ఎన్నిపులులు వేటాడింది సగర్వంగా ప్రకటించుకునేవారు. వాటి తలలను వాకిలిముందు పెట్టుకునేవారు. చర్మాలతో సోఫాసెట్ చేయించేవారు. తాము సాగించిన వేటలో మృతిచెందిన పులల దేహాలతో ఫొటోలు తీయించుకొని ప్రదర్శించుకునేవారు. ఇప్పటికీ కొందరు ఇళ్లల్లో ఫొటోలు దర్శనమిస్తాయి. దీనికితోడు గోర్లు, చర్మం తదితర పులి అవయవాలకు డిమాండ్ పెరిగి అమ్మకాలు ఆరంభమయ్యాయి. దీంతో విచ్చలవిడిగా వేట కొనసాగింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో నలభైవేలు ఉన్న పులుల సంఖ్య1972 ప్రాంతానికి మూడువేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతి ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాలను 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులోభాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు 23 టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం వద్ద ఒకప్రాజెక్టు ప్రారంభమైంది. ఒకపక్క పులుల పెంపుదలకు కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నా మరొకపక్క వాటి వధ కూడా అంతకురెట్టింపు స్థాయిలో జరుగుతున్నదేమోననిపిస్తున్నది. మొన్న ఆసిఫాబాద్ జిల్లాలో తిరుగుతున్న కె-8అనే ఆడపులి పెంచికల్‌పేట మండలం ఆగర్‌గూడ గ్రామం సమీపంలోని పాతచిచ్చాల అటవీ ప్రాంతంలో స్మగ్లర్లు అమర్చిన విద్యుత్ తీగలకు మృత్యువాతపడింది. దాన్ని స్మగ్లర్లు రెండువందల మీటర్లవరకు మోసుకువెళ్లి చర్మం, గోళ్లు తదితర విలువైన శరీర బాగాలను తీసుకొని మిగిలిన వాటిని భూమిలో పాతిపెట్టిన విషయం అటవీ అధికారులకు సమాచారం అందడంతో గతనెల పదహారున ఆ ప్రాంతానికి వెళ్లి పులిని పాతిపెట్టిన స్థలాన్ని గుర్తించి,శరీరభాగాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత వారంలో మరొక చిరుతపులి కర్నూలు జిల్లాలో పొలంలో పడిపోయి ఉంది. అనారోగ్యంతో లేవలేని స్థితిలో ఉన్న విషయం అటవీశాఖ అధికారులకు తెలియడంతో దాన్ని తరలించి చికిత్స అందిస్తున్నారు. దానిపై కూడా విషప్రయోగం జరిగిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కపక్క అడవులు తగ్గిపోతున్నాయి. మరొకపక్క విజృంభించిన విషప్రయోగాలతోనో, విద్యుత్ కంచెలతోనో వన్యప్రాణులను మట్టుపెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత సవరించి కట్టుదిట్టంగా అమలు చేయాలి. వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణ శుద్ధిగా అన్నిస్థాయిలో ప్రయత్నాలు జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా పాలుపంచుకోవాలి. ●

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో శుభ్రతకు పెద్ద పీట వేయాలి!


బి.మధుపాళి

మన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను,మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ అసువత్రిలోని కొంతమంది సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు, విషసర్పాలకు నిలయాలుగా మారుతూ రోగులకు ఆ వార్డులు ఒక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం. ప్రయివేటు వైద్యశాలల్లో చికిత్స శక్తికి మించిన పని కావడంతో బీద, బిక్కి, నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆసుపత్రులకు నిత్యం ఎంతో దూర ప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ వుంటారు. మరీ వారికి లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న డాక్టర్లు,వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న దిగువ స్థాయి ఆరోగ్య సిబ్బంది వంటివారు తమ వృత్తికి తగిన న్యాయం చేస్తూ రోగుల వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకునే గురుతర బాధ్యత ముమ్మాటికీ వారి భుజస్కందాలపై వుంది. ఇందులో భాగంగా అక్కడి బాత్రూంలలో గాని, వార్డులలో గాని ఎక్కడైనా పెద్దపెద్ద రంధ్రాలు వుంటే తక్షణమే వాటినిపూడ్చి మరమ్మత్తులపై దృష్టి పెట్టాలి. అప్పుడే అక్కడి వార్డులలో పాములు, ఎలుకలు,దోమలు వంటివి చొరబడకుండా రోగులు తగిన రక్షణలో ఉండగలుగుతారు. ఏదిఏమైనా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలు అనేవి సామాన్యులకు, నిరుపేదలకు ఓ దేవాలయాల వంటివి కాబట్టి అక్కడికి విచ్చేసే రోగుల పట్ల భగవంతుడు భక్తులకు అనుగ్రహమిచ్చినట్లు, అక్కడి డాక్టర్లు, మిగతా ఆరోగ్య సిబ్బంది వారిపట్ల ఎంతో ప్రేమానురాగాలతో, అప్యాయతతో నడుచుకొని, వారు చేరిన వార్డులలో ఎలాంటి అపరిశుభ్రత వాతావరణం లేకుండా యుద్ధ ప్రాతిపదికన తగు జాగ్రత్తలు తీసుకోవాలి.ఏమైనా ఆరోగ్యమే మహాభాగ్యం అంటారే అలా ఆనారోగ్యంపాలైన తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలకు వచ్చే నిరుపేద రోగుల పట్ల కాస్త కనికరం చూపి అక్కడి పరిసరాలలో దుమ్ము,ధూళి పేరుకుపోకుండా, విష పురుగులు,తేళ్లు వంటివి సంచరించకుండా అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాల్సిన తక్షణ కర్తవ్యం, బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై ఎంతైనా వుంది. నిరుపేద రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులు అనేవి తమ ప్రాణాలు నిలబెట్టే ఒక రక్షణ కవచంలా ఉండాలి కాని, భయ భ్రాంతులు కలిగించేలా చెత్త, చెదారంతో, అపరిశుభ్రతకు కేర్ ఆఫ్‌అడ్రస్‌గా ఎలాంటి పరిస్థితుల్లో మారకూడదు.ఇలా అపరిశుభ్రతకు నిలయాలుగా దురదృష్టవశాత్తు మన ప్రభుత్వ ఆసుపత్రులు మారితే పేద, నిరుపేద రోగులకు వచ్చిన జబ్బు మాట దేవుడెరుగు లేని కొత్త జబ్బులు కొని తెచ్చుకున్న వారవుతారు. కాబట్టి ప్రభుత్వ దవఖానకు వచ్చేరోగులకు మెరుగైన వైద్యం చేసి వారి జబ్బు నయం అయ్యేలా చూడాలి. కానీ వారికి సకాలంలో వైద్యం అందించకుండా వారికి వచ్చినజబ్బు మరింత ముదిరిపోయేలా,వారిని మరింతగా శిక్షించేలా బాధపెట్టేలా వైద్యం ఉండకూడదు. ●

# విశ్వంతో అనుసంధానించే సంపూర్ణ జీవన విధానం యోగా

డి.జయరాం

వేల ఏళ్ల క్రితం మన పుణ్యభూమిలో ఒక లోతైన తత్వంగా, ఆధ్యాత్మిక సాధనగా అంకురించిన యోగా, నేడు ప్రపంచ నలుమూలలకూ విస్తరించి, విభిన్న సంస్కృతుల ప్రజలకు శాంతిని, శక్తిని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తోంది. గంగానది పురాతన ఒడుల నుండి పశ్చిమ దేశాల ఆధునిక నగరాల దాకా సాగిన ఈ యోగా ప్రస్థానం, మన కాలాతీత జ్ఞానానికి, నిబద్ధతతో కూడిన కృషికి, మన అమూల్యమైన వారసత్వాన్ని మానవాళితో పంచుకోవాలనే భారతదేశ అకుంఠిత దీక్షకు ఓ సజీవ నిదర్శనం. ఈ సంవత్సరం, 'ఒకటే భూమి ఒకటే ఆరోగ్యం కోసం యోగా' అనే నినాదం ప్రధానంగా నిలుస్తోంది. 2025 ఇతివృత్తం శారీరక, మానసిక శ్రేయస్సుతో పాటు పర్యావరణ పరిరక్షణలో యోగా పాత్రను ప్రముఖంగా చాటుతుంది. జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించినప్పటి నుండి సాధించిన విజయాలకు ఇది ప్రతీక. ముఖ్యంగా, 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవ ఇతివృత్తాన్ని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా ప్రకటించడం విశేషం. యోగా ద్వారా ప్రపంచాన్ని ఆరోగ్య పథంలో నడిపించాలనే ఆయన దార్శనికతకు ఇది ప్రబల నిదర్శనం, పర్యావరణ స్పృహ, మానవ ఆరోగ్యం మధ్య సామరస్యాన్ని నొక్కి చెబుతుంది. యోగా అంటే కేవలం రకరకాల భంగిమలు వేయడమే అనుకుంటే పొరపాటు! ఇది ఒక సంపూర్ణ తత్వశాస్త్రం, ఒక ఉన్నత విజ్ఞాన శాస్త్రం, అన్నిటికీ మించి ఒక జీవన కళ. సంస్కృత ధాతువు 'యుజ్' నుండి ఉద్భవించిన 'యోగా' అంటే చేరడం, కలపడం, లేదా ఏకం కావడం. ఇది మనసుశరీరం, ఆలోచన ఆచరణ, మనిషిప్రకృతి మధ్య ఏకత్వాన్ని సూచిస్తుంది. వ్యాధుల నివారణకు, సంపూర్ణ ఆరోగ్యానికి, జీవనశైలి సమస్యల పరిష్కారానికి యోగా ఒక గొప్ప మార్గమని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ఆధునిక విజ్ఞానం కూడా ఈ సత్యాన్ని నిరూపిస్తోంది! మనలోని చైతన్యాన్ని విశ్వ చైతన్యంతో అనుసంధానించడమే దీని అంతిమ లక్ష్యం. ఐదు వేల ఏళ్ల నాటి సింధు లోయ నాగరికతలో సైతం యోగా ఆనవాళ్లున్నాయి. ఋగ్వేదం, ఉపనిషత్తులు యోగా గురించి ప్రస్తావించగా, క్రీ.శ. 400 ప్రాంతంలో మహర్షి పతంజలి తన యోగా సూత్రాలలో అష్టాంగ యోగాను క్రమబద్ధీకరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఒక కీలకమైన ప్రజా ఆరోగ్య ఉద్యమంగా మారింది. భారతదేశ ప్రజా ఆరోగ్య విధానాలలో దీని ప్రాముఖ్యత మరింత పెరిగింది. యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం ఇటీవలికాలంలో జరిగిన ఒక అద్భుతమైన ఘట్టం. దీనికి ప్రధానంగా ప్రధా ని నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వమే కారణం. 2014 లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, ఆయన యోగాకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని సంకల్పించారు. 2014 సెప్టెంబర్ 27న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఆయన చేసిన తొలి ప్రసంగం చారిత్రాత్మకం. 'యోగా భారతదేశ సనాతన సంప్రదాయపు అమూల్యమైన బహు



మతి... వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో యోగా మనకు సహాయపడుతుంది. కాబట్టి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించడానికి కృషి చేద్దాం' అన్న ఆయన పిలుపు విశ్వవ్యాప్తంగా ప్రతిధ్వనించింది. కేవలం రెండున్నర నెలల వ్యవధిలోనే, 2014 డిసెంబర్ 11న, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూన్ 21ని అంత ర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించే తీర్మానాన్నిరికార్డు స్థాయిలో 177 సభ్య దేశాల మద్దతుతో ఆమోదించింది. ఐక్యరాజ్యసమితి చరిత్రలో ఇంతటి ఏకాభిప్రాయం అరుదు. ఇది యోగా సామర్థ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తించడాన్ని, భారతదేశానికి గొప్ప దౌత్యవిజయాన్ని చాటిచెప్పింది.ప్రధాని మోడీ కేవలం దినోత్సవ ప్రకటనతో ఆగకుండా, యోగాను ప్రపంచవ్యాప్తం చేయడానికి ఒక బహుముఖ, వ్యూహాత్మక విధానాన్ని అనుసరించారు.యోగాను భారతదేశసాంస్కృతిక వారసత్వంలో భాగంచేసి, దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంచే సాఫ్ట్‌పవర్ డిప్లొమసీ సాధనంగా ఉపయోగించారు. మోడీ స్వయంగా యోగాసాధన చేస్తూ, బహిరంగంగా ప్రచారం చేయడం ద్వారా లక్షలాది మందికి ఆదర్శంగా నిలిచారు. అలాగే, 2014లో ఆయుష్ మంత్రిత్వ శాఖను స్థాపించడం ద్వారా యోగా ప్రోత్సాహానికి అధికారికమద్దతు లభించింది. ప్రపంచ రికార్డుల విషయానికి వస్తే, 2015లో ఢిల్లీలో 39,000 మందితో, 2023లో న్యూయార్క్‌లో 135కు పైగా దేశాల ప్రతినిధులతో యోగా చేసి గిన్నిస్ రికార్డులు నెలకొల్పారు. ఇవి యోగా ఐక్యతాశక్తిని చాటాయి. యోగా కేవలం భారతదేశ అజెండా కాదని,మానవాళి శ్రేయస్సు కోసమని ఆయన నొక్కి చెప్పారు, తద్వారా ప్రపంచ భాగస్వామ్యాన్ని పెంపొందించారు. యోగాకు పెరుగుతున్న ప్రాచుర్యానికి దాని అపారమైన ప్రయోజనాలే కారణం. శారీరకంగా, యోగా వశ్యత, బలం,సమతుల్యత,భంగిమను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది, రోగ నిరోధక శక్తిని బలపరుస్తుంది, బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. దీర్ఘకాలిక నొప్పులు, శ్వాసకోశ, జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని అనేకమంది చెబుతారు.మానసికంగా, భావోద్వేగపరంగా యోగా లోతైన ప్రభావం చూపుతుందని శాస్త్రీయంగానూ నిరూపితమవుతోంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు, యాప్‌లు, యోగా స్టూడియోల విస్తరణ ద్వారా అందుబాటు పెరగడం, ప్రముఖులమద్దతు, సోషల్ మీడియా ప్రభావం యోగా ప్రజాదరణకు దోహదపడ్డాయి. దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రదేశాల్లో 'యోగా సంగం'పేరిట సామూహిక యోగా ప్రదర్శనలు జరగనున్నాయి. విశాఖపట్నం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాన వేదికగా నిలవనుంది. ఇక్కడ ప్రధాని మోదీ పాల్గొననున్నారు, సుమారు 2.5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "యోగాంధ్ర 2025" పేరుతో నెలరోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగా ఉత్సవాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇందులో రెండు కోట్ల మందిని భాగస్వామ్యం చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. యోగా ప్రోత్సాహానికి కృషి చేసిన వారికి "పీఎం యోగా అవార్డులు 2025" కింద ట్రోఫీ, సర్టిఫికెట్, రూ. 25 లక్షల బహుమతి లభిస్తాయి.ఇతర కార్యక్రమాలలో యోగ బంధన్ (10 దేశాలతో ప్రపంచ భాగస్వామ్యం), యోగ పార్కులు (1,000 యోగా పార్కుల అభివృద్ధి), యోగ సమావేశాలు (దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం), యోగ ప్రభవ (ప్రజా ఆరోగ్య ప్రభావం అంచనా), యోగ కనెక్ట్ (వర్చువల్ గ్లోబల్ సమ్మిట్), హరిత్ యోగ (చెట్ల పెంపకం), యోగ అన్‌ప్లగ్డ్ (యువత కోసం), యోగ మహాకుంభ్ (వారం రోజుల ఉత్సవాలు), సమ్యోగం (ఆధునిక ఆరోగ్య సంరక్షణతో అనుసంధానం) వంటివి ఉన్నాయి. ●

## రేపటి భారతదేశాన్ని సరికొత్తగా ఆవిష్కరిస్తున్న విద్యార్థులు

గుంటూరు విద్య,జూన్ 20,ప్రభాతవార్త : శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో, 14-22ఏళ్ళ యువ మేధావులకు ఒక జాతీయ ఆవిష్కరణ సవాలు ద్వారా,బెంగళూరులోని క్యాంపస్ భవిష్యత్తు మారు ్వ కోసం లాంచ్‌ప్యాడ్‌లుగా మారుతున్నాయి,ఏప్రిల్ 29నప్రారంభమైన తాజా సీజన్,డిజైన్ థింకింగ్ వర్క్‌షాపులు,ఓపెన్ హౌస్‌ల ద్వారా దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తుంది.యువతను సామాజికంగా ప్రభావితం చేసే వాస్తవ సమస్యలను గుర్తించి,తగిన టెక్ ఆధారిత పరిష్కారాలను రూపొందించడంలో శక్తివంతంగా ప్రేరేపిస్తుంది.ఈ ఏడాది,కార్యక్రమం మొదటి అత్యుత్తమ నాలుగు జట్లకు కోటి రూపాయల నజరానాతో పాటు ప్రోటోటైప్ అభివృద్ధికి అవసరమైన అన్ని మద్దతులను అందిస్తుంది.ఇందులో శామ్‌సంగ్ నాయకులు,ఐఐటి ఢిల్లీ ప్రొఫెసర్లు వంటి నిపుణుల నుంచి దిశానిర్ధేశం,అలాగే కీలక పెట్టుబడిదారులతో అనుసంధాన అవకాశాలు కూడా ఉన్నాయి.తద్వారా యువ ఆవిష్కర్తలు తమ ఆలోచనలను వాస్తవ రూపంలోకి మార్చుకునే అవకాశాన్ని పొందుతున్నారు.

## కెఎల్‌యు లో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు

గుంటూరు ,జూన్ 20,ప్రభాతవార్త :మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం అందరి బాధ్యత అని గుంటూరు అడిషనల్ ఎస్పీ ఏ.టి.వి.రవికుమార్ అన్నారు.శుక్రవారం వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ నేరాలు జరిగిన తర్వాత కేసులు కట్టడం కంటే నేరాలు జరగకుండా నివారించడమే అత్యంత ముఖ్యమన్నారు.ఈనెల 26న మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆయా కళాశాలల్లో అవగాహన సదసు ్సలు నిర్వహిస్తున్నామన్నారు.అందులో భాగంగా కెఎల్ వర్సిటీలో కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి తమ వయసు ్స గలవారు ఎవరైనా మాదక ద్రవ్యాల బారిన పడిన సందర్భంలో వారికి (ఈగల్) ఎలైట్ యాంటి నార్కొటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ టోల్ ఫ్రీ నెంబర్ 1972గురించి తెలియజేయాలన్నారు.తమను ఆశ్రయించిన బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించి వారిని మాదక ద్రవ్యాల బారి నుంచి కాపాడుతామని ఆయన తెలిపారు.మంగళగిరి నార్త్ డిఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులందరూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ఫలితాల గురించి అవగాహన పెంచుకొని ఇతరులకు తెలియజేయాలని కోరారు.గంజాయి కేసులో అరెస్టయిన వారిని నేరస్తులుగా జీవిత కాలం పాటు గుర్తింపు కలిగి ఉంటారని తెలిపారు.ఎవరైనా ఇతర దేశాలు వెళ్ళాలనుకునే వారు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.గంజాయి వినియోగిస్తున్న వారి సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు.వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ తమ వరి ్సటీలో ఎటువంటి ర్యాగింగ్ లేకుండా ప్రతి విద్యార్థి ఎంతో సంతోషంగా భద్రంగా ఉంటున్నారని తెలియజేయడానికి సంతోషిసు ్తన్నామన్నారు.కార్యక్రమంలో మంగళగిరి నార్త్‌జోన్ డిఎసీ ్ప సిహెచ్ మురళీకృష్ణ,తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు,కెఎల్ వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,సలహాదారు డాక్టర్ హాబీబుల్లా ఖాన్,అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్,ఎన్‌సిసి లెఫ్టినెంట్ వి.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కోసం నారా భువనేశ్వరీ కృషి అభినందనీయం

మంగళగిరి,జూన్ 20,ప్రభాతవార్త : మహిళా సాధికారత కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ చేస్తున్న కృషి అభినందనీయమని ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కొనియాడారు.శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన నారా భువనేశ్వరీ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ రాక్షస పాలనలో జరిగిన క్రూర దాడుల సమయంలో సీఎం చంద్రబాబు,రాష్ట్ర ప్రజలకు భువనేశ్వరీ అండగా నిలిచారన్నారు.అభివృద్ధి మార్గంలో భువనేశ్వరీ ఇంకా గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బిసి సామాజిక వర్గానికి చెందిన పలువురు మహిళలు ఏపిఎంఎస్ఐడిసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును కలిశారు.రా ష్ట్ర ఐటి,విద్యాశాఖల మంత్రి,మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ బిసి సామాజిక వర్గానికి ఎల్లప్పుడూ అండగా ఉంటారని,ఎలాంటి సమస్య వచ్చినా లోకేష్ దృష్టికీ తీసుకెళ్ళేందుకు తాను తోడుగా ఉంటానన్నారు.


## మహిళా సాధికారత కోసం నారా భువనేశ్వరీ కృషి అభినందనీయం

మంగళగిరి,జూన్ 20,ప్రభాతవార్త : మహిళా సాధికారత కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ చేస్తున్న కృషి అభినందనీయమని ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కొనియాడారు.శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన నారా భువనేశ్వరీ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ రాక్షస పాలనలో జరిగిన క్రూర దాడుల సమయంలో సీఎం చంద్రబాబు,రాష్ట్ర ప్రజలకు భువనేశ్వరీ అండగా నిలిచారన్నారు.అభివృద్ధి మార్గంలో భువనేశ్వరీ ఇంకా గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బిసి సామాజిక వర్గానికి చెందిన పలువురు మహిళలు ఏపిఎంఎస్ఐడిసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును కలిశారు.రా ష్ట్ర ఐటి,విద్యాశాఖల మంత్రి,మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ బిసి సామాజిక వర్గానికి ఎల్లప్పుడూ అండగా ఉంటారని,ఎలాంటి సమస్య వచ్చినా లోకేష్ దృష్టికీ తీసుకెళ్ళేందుకు తాను తోడుగా ఉంటానన్నారు.


## యోగాంధ్ర ర్యాలీలో పాల్గొన్న పిఏఎస్ కళాశాల విద్యార్థులు.
## అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయండి

పెదనందిపాడు జూన్ 20 (ప్రభాతవార్త) నేడు
ప్రపంచ వ్యాప్తంగా జరగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు పురవీధులలో యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు . ఈ యోగాంధ్ర ర్యాలీలో పాల్గొన్న పి.ఎ.ఎస్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది. ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం యోగా మీద అవగాహన కలిపించడం అన్నారు. యోగా ద్వారా మానవాళికి "శాంతి, ఆరోగ్యం, ఐక్యత లభిస్తాయని, యోగాసనాలు వలన శారీరక, మానశిక మరియు ఆధ్యాత్మిక ప్రయోజనాలు చేకూరుతాయని . యోగా అనేది మనసు యొక్క చంచలతను నియంత్రిస్తుంది, ఆరోగ్యంతో పాటు శాంతి మరియు సంతృప్తినందిస్తుంది అని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీరరాఘవయ్య. ఎన్. సి. సి . ఆఫీసర్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటో 60 సంవత్సరాలు పైగా

పెదనందిపాడు ప్రజలకు సేవలందిస్తున్న వీఆర్ఏ కాసింకు ఉత్తమ సేవపత్రాన్ని అందజేస్తున్న తహసిల్దార్ హేనాప్రియా. 400 సంవత్సరాలు పైగా ఉన్న రెవెన్యూ వ్యవస్థ కు నేడు రెవిన్యూ డే గా గుర్తింపు ఇవ్వటం హర్షనియం. పెదనందిపాడు జూన్ 20 (ప్రభాతవార్త) సుమారు 345 సంవత్సరాల క్రితమే నవాబు పాలనలో తహసీల్దారుగా నిజాయితీగా పనిచేసి పలుఇబ్బందులు గురైనప్పటికీ భక్త రామదాసుగా నేటికీ కీర్తింపబడుతున్న కంచర్ల గోపన్న నాడు తహసీల్దారుగా పనిచేశారని .అప్పటి నుంచే రెవెన్యూ వ్యవస్థ ప్రజా సేవకు అంకితమైందని అలాంటి రెవిన్యూ సంస్థకు నేటి ప్రభుత్వం జూన్ 20వ తేదీని రెవెన్యూ డే గా గుర్తించి నిధులు కేటాయించి జీవో జారీ చేయటం హర్షనీయమని పెదనందిపాడు తహసీల్దార్ హేనా ప్రియ అన్నారు. శుక్రవారం పెదనందిపాడు తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ గురించి వివరించారు. ప్రజాసేవలో తమ సిబ్బంది ముందుండి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం పెదనందిపాడు లో 60 సంవత్సరాల పైగా రెవిన్యూ శాఖలో ఉత్తమమైన సేవలందిస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన సీనియర్ వీఆర్ఏ షేక్ ఖాసింకు ఉత్తమ వీఆర్ఏ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అంత ముందు తన కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ సాహితీ మోహన్ కు. మండల సర్వేయర్ శ్రీనివాసరావుకు.విఆర్ఓ లు అనిల్ కుమార్. సునీల్ కు. కంప్యూటర్ ఆపరేటర్ సుబ్బారావుకు. పాలపర్రు వీఆర్ఏ కృష్ణ ప్రసాద్ కు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ షేక్ కరిముల్లా. సీనియర్ అసిస్టెంట్ సాహితి మోహన్. ఆర్ఐ అజీద్‌అలీ. చౌక ధరల డిపో డీలర్లు. పలు గ్రామాలకు చెందిన వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి విరాళం

నరసరావుపేట, జూన్ 20 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయ నిర్మాణానికి భక్తులు విరాళం అందజేశారు. శనివారం వివరాలను ఆలయ కార్య నిర్వహణాధికారి నలబోతు మాధవిదేవి తెలిపారు. నరసరావుపేటకు చెందిన జాజం రామోజీరావు కుమారుడు జాజం నాగేశ్వరరావు - మాధవి దంపతులు ఆలయ నిర్మాణ నిమిత్తం రూ.1,01,116ల నగదును అందజేశారు. వారికి ఆలయ అర్చకులు అమ్మవారి శేషవస్త్రాన్ని, ప్రసాదాలను అందజేశారు. ఆలయ నిర్మాణానికి దాతలు అందించే విరాళానికి సంబంధించి ప్రభుత్వం

## సిఎం చంద్రబాబుపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, జూన్ 20 ప్రభాతవార్త : జగన్ అనే భూతాన్ని భూస్థాపితం చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబుపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పల్నాడు జిల్లా పర్యటనకు వచ్చిన జగన్‌పై సిఎం చంద్రబాబు నోరు పారేసుకోవడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పట్ల మర్యాదలేకుండా మాట్లాడటం తగదన్నారు. చంద్రబాబునాయుడు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చారని, ప్రజలు ఆయనను నమ్మే పరిస్థితి లేదన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అంటూ అబ్దదపు హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. తమ నాయకుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పై, తమ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం శోచనీయమన్నారు. జగన్ పర్యటన సందర్భంగా ఇరువురు వ్యక్తులు చనిపోయారని, వారిలో ఒకరు గుండెపోటుతో చనిపోతే, మరొకరు కార్యక్రమంతో సంబంధం లేని వ్యకి ్తని ఓ ప్రైవేట్ వెహికల్ ఢీకొట్టిందని సాక్ష్యాత్తు గుంటూరు జిల్లా ఎస్పీ ప్రకటించారన్నారు.

# గుంటూరు వార్త



## పశ్చిమలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి,మేయర్ కోవెలమూడి రవీంద్ర

గుంటూరు క్రైమ్,జూన్ 20,ప్రభాతవార్త : స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 28వ డివిజన్‌లో రూ.1.34కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి,మేయర్ కోవెలమూడి రవీంద్ర లు శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 28వ డివిజన్‌లో హౌసింగ్ బోర్డుకాలనీ "0"లైన్‌లో రూ.34లక్షలతో సీసీ డ్రైన్లు,వెంకటరమణ కాలనీ 4,5వ లైన్లలో రూ.50లక్షలు,సీతమ్మకాలనీ "0"లైన్ అడ్డరోడ్డు సిసి



రోడ్లు,డ్రైన్లు రూ.50లక్షల మొత్తం రూ.1.94కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.వైసీపీ కార్పొరేటర్లు గెలిచిన చోట కూడా పక్షపాతం చూపకుండా అభివృద్ధి చేస్తున్నాం.28వ డివిజన్‌లో ఇప్పటికే భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాం.అదేవిధంగా డివిజన్‌లో ఉన్న పార్కును మున్సిపల్ లేదా ఎంపి నిధులతో అభివృద్ధి చేసి ఈ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తయారు చేస్తాము.మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ 28వ డివజన్‌లో గడిచిన 5ఏళ్ళకాలంలో అభివృద్ధి కుంటుపడింది.ఎమ్మెల్యేగా మాధవి గెలిచిన తర్వాత కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌ను అభివృద్ధి చేశారు.ఎమ్మెల్యే మాధవికి మున్సిపాలిటీ తరపున నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తాము.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తెల్లగొర్ల అప్పారావు,మదమంచి శ్రీనివాస్,మామిడి రామారావు,నల్లూరి శ్రీనివాస్,ఉండవల్లి సాంబశివరావు,రవి,పగడాల రాము,కనా ్న,మాధవిరావు,రఘు మాస్టార్ తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్ సర్జరీలతో నూరు శాతం ఖచ్చితత్వం

గుంటూరు క్రైమ్,జూన్ 20,ప్రభాతవార్త : రోబోటిక్ సర్జరీల దా ్వరా రోగికి మనం నూరుశాతం ఖచ్చితత్వాన్ని అందించవచ్చని సీనియర్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్,సాయి భాష్కర్ మల్టి స్పెషాలిటీ హాస్పటల్స్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి పేర్కొన్నారు.రానున్న కాలంలో వైద్యరంగం పురోభివృద్ధిలో రోబోటిక్ ల పాత్ర ప్రధాన భూమిక పోషించనుందన్నారు.రష్యా రాజధాని మాస్కోలో యూరో ఆసియన్ ఆర్థోపెడిక్ ఫోరం వేదికగా జరుగుతున్న ప్రదర ్శనలో శుక్రవారం డాక్టర్




నరేంద్రరెడ్డి జాయింట్ రీప్లేస్‌మెంట్ లో రోబోటిక్ వాడకంపై మెళుకువలు,అవకాశాలు,ఆర్టీఫిషియల్ ఇంటెలిజన్స్ తదితర అంశాలను వివరించారు.మూడు రోజులుగా జరుగుతున్న ఈ సమావేశాలకు రషా ్యకు చెందిన దాదాపుగా 500మందికిపైగా ఎముకలు,కీళ్ళ వైద్య నిపుణులు హాజరయ్యారు.భారత్‌లో జరుగుతున్న మోకీలు,తుంటి మార్పిడి శస్త్ర చికిత్సల్లో రోబోటిక్ పాత్ర,అనుభవాలను డాక్టర్ నరేంద్ర రెడ్డి వివరించారు.

## అవోపా ఆధ్వర్యంలో గో సేవ

గుంటూరు విద్య,జూన్ 20,ప్రభాతవార్త : స్థానిక గుంటూరువారి తోటలోని రాధాకృష్ణ గోశాల్లో శుక్రవారం అవోపా అధ్యక్షులు కె.వి.బ్రహ్మాం అధ్యక్షతన 125వ వారం గో సేవ,గో పూజ ఘనంగా నిర్వహించారు.అవోపా అధ్యక్షులు కే.వి.బ్రహ్మాం మాట్లాడుతూ గో సేవ చేయడం వలన గ్రహదోషాలు నివారించబడి రాజమార్గంలో రాజయోగం పొందుతారని,గోమాతను తల్లికి ప్రతిరూపంగా పరిగణిస్తారని గోమాతలో 33కోట్ల దేవతలు ఉంటారని గోవుకు ప్రదక్షిణ చేస్తే 33కోట్ల దేవతలకు ప్రదక్షిణ చేసినట్లేనని ఇంత విశిష్టత కలిగిన గోవులకు సేవ చేయడం ఉత్తమమన్నారు.తొలుత మహిళలు గోవులను శుభ్రంగా కడిగి పసుపు,కుంకుమలతో అలంకరించి పూజలు నిర్వహించి గోమాత ఆశీస్సులు పొందారు.మహిళలకు గోవులపై పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సభ్యులకు గో ఉత్పత్తులను పంపిణీ చేశారు.గోశాలకు ఎండుగడ్డిని వితరణ చేశారు.కార్యక్రమంలో 200మంది సభ్యులు పాల్గొన్నారు.గో సేవ కన్వీనర్ చామర్తి రమేష్,కార్యదర్శి రాధాకృష్ణయ్య,ట్రెజరర్ మహంకాళి శ్రీనివాసరావు,సాయి రమేష్,విజయ,కోటిరత్నం,గోపాలరావు,మిరియాల మోహనరావు,తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఏకాగ్రత: --భాష్యం చైర్మన్ రామకృష్ణ

గుంటూరు విద్య,జూన్ 20,ప్రభాతవార్త : యోగాను దైనందిన జీవితంలో భాగం చేయడం ద్వారా సంపూర ్ణ ఆరోగ్యంతోపాటు ఏకాగ్రత అలవడుతుందని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు.యోగాంధ్రలో భాగంగా భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో యోగోత్సవ్ పేరిట నిర్వహిస్తున్న యోగా కార్యక్రమం శుక్రవారం రెండోరోజుకు చేరుకుంది,ఈ సందర్భంగా చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు యోగాసనాల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఏకాగ్రత పెంపొందించుకుని చదువులో సైతం చురుగ్గా ఉంటారన్నారు.విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించంలో యోగా ఎంతోకీలక పాత్ర వహిసు ్తందన్నారు.ప్రముఖ యోగాగురువు బి.మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థులు యోగాను ఆచరించడం ద్వారా ఏకాగ్రత,ప్రశాంతత అలవడుతుందన్నారు.చైర్మన్ రామకృష్ణ విద్యార్థులతో కలసి యోగాసనాలు వేసి యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.యోగాంధ్రలో భాగంగా భాష్యం అన్ని శాఖల్లో రెండోరోజు విద్యార్థిని,విద్యార్థులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వైస్‌చైర్మన్ భాష్యం హనుమంతరావు,మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్‌లు పాల్గొన్నారు.



## పల్నాడు జిల్లాలో ఐదు వేల ప్రాంతాలలో 9.97 లక్షల మందితో యోగా : కలెక్టర్

నరసరావుపేట, జూన్ 20 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో ఐదు వేల ప్రాంతాలలో 9.97 లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. గత నెల 21వతేదీ నుండి నెల రోజుల పాటు ఈ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా నిర్వహించిన అధికారులకు కలెక్టర్ అరుణ్‌బాబు అభినందించారు. ఐదు వేల ప్రాంతాలలో నిర్వహించే యోగాకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. యోగాసనాలు నిర్వహించే సమయాన్ని అందరికీ ముందుగానే తెలియజేయాలన్నారు. ఉదయం 10 గంటలో ్లపు యోగాసనాలకు సంబంధించి కలెక్టర్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలన్నారు. త్రాగునీరు, స్నాక్స్ వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదే విధంగా బార్లి పొగాకుకు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఇన్నర్ రింగురోడ్డు నిర్మాణానికి సిఆర్డీఏ అనుమతి -

గుంటూరు క్రైమ్,జూన్ 20,ప్రభాతవార్త : పెమ్మసాని చొరవ ఫలితంగా గుంటూరు నగరాభివృద్ధికి మరో రూ.48కోట్లు వచ్చిచేరాయి.ఎన్నికల హామీల్లో భాగంగా ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ఆయన ఇచ్చిన హామీ నేరవేరబోతుంది.ఆ దిశగా అడుగులు వేసిన గ్రామీణాభివృద్ధి,కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ కారణంగా ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేక్ -3 రహాదారి నిర్మాణానికి గాను రూ.48కోట్లు నిధులు మంజూరు చేస్తూ సీఆర్డీఏ అనుమతులను శుక్రవారం జారీ చేసింది.వివరాల్లోకి వెళితే పేరేచర్ల నుంచి పల్నాడు వైపుకు ప్రయాణించేందుకు ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్-3 రోడ్డు ప్రధానరహాదారిగి ఉపయోగపడుతుంది.పల్నాడు నుంచి వచ్చే వాహనాలు గుంటూరు బయటనుంచే ప్రయాణించే విధంగా ఈ రహదారి డిజైన్‌చేయబడింది.2014-19సమయంలో టిడిపి ఆదిశగా ప్రయత్నాలు ప్రారంభించగా సుమారు ఒకటిన్నర కిలోమీటర్ రహదరి నిర్మాణం పెండింగ్ పడింది.2019 ఎన్నికల తర్వాత రహాదారి నిర్మాణం పూర్తిగా చతికలి పడింది.పెండింగ్‌లో ఉన్న రహాదారి నిర్మాణ బాధ్యతలను పెమ్మసాని తీసుకున్నారు.ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా నష్టపరిహారం అందించే బాధ్యతను జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు కి అప్పగించారు.అనతికాలంలోనే అక్కడ నివసించే వారికి రూ.6.73కోట్లు నష్టపరిహారాన్ని చెల్లించడంలో పెమ ్మసాని కృషి ఎంతైనా ఉంది.అనంతరం జిఎంసి నుంచి సీఆర్డీఎకి వెళ్లిన ప్రతిపాదనల నిమిత్తం సీఆర్డీఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించి రూ.48కోట్లను ఇన్నర్‌రింగ్ రోడ్డు ఫేజ్ -3 పెండింగ్ రహాదారి నిర్మాణానికి కేటాయిస్తూ అనుమతులను మంజూరు చేసింది.ఈ యావత్ ప్రక్రియకు సహకరించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్రమంత్రి పి.నారాయణ కి సిఆర్డీఏ అధికారులకు,జిఎంసి అధికారులకు,నాయకులకు పెమ్మసాని ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యతో పాటు యోగాతో ముందడుగు వేసిన కళ్ళం కాలేజీ

గుంటూరు విద్య,జూన్ 20,ప్రభాతవార్త : గుంటూరు రూరల్ చౌడవరంలోని కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు,అధ్యాపకులు యోగాసనాలు చేశారు.యోగా చేయడం వ ల్ల ఎన్నో లాభాలున్నాయి.శారీరకంగా,మానసికంగా దృఢంగా మారతాం,యోగా అనేది ఓ దివ్యౌషదం అని గుర్తుంచుకోవాలి,దీన్ని రెగ్యులర్‌గా ప్రాక్టీస్



చేయడం వల్ల అనేక లాభాలుంటాయని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకరరెడ్డి తెలిపారు.సమస్యలు వచ్చినప్పుడు ఎలా పరిష్కరించాలనే సామర్థ్యం,ధైర్యం పెరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ యోగా కార్యక్రమం ఈషా ఫౌండేషన్ గుంటూరు సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి కళాశాల విద్యార్థిని,విద్యారు ్థలు,అధ్యాపకులు కళాశాల ఏఓ,కళాశాల యోగా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.సూర్యనారాయణ,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ అసోసియేట్ ప్రొఫెసర్ దోరశీల శ్రీనివాసులు పర్యవేక్షించారు.

## లింగాపురం వద్ద కాలచక్ర రోడ్డు డైవర్షన్

పెదకూరపాడు, జూన్ 20 ప్రభాతవార్త : సత్తెనపల్లి - అమరావతి కాలచక్ర రహదారిలో లోలెవల్ బ్రిడ్జి మరమ్మత్తుల కారణంగా రోడ్డు డైవర్షన్ జరిగింది. లింగాపురం గ్రామ సెల్ టవర్ సమీపంలో ఉన్న బ్రిడ్జి పూర్తిగా ధ్వంసమై పోవడంతో మరమ్మత్తు పనులు చేపట్టారు. సత్తెనపల్లి వైపు వెళ్ళే వాహనదారులు మార్గమధ్యంలో ఉన్న డైవర్షన్‌ను గమనించి ప్రయాణించాలని స్థానికులకు అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. ఆర్‌అండ్‌బి అధికారులు ఎలాంటి హెచ్చరిక బోర్డులను పెట్టకపోవడంతో ఇప్పటికే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

## గోవింద్ మోషే మృతి - సర్పంచ్ సంతాపం

రాజుపాలెం, జూన్ 20 ప్రభాతవార్త : రాజుపాలెం గ్రామంలోని జయంతి కాలనీలో నివాసం ఉంటున్న గోవింద్ మోషే (38) అనారోగ్య కారణంగా మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పులిబండ్ల అశోక్ మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మోషే మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని సర్పంచ్ పులిబండ్ల అశోక్ భరోసా ఇచ్చారు.ఈ కార్య క్రమంలో పి.శ్రీనివాసరావు, లంకా వీరయ్య, చొక్కా మల్లికార్జునరావు, రమేష్, కె. శ్రీనివాసరావు, నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెదకూరపాడు, జూన్ 20 ప్రభాతవార్త : మండలంలో విద్యుత్ సరఫరాకు శనివారం అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం తెలియజేశారు. సబ్‌స్టేషన్ పరిధిలోని లగడపాడు, కన్నెగండ్ల, గారపాడు, హుస్సేన్‌నగర్, బుచ్చయ్యపాలెం, రామాపురం, గుజ్జర్లపూడి, రామచంద్రాపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, నూతన స్తంభాల ఏర్పాటు జరుగుతుందని, ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని విద్యుత్‌శాఖ అధికారులు కోరారు.

## ఘనంగా రెవిన్యూ దినోత్సవం

రాజుపాలెం, జూన్ 20 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాజుపాలెంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ నెమలిపురి దుర్గేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రెవిన్యూశాఖ కీలకమైందన్నారు. ప్రతి రెవిన్యూ ఉద్యోగి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ జి.వి.సత్యనారాయణ, ఎంఈవో మల్లికార్జునశర్మ, కూటమి నాయకులు అంచుల నరసింహారావు, పల్లపాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగాంధ్ర పోటీలు

రాజుపాలెం, జూన్ 20 ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి యోగాంధ్ర పోటీలలో పల్నాడు జిల్లా ఆయుష్‌శాఖ వారికి బహుమతి లభించింది. యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో పోటీలను నిర్వహించారు. కోటనెమలిపురి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఎం.స్వర్ణలత అవార్డుకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతిని కైవసం చేసుకున్నారు. సీనియర్స్ యోగా పోటీలలో మూడవ బహుమతిని సాధించారు. వైద్యశాఖ మంత్రి సత్యప్రసాద్ బహుమతిని అందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు, యోగా టీచర్ వెంకటరమణ పాల్గొన్నారు.


ప్రభాత వార్త

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావాల్సిన కేంద్రాలు**

గుంటూరు కలెక్టరేట్, గుంటూరు క్రైమ్, రేపల్లె, చుండూరు, చేబ్రోలు, పెదకాకాని, క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ, తాడికొండ, దుర్గి

ఆసక్తిగల అభ్యర్థులు 'జూన్ 21, 2025 శనివారం) తమ బయోడేటాతో సంప్రదించగలరు

'వార్త' యూనిట్ కార్యాలయము
NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు
బ్రాంచి మేనేజర్ ఫోన్: 89786 45936

## రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

పొన్నూరు, జూన్ 20,ప్రభాతవార్త: ఈ నెల 22వ తేదీన గుంటూరులోని ఎన్జీవో హోమ్‌లో జరిగే యాభై ఏళ్ళ విప్లవ విద్యార్థిఉద్యమ ప్రస్థానం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో అందుకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర బలగాలు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్ట్ ఉద్యమంపై ఉక్కుపాదం మోపి అనేక మంది విప్లవ విద్యార్థులను హత్య చేస్తుందన్నారు. ప్రశ్నించేవారి గొంతుకను నొక్కి ఆదివాసీ సమాజాన్ని నిర్మూలించి, కార్పోరేట్ కంపెనీలకు దేశ సహజ వనరులను కట్టబెట్టేందుకు లక్షలాది బలగాలను దండకారణ్యంలో కేంద్ర ప్రభుత్వం మోహరించిందన్నారు. ఈ క్రమంలో 50ఏళ్ళు పూర్తి చేసుకున్న పూర్వ విప్లవ విద్యార్థి వేదిక ఆధ్వర్యంలో అపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న మానవ హననాన్ని ఆపడమెలా..? అలాగే మావోయిస్ట్ పార్టీ ప్రతిపాదించిన చర్చల ప్రకటన అనే అంశాలను సమీక్షించుకోవడం జరిగే సదస్సుకు కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ప్రజాస్వామిక వాదులందరూ పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు, మానవహక్కుల వేదిక నాయకుడు జిఎస్‌రాయెల్, కెఎన్‌పిఎస్ నాయకుడు శ్రీనివాస్ తోడేటి, ప్రజా కళాకారులు విజయ్, రాజేంద్ర, కోటేశ్వరరావు, రామకృష్ణ,వెంకటేశ్వర్లు, మున్ని తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు న్యాయ సేవలు అందించాలి

పొన్నూరు, జూన్ 20,ప్రభాతవార్త: న్యాయవాద వృత్తి చాలా ఉన్నతమైనదని, న్యాయవాదులు పేదలకు న్యాయ సేవలు అందించేందుకు ఆలోచన చేయాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. స్థానిక అంబేద్కర్‌నగర్‌లో విశ్రాంత తహశీల్దార్ అన్నవరపు శేషగిరిరావు న్యాయవాద కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని తహశీల్దార్ జియావుల్ హక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అన్నవరపు శేషగిరిరావు తహశీల్దార్‌గా పనిచేసి విశ్రాంతి అనంతరం న్యాయవాద డిగ్రీ పూర్తి చేయడంతోపాటు 2024లో దేశస్థాయిలో జరిగిన జాతీ బార్ కౌన్సిల్ పరీక్షకూడా పాసై నేడు న్యాయవాద వృత్తి చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. శేషగిరిరావు నిరుపేదలకు న్యాయ సేవలు అందించి వారికి ఉపయోగపడాలన్నారు. మహాకవి గురజాడ అప్పారావు చెప్పినట్లు సొంతలాభం కొంత మానుకొని పొరుగువారికి సహాయపడవోయ్ అన్నట్లుగా శేషగిరిరావు సేవలందించాలని కోరారు. న్యాయవాది శేషగిరిరావు మాట్లాడుతూ సమాజానికి తన వంతుగా సేవలందించాలన్న ఉద్దేశంతోనే ఈ వృత్తిని ప్రారంభించినట్లు చెప్పారు. ఎవరికి ఎలాంటి న్యాయ సలహా కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో విశ్రాంత తహశీల్దార్ గేరా అంకారావు, న్యాయవాది జిఎస్ రాయెల్, పుట్లా ఆనందరావు, మిల్కిలి పాల్ ప్రసాద్, తమలపాకుల కిరణ్, అన్నవరపు ఎలీషా, మూకిరి సునీల్, పాల్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కమిషనర్‌గా గ్రంథి మాధవి



పొన్నూరు, జూన్ 20,ప్రభాతవార్త: స్థానిక శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామి వారిదేవాలయం, శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామివారి దేవాలయం అసిస్టెంట్ కమిషనర్‌గా గ్రంథి మాధవి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న నల్లకాలువ శ్రీనివాసరెడ్డిని నందవరం దేవాలయానికి బదిలీ చేయడంతో ఇక్కడ ఖాళీ ఏర్పడింది. ఈ ఖాళీని భర్తీ చేసేందుకు ప్రభుత్వం గుంటూరు జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న గ్రంథి మాధవికి ఇక్కడ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ భక్తులకు సౌకర్యాలు కల్పించేవిధంగా చూస్తానన్నారు. దాతలు ముందుకు వస్తే దేవాలయంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలుగా ఉంటుందన్నారు.

## అభివృద్ధి-సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

పొన్నూరు, జూన్ 20,ప్రభాతవార్త: అభివృద్ధి-సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు అని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణ, మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్ మాట్లాడుతూ గత పాలకులు విధ్వంసకరమైన పాలన చేశారన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎంతో వెనుకబాటు తనానికి గురైందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రాభివృద్ధి వేగం పుంజుకుందన్నారు. మొదటి నుంచి టిడిపి రాష్ట్రాభివృద్ధికి ఎంతో శ్రమించిందని, ప్రస్తుతం శ్రమిస్తుందన్నారు. అభివృద్ధిని దృష్టిలో ఉంచుకునే రాష్ట్ర ప్రజానీకం కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. నమ్మకంతో ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము కానివ్వమన్నారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లోగుంటూరు-చీరాల ఆర్‌అండ్‌బి రహదారిని విస్తరించి రూ.7కోట్లతో నూతన రోడ్డు నిర్మాణం చేశారు. ఈ రోడ్డును ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ప్రారంభించారు. అదేవిధంగా పొన్నూరు, పాంద్రపాడు రహదారిని రూ.1.96కోట్లతో నూతనంగా రోడ్డు విస్తరణకు శంఖుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి కసుక్రు గ్రామంలోని శివాలయం వద్ద శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి అధికారులు ఈఈ విశ్వనాథరెడ్డి, డిఈ రాజేంద్రనాయుడు, ఎఈ గోగినేని శ్రీనివాసరావు, నాయకులు వడ్రాణం మార్కండేయబాబు, బొప్పన బాపనయ్య, కత్తుల రవికిరణ్, జిఎంఎస్ గుప్తా, కోట రవిశంకర్, సుధీర్, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, షేక్ బాజ్జి తదితరులున్నారు.

## రూ.130కోట్లతో నాయుడుపేటలో సంగం డెయిరీ ప్లాంట్ ఏర్పాటు

పొన్నూరు, జూన్ 20,ప్రభాతవార్త: సంగం డెయిరీని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు పక్కా ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకమార్ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి సంగం డెయిరీలో శుక్రవారం సంగం డెయిరీ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ రూ.130కోట్లతో నాయుడుపేటలో సంగం డెయిరీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే నెల ఒకటో తేదీ నుంచి పాల సేకరణను పెంపుచేస్తున్నట్లు చెప్పారు. నాయుడుపేట సెజ్‌లో 22.38ఎకరాల భూమిని ఏపిఐఐసి ద్వారా ప్రభుత్వం సంగం డెయిరీకి కేటాయించినట్లు చెప్పారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా సంగం డెయిరీకి కేటాయించిన భూమిని తక్కువ ధరకు ఇవ్వాలని చేసిన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని ఎకరం



రూ.50లక్షలకు ప్రభుత్వం కేటాయించిందన్నారు. ప్రభుత్వానికి సంగం డెయిరీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అమూల్‌కోసం సంగం డెయిరీ పాలకవర్గాన్ని అక్రమ కేసులు పెట్టి వేధించి వేటాడారన్నారు. ఈ అక్రమ కేసులను కూడా ఎత్తివేయాలని పాలకవర్గ సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. పాలసేకరణ ధర రూ.800లు నుంచి రూ.820 చేయలని, ఈ పెంపును జూలై ఒకటో తేదీ నుంచి అమలులోకి వస్తుందన్నారు. సంగం దాణా ప్లాంట్‌ను విస్తరించేందుకు రూ.17కోట్లతో యంత్ర సామాగ్రి సమకూరుస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా నాణ్యత పరీక్షల కోసం యంత్ర సామాగ్రి రూ.కోటి వ్యయంతో సమకూరుస్తున్నట్లు చెప్పారు. సెక్సెడ్ సెమెన్ ద్వారా మేలైన పశుజాతి అభివృద్ధికి రైతులను ప్రోత్సహించేవిధంగా పాటుపడుతున్నట్లు తెలిపారు. నేరేళ్ల వల్లూరు ద్వారా పశుగ్రాసాన్ని రైతులకు అందించేందుకు ఫోడర్ ప్రాజెక్టును 100ఎకరాలలో చేపట్టేందుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రోజుకు 10.5లక్షల లీటర్ల పాలసేకరణ చేపడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో మరింత విస్తరించే విధంగా రాష్ట్రంలోని పలు జిల్లాలకు తమిళనాడు వంటి రాష్ట్రాలకు సంగం డెయిరీని విస్తరిస్తున్నట్లు చెప్పారు. రైతు యూనిట్ రూపొందించి నేరుగా రైతులు సంగం డెయిరీతో అనుసంధానిస్తున్నట్లు తెలిపారు. సంగం డెయిరీ ఉద్యోగుల మరణ సహనిధి పథకం ద్వారా మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.33,20,299 చెక్కులను అందజేశారు. ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా రూ.1,71,80,500లు సంగం డెయిరీ కుటుంబాలకు అందించడం జరిగిందన్నారు. సమావేశంలో సంగం డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ గోపాలకృష్ణన్, ఉన్నతాధికారులు, పాలవర్గం డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖదే కీలకం

పొన్నూరు, జూన్ 20,ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖదే కీలకమని తహశీల్దార్ శ్రీనివాసశర్మ అన్నారు. చేబ్రోలు తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసశర్మ మాట్లాడుతూ సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవెన్యూశాఖ స్పందిస్తుందన్నారు. రెవెన్యూకు విస్తృతమైన అధికారాలున్నాయన్నారు. రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ నిబంధనలను, నియమాలను తెలుసుకొని విధులు నిర్వహిస్తే ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారం సులువు అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రెవెన్యూ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలన్నారు. అనంతరం పలువురు సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దోనేపూడి గ్రామంలో రైతు సదస్సు

కొల్లూరు,జూన్ 20 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని దోనేపూడి గ్రామంలో శుక్రవారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లూరు మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు మాట్లాడుతూ కొల్లూరు మండల పరిధిలోని దోనేపూడి గ్రామంలో రైతు సదస్సు నిర్వహించి రైతులకు వరి పంటలో వెద పద్ధతిపై రైతులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా వరి పంటపై రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విత్తనాలు వేసిన తర్వాత 20 లేదా 40రోజుల తర్వాత కలుపు మొక్కలను తొలగించడం వల్ల ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్‌యులో అగ్నిమాపక సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

తాడేపల్లి, జూన్ 20,ప్రభాతవార్త : కేంద్ర హోం మంత్రిత్వశాఖపరిధిలోని నాగపూర్ లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజి (ఎన్ఎఫ్ఎస్‌సి) నుండి సబ్ ఆఫీసర్ ట్రైనీల కోసం సమగ్ర ఆచరణాత్మక శిక్షణా కార్యక్రమాన్ని హ్యాండ్స్ ఆన్ ఫైర్ సేఫ్టీ శిక్షణ పేరుతో వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్సిటీలో



విజయవంతంగా నిర్వహించినట్లు కెఎల్‌యు ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ అసోసియేట్ డీన్ కె.బ్రహ్మాచారి శుక్రవారం తెలిపారు.కార్యక్రమానికి దేశంలోని ఆరు వేర్వేరు రాష్ట్రాలనుండి 30మంది సబ్ ఆఫీసర్ ట్రైనీల ను ఒకచోట చేర్చి వారికి అధునాతన అగ్నిమాపక భద్రతా వ్యవస్థలు,అత్యవసర ప్రతిస్పందన ప్రోటోకాల్,సంస్థాగత సంసిద్ధత విధానాలకు విలువైన ఆచరణాత్మక అనుభవాల గురించి వారికి అవగాహన కల్పించారు.కార్యక్రమానికి గన్నవరం అగ్నిమాపక కేంద్రం నుండి అనుసంధాన అధికారి ఎస్‌కె.జాన్ అహ్మద్ సమన్వయం చేశారు.కార్యక్రమంలో కెఎల్‌యు తరపున ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఏ.వి.ఎస్.ప్రసాద్,డీన్ ప్లానింగ్ మరియు డెవలప్‌మెంట్ విభాగం డీన్ డాక్టర్ వి.రాజేష్‌లు బాధ్యత వహించగా,సీనియర్ డైరెక్టర్ కమాండర్ జి.గురుమూర్తి,ప్లానింగ్ మరియు డెవలప్‌మెంట్ అసోసియేట్ డీన్‌లు డి.శేషిరెడ్డి,కె.జె.బ్రహ్మాచారి,వై.మౌళిచంద్ కార్యక్రమంలో పాల్గొని అగ్నిమాపక సిబ్బందికి తమ అనుభవాలను అందించారు.

## వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

పొన్నూరు, జూన్ 20,ప్రభాతవార్త: వ్యవసాయ రంగాన్ని వృద్ధిలోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని



చింతలపూడి గ్రామంలోని రైతులకు కిసాన్ డ్రోన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా అధ:పాతాళంలోకి నెట్టిందన్నారు. మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా రైతులు కూడా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగానే రైతులకు కిసాన్ డ్రోన్లను అందజేస్తున్నట్లు చెప్పారు. రైతులు వ్యవసాయంలో ఖర్చులు తగ్గించుకొని మేలైన దిగుబడులు ఎలా సాధించాలన్న దానిపై దృష్టి పెట్టాలన్నారు. రూ.9.80లక్షలు విలువ గల వ్యవసాయ డ్రోన్ పొందేందుకు బ్యాంకు రుణ సదుపాయం పొంది రైతు వాటా చెల్లించిన చేబ్రోలు మండలం,వేజండ్ల గ్రామానికి చెందిన శ్రీ వరసిద్ధి వినాయక కిసాన్ డ్రోన్ సిహెచ్‌సిగ్రూప్ వేంజడ్ల డి.వెంకటేశ్వర్లుకు, గ్రూపు సభ్యులకు అందజేశారు. పొన్నూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన శ్రీ వేంకటేశ్వర కిసాన్ డ్రోన్ సిహెచ్‌సీ గ్రూపు వేజండ్ల చంద్రశేఖర్ అతని గ్రూపు సభ్యులకు అందజేశారు. సీతారామపురం గ్రామానికి చెందిన ఎన్టీఆర్ కిసాన్ డ్రోన్ ఎఫ్ఎంబి గ్రూప్ జరుగుమల్లి అవినాష్, అతని గ్రూపు సభ్యులకు అందజేశారు. ప్రభుత్వం తలపెట్టిన వ్యవసాయాంత్రీకరణలో భాగస్వామ్యమైన నూతన సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ముందుకు వచ్చిన యువ రైతులను అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 800గ్రామాల్లో కిసాన్ సమైక్యలను ఏర్పాటు చేసి రైతులకు డ్రోన్స్ అందించేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎడిఎ వి.రామకోటేశ్వరి, వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధి రెవెన్యూ శాఖ

పొన్నూరు, జూన్ 20,ప్రభాతవార్త: బ్రిటీష్ కాలం నుంచే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసిన, చేస్తున్న ఘనత రెవెన్యూ శాఖదేనని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా




తహశీల్దార్ జియావుల్ హక్ మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు ముందే దేశంలో రెవెన్యూ వ్యవస్థ ఉందన్నారు. దేశం ఆర్థికంగా ఎదగాలంటే రెవెన్యూ శాఖే కీలకమన్నారు. దేశంలో ఎన్నికలు నిర్వహించాలన్నా, ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో సేవలందించాలన్న ముందుగా గుర్తుకు వచ్చేది రెవెన్యూ శాఖమాత్రమేనన్నారు. ప్రజా స్వామ్యంలో రెవెన్యూశాఖ కీలకమైందన్నారు. ప్రతి రెవెన్యూ ఉద్యోగి మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విధులు నిర్వహిస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. విశ్రాంత తహశీల్దార్‌లు అన్నవరపు శేషగిరిరావు, గేరా అంకారావులు మాట్లాడుతూ దేశంలో ఎన్నికలు నిర్వహించాలంటే ఒక్క రెవెన్యూ శాఖకు మాత్రమే సాధ్యమన్నారు. ఎన్నికలు నిర్వహించడంలో ప్రధానభూమిక పోషిస్తున్న ఘనత రెవెన్యూశాఖదేనన్నారు. రెవెన్యూలో పనిచేస్తున్నామంటే గర్వపడడంతోపాటు,సవాలుగా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఏ స్థాయిలో రెవెన్యూ ఉద్యోగి అయినా ప్రజల మన్ననలు అందుకొంటారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పొన్నూరు మండలంలో రెవెన్యూకు సంబంధించిన ఒక్క సమస్య కూడా లేకుండా నూరుశాతం పరిష్కరించేవిధంగా అధికారులు, సిబ్బంది శ్రద్ధ చూపాలన్నారు. ఏ ఒక్క రైతు కూడా తమ భూ వివరాలు సక్రమంగా లేవు అనకుండా ఉండేవిధంగా పనిచేయాలన్నారు. తద్వారా రెవెన్యూకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం విశ్రాంత తహశీల్దారులు శేషగిరిరావు, అంకారావు, విశ్రాంత డిప్యూటీ తహశీల్దార్ పాండురంగారావు, విశ్రాంతి విఆర్వోలు కోటంరాజు జయరామారావు, అచ్చుతరామారావులను సత్కరించారు. విధుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ సిసిల్, సీనియర్ అసిస్టెంట్ రామారావు, కంప్యూటర్ ఆపరేటర్ సుబ్రహ్మణ్యం(బుజ్జి),పలువురు విఆర్వోలు, సర్వేయర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## నారా భువనేశ్వరి జన్మదిన వేడుక

తెనాలి, జూన్ 20 (ప్రభాతవార్త) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన సందర్భంగా స్థానిక ఆర్టీసి బస్టాండ్ వద్ద గల రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు, టిఎన్టీయుసి అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు, తెనాలి రైతు సంఘం అధ్యక్షుడు గుమ్మడి ప్రసాద్, 39వ వార్డు అధ్యక్షులు కోళ్ళపూడి రాజేష్, జొన్నకూటి సుధా మాధవి, తమ్మిశెట్టి ప్రసాద్, బాలసాని చందు, తంగిరాల సంసోన్, తంగిరాల గోపి, సన్నిపోగు నరేష్, సుద్దపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల బదిలీ జీవోను సవరించండి

తెనాలి, జూన్ 20 (ప్రభాతవార్త) : సచివాలయ ఉద్యోగుల బదిలీల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెం.5ను సవరించాలని కోరుతూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఆ శాఖ డైరెక్టర్ శివప్రసాద్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తెచ్చిన జీవో ప్రకారం సొంత మండలంలో ఉద్యోగిని నియమించరాదన్న నిబంధనలను సవరించాలని, ఒక ఊరిలో మరొక వార్డుకు బదిలీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘ ప్రతినిధులు షేక్ జానీబాషా, ధర్మేంద్రసాయి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో తూనికలు కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు

తెనాలి, జూన్ 20 (ప్రభాతవార్త) : పట్టణంలోని ప్రధాన మార్కెట్ సెంటర్లో శుక్రవారం తూనికలు, కొలతల శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా తోపుడుబండ్లుపై పండ్ల వ్యాపారులపై నిర్వహించిన తనిఖీల్లో ఎలక్ట్రానిక్ కాటాల్లో కిలోకి రెండు వందల గ్రాముల తేడాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ రకమైన మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. ఏ వ్యాపారులైనా వినియోగదారులను మోసాలకు గురి చేస్తే కేసులు విధించి జరిమానాలు విధిస్తామని, ఇక నుండి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తూనికలు కొలతల శాఖ అధికారి శేషసాయి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారుల నుండి కాటాలను తనిఖీలు నిర్వహించి వారికి అపరాధరుసుము విధించారు. వినియోగదారులు తమకు ఏ దుకాణాల్లో అయినా, వ్యాపార సంస్థల్లో అయినా మోసాలను తమశాఖ దృష్టికి తీసుకురావాలన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

పొన్నూరు, జూన్ 20,ప్రభాతవార్త: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ హెచ్చరించారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని డివైడర్ వద్ద బహిరంగంగా మద్యం సేవిస్తున్న పలువురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా సిఐ వీరా నాయక్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం, గంజాయి, తదితర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చాయన్నారు. అసాంఘిక కార్యక్రమాలు చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. అర్బన్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు పట్టణ ప్రజలు గుర్తిస్తే అర్బన్ పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అదుపులోకి తీసుకున్న వారిని కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు.

## డాక్టర్ డివిఆర్ సైనిక పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

బాపట్ల,జూన్20,ప్రభాతవార్త: ఇంకొల్లులో ఏర్పాటు చేసిన డాక్టర్ డివిఆర్ సైనిక పాఠశాలను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పరిశీలించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభం కానున్న పాఠశాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యా బోధన నిర్వహించే సంబంధిత సదరు పాఠశాల భవన సముదాయాన్ని ఆయన పరిశీలించారు. 8 ఎకరాలలో నిర్మించిన ఆ పాఠశాల తరగతి గదులు, వసతి గృహం సదుపాయాలపై ఆరా తీశారు. పాఠశాల నిర్వహణకు ప్రభుత్వ అనుమతులపై వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. 72 గదులతో నిర్మించిన భవన సమదాయం నాణ్యతా ప్రమాణాలపై ఆరా తీశారు. విద్యాశాఖ మంత్రి కార్యక్రమం ఖరారు కాగానే ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, డీఈవో పురుషోత్తం, తహసిల్దార్ ఏ వి ఎస్ శ్రీనివాస్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంకు 10కేజీల బియ్యం పంపిణీ

కర్లపాలెం,జూన్20,ప్రభాతవార్త: కర్లపాలెం పంచాయతీ దండుబాటలోని ఒక నిరుపేద కుటుంబంకు పి4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శి గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష 10 కేజీల బియ్యంను ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత ,షేక్ ఇబ్రహీం, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు

### ఎవరు ప్రవేశించరాహెచ్చరిక జారీచేసిన జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి

బాపట్ల,జూన్20,ప్రభాతవార్త: బాపట్ల మండలం అడవి రెవెన్యూ పంచాయతీలోని సర్వేనెంబర్ 4991,2 లోని 3.50 ఎకరాల వివాదాస్పద భూమిలోకి ఎవరు ప్రవేశించరాదని హెచ్చరిక జారీచేసిన జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి సదరు భూమిపై బిఎన్ఎస్163 యాక్ట్ అమలు

## చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా ప్రవేశిస్తే కఠిన చర్యలు కలెక్టర్

### విచారణకు అధికారులను నియమించిన కలెక్టర్
### విచారణ అధికారులుగా బాపట్ల, చీరాల ఆర్డీవోలు
### వివాదాస్పద భూమిపై తక్షణమే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశం

బాపట్ల,జూన్20,ప్రభాతవార్త: బాపట్ల మండలం దానవాయిపేట వద్ద సముద్రంలో కలుస్తున్న ఈపూరుపాలెం స్ట్రయిట్ కట్‌ను సీ మౌత్ వద్ద తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకుడు,రియల్ ఎస్టేట్ వ్యాపారి బుర్ల వెంకటరావు,గుంటూరుకు చెందిన మరో రియల్ ఎస్టేట్ కంపెనీ లు కలిసి ప్రభుత్వ భూమిని,ఏకంగా సముద్రాన్ని ఆక్రమించారు.సముద్రాన్ని పెద్దపెద్ద కొండరాళ్ళను తెల్చి అడ్డుగా వేసి





సుమారు కిలో మీటరు పొడవునా కాలువను అక్రమించారు.,భూ కబ్జాదారులు స్థలాన్ని అక్రమించుకుంటుంటే దానిని ప్రభుత్వ అదికారులు వత్తాసు అన్నట్లు వారికి పట్టాకూడా అందించారనే సమాచారం. భూ కబ్జా దారులు కాలువను పూడ్చి సుమారు 10 ఏకరాల వరకు అక్రమించుకున్నారు. భూ కబ్జాదారులు అధికారం మాది ఎవరు అడ్డు వస్తారు అనే చందనంగా అక్రమించుకున్న భూమి వలన సుమారు సుమారు 9 గ్రామాలకు చెందిన మత్స్యకార కుటుంబాబు సుమారు 12వేల కుంటుంబాలు సముద్రంలో జీవనాదావరమైసన వేట కు వెల్లడానికి బోట్లను సముద్రంలో తీసుకువేళ్ళే పరిస్థితి లేక రోడ్డున పడే పరిస్థితి నెలకొంది.ఈ మేరకు మత్స్యకార కుంటుంబాలు పాలకుల వద్దకు వచ్చి తమ అవేదనను వ్యక్తపరిచినా పాలకులు,భూ కబ్జాదారులకు మద్దతుగా నిలిచారని మత్స్యకారులు తమ అవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను జిల్లా కలెక్టర్‌కు కూడా విన్నవించుకున్నారు.అదికారులకు,పాలకులులకు చెప్పినా భూ కబ్జాదారులు మాత్రం తమకు అడ్డు లేదంటూ తమ కార్యక్రమాలను కొనసాగిస్తూనే అక్రమించుకున్న ప్రదేశంలో నిర్మాణాలు చెపడుతున్నారు. దీని వలన కాలువ నుంచి సముద్రంలో తమబోట్లను తీసుకుని వెటకు వెల్లడానికి వీలు లేకుండా పోయిందని,దాని వలన తమజీవనాదారమైన వేటకు అంతరాయం కల్గుతుందని మత్స్యకారులు అందోళన చెపట్టి. భూకబ్జాదారుడు బుర్ల వెంకటరావు చెపడుతున్న నిర్మాణ పనులను అడ్డుకున్నారు. దీంతో బాపట్ల,చీరాల తీరప్రాంతాలైన దానవాయిపేట తీరం వద్ద శుక్రవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ మేరకు కలెక్టర్ వెంకట మురళీ స్పందించి బాపట్ల మండలం అడవి రెవిన్యూ పంచాయితీలోని సర్వే నెంబర్ 499'1,2లోని 3.50 ఎకరాల వివాదస్పద భూమిలోకి ఎవరు ప్రవేశించరాదని హెచ్చరికలు జారీ చేశారు.అనంతరం ఆ భూమిపై బిఎన్ఎస్ 163 యాక్ట్ అలము చేశారు.చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు.తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు వివాదస్పద భూములోకి వ్యక్తుల ప్రవేశం నిషేదం అన్నారు. దీనిపై విచారన అధికారులుగా బాపట్ల,చీరాల ఆర్‌డివోలను నియమించారు.వివాదస్పద భూమిపై విచారణ జరిపి తక్షణమే నివేదిక ఇవ్వాలని విచారణ అధికారులను అదేశించారు.ఈ మేరకు తీర ప్రాంతంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకండా జిల్లా ఎస్పీ అదేశాల మేరకు 144 సెక్షన్‌ను అమలులోకి తెచ్చారు.

## నారా భువనేశ్వరీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరిలో మెగా వైద్యశిబిరం

మంగళగిరి,జూన్ 20,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని లక్ష్మీ ఆరుష్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మెడ్ స్టార్ హాస్పటల్స్ వైద్యుల సహకారంతో మంగళగిరి పట్టణం పాతబస్టాండ్ సెంటర్ సమీపంలోని వైష్ణవి కళ్యాణ మండపంలో శుక్రవారం పెద్దఎత్తున ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు.తొలుత ఎన్టీఆర్



విగ్రహానికి నివాళులర్పించి కార్యక్రమా న్ని టిడిపి నాయకులు సంస్థ నిర్వాహకులతో కలసి ప్రారంభించారు. అభిమాను లు,కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేక్‌ను నాయకులందరూ కలసి కట్‌చేసి నారా భువనేశ్వరీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తెదేపా అధ్వర్యంలో నియోజకవర్గంలో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు 780మందికి వైద్యసేవలు అందించారు.శిబిరంలో ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టు డాక్టర్ బి.శ్రీహరి,కండరాల వైద్య నిపుణులు డాక్టర్ బి.హేమేశ్వరరావు,పల్మానాలజిస్ట్ డాక్టర్ టి.సందీప్,జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ సి.హేచ్ ప్రశాంత్,చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ ఎం.నీలిమ,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ గౌతమ్‌కృష్ణ,రెడియాలజీ వైద్య నిపుణులు డాక్టర్ బి.రాకేష్ వైద్యసేవలు అందించారు.రోగులకు అవసరమైన టూడీ ఎకో,ఈసీజీ,కంటి పరీక్షలతోపాటు ఇతర వైద్య పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేవారు.ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా లక్ష్మీ ఆరుష్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్,మెడ్‌స్టార్ హాస్పటల్స్ వైద్యులు చూపుతున్నా ఔదార్యం మరువలేనిదన్నారు.కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారధి,మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్,మంగళగిరి రూరల్ పార్టీ అధ్యక్షులు పల్లబోతులు శ్రీనివాసరావు,దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత,తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు దాసరి కృష్ణ,పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు,మంగళగిరి మండల ప్రధానే కార్యదర్శి మల్లవరపు వెంకట్,తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి దారా దాసు,పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి పినపాటి జీవన్,చిలువూరు ఎంపిటీసీ చిలువూరు మరియ రోజమ్మ,వాకా మాధవరావు,గాదే పిచ్చిరెడ్డి,జొన్నాదుల బాలకృష్ణ,మర్రి ఏసుబాబు,షేక్ ఆరీఫ్,బైరుబోయిన శ్రీనివాసరావు,చావలి ఉల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కోసం నారా భువనేశ్వరీ కృషి అభినందనీయం

మంగళగిరి,జూన్ 20,ప్రభాతవార్త : మహిళా సాధికారత కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ చేస్తున్న కృషి అభినందనీయమని ఏపిఎంఎస్ఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కొనియాడారు.శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన నారా భువనేశ్వరీ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ రాక్షస



పాలనలో జరిగిన క్రూర దాడుల సమయంలో సీఎం చంద్రబాబు, రాష్ట్ర ప్రజలకు భువనేశ్వరీ అండగా నిలిచారన్నారు.అభివృద్ధి మార్గంలో భువనేశ్వరీ ఇంకా గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బిసి సామాజిక వర్గానికి చెందిన పలువురు మహిళలు ఏపిఎంఎస్ఐడిసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును కలిశారు.రాష్ట్ర ఐటి,విద్యాశాఖల మంత్రి,మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ బిసి సామాజిక వర్గానికి ఎల్లప్పుడూ అండగా ఉంటారని,ఎలాంటి సమస్య వచ్చినా లోకేష్ దృష్టికీ తీసుకెళ్ళేందుకు తాను తోడుగా ఉంటానన్నారు.

## వరదలు వచ్చినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

విజయవాడ కార్పొరేషన్,జూన్ 20,ప్రభాతవార్త: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా ఆదేశాల మేరకు ఇంఛార్జి కమీషనర్ చంద్రశేఖర్ అధ్వర్యంలో శుక్రవారం ఊర్మిళానగర్,పాత రాజరాజేశ్వరీపేట,జోజినగర్,పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం,వరదలు వచ్చిన సమయాల్లో ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాలు కురిసినపుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని అనే అంశంపై మైకుల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల వద్దకు వెళ్ళి భారీ వర్షాలు కురిసినపుడు వరదలు వచ్చినపుడు వారికి దగ్గరలో ఉన్న పునరావాస కేంద్రాల గురించి తెలిపారు. వర్షం తీవ్రత ఎక్కువైనా,వరదలు వచ్చినా వెంటనే ఆ ప్రాంతాలల్లో నివసిస్తున్న ప్రజలు వారి తోటి వారికి పునరావాసకేంద్రాల గురించి తెలియపర్చి వారిని కూడ అక్కడకు తరలించాలని తెలిపారు. విపత్తు సమయంలో ప్రజలకు సహాయపడటానికి వచ్చే సచివాలయం సిబ్బందికి సహకరించాలని తెలిపారు.ఇంజనీరింగ్,ప్రజారోగ్యం,పట్టణ ప్రణాళిక సిబ్బంది సమన్వయంతో జరిగిన ఈ మోక్ డ్రిల్‌లో భారీ వర్షాలు కురిసినప్పుడు ఎక్కువగా నీరు నిల్వ ఉండే ప్రదేశాలు,అక్కడ ఇంజనీరింగ్,ప్రజారోగ్య సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలు,చేపట్టాల్సిన పనులు మాక్‌డ్రిల్ రూపంలో ప్రదర్శించారు. కేవలం మోక్ డ్రిల్ లోనే కాకుండా ప్రజలను చైతన్యపరిచేందుకు మైకుల ద్వారా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు వర్షాకాలం మొత్తం భారీ వర్షాలు,వరదలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలపై చైతన్య పరిచారు విఎంసి సిబ్బంది. ప్రతి సచివాలయంలో సచివాలయ సిబ్బంది వీటిని సూచించే డిస్ప్లే బ్యానర్లు పెట్టి ప్రజలకు అవగాహన కల్పించారు.ఒకవైపు అవగాహన కల్పించడమే కాకుండా మరోవైపు శాశ్వత పరిష్కారంకోసం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ,శానిటరీ సూపర్‌వైజర్ సోమ్రాజు,ఇంజనీరింగ్,టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరువూరు ఎఎంసి చైర్మన్ ప్రమాణ స్వీకారం 23న రద్దు.. 26 ఖరారు.. గంపలగూడెం టిడిపి అధ్యక్షుడు రేగళ్ల వెల్లడి

ఎ కొండూరు, జూన్ 20, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎఎంసి చైర్మన్ పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఈ నెల 23కు బదులు 26వ తేదీకి మార్చినట్లు గంపలగూడెం టిడిపి మండల ప్రెసిడెంట్ రేగళ్ల వీరారెడ్డి గురువారం ప్రభాతవార్తకు తెలిపారు. ముందుకు



ప్రకటించిన 23వ తేదీన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ తొలి వార్షిక సభ కారణంగా 26వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిర్వహించడానికి నిర్ణయించినట్లు వీరారెడ్డి తెలిపారు. రేగళ్ల వీరారెడ్డి సతీమణి రేగళ్ల లక్ష్మి అనితను ప్రభుత్వం నామినేటెడ్ పదవుల పందారంలో ఓఇ మహిళకు కేటాయించడంతో పార్టీలో ఉన్న ఎంతో ఆశావహులకు నిరాశే మిగిలింది. గంపలగూడెం మండల టిడిపి అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి సతీమణి లక్ష్మి అనితకు కేటాయించడం పట్ల తిరువూరు నియోజకవర్గంలో వర్గ వైషమ్యాలు ఒక్కసారిగా సమసిపోవడంతో నియోజకవర్గ ప్రజలు తెదేపా హై కమాండ్ నిర్ణయాన్ని హర్షిస్తున్నారు.

## కిడ్నీ ప్రభావిత మండలానికి జూన్ నెలాఖరుకు కృష్ణాజలాల సరఫరా ప్రశ్నార్ధకమే

ఎ కొండూరు, జూన్ 20, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలానికి జలజీవన్ మిషన్ కింద గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న కృష్ణావాటర్ పైప్‌లైన్ ఇంటింటి కుళాయి పనులు గుత్తేదార్ వేగవంతం చేయకుండా నిర్లక్ష్యంగా పనులు నిర్వహించడంతో మార్చి నెలలో సరఫరా కావలసిన కృష్ణా జలాలను, జూన్ నెలఖారు అని చెప్పిన ప్రతినిధులు అధికారులు గుత్తేదారుడికి వత్తాసు పలుకుతుండడంతో ఈ కృష్ణాజలాలు ఈ నెలాఖరుకు సరఫరా ప్రశ్నార్ధకమేనని కిడ్నీ ప్రభావిత తండా గ్రామాల బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రాపురంలోని లక్ష్మీపురం వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదార్ నాసిరకం పనులు నిర్వహిస్తున్నాడని ప్రజలు బాధితులు ఆరోపించారు. ప్రజాప్రతినిధులు అధికారులు గుత్తేదారుకు వత్తాసు పలక్కుండా నాణ్యతా ప్రమాణాలతో వెంటనే సకాలంలో పనులు పూర్తి చేసి ఈ మండలంలో రూ.50కోట్ల నిధులతో జరుగుతున్న కృష్ణావాటర్, ఇంటింటి కుళాయి పథకం పనులు వెంటనే పూర్తి చేసి కృష్ణాజలాలు అందించి ఆదుకోవాలని మండలంలోని కిడ్నీ ప్రభావిత గిరిజన లంబాడ తండా సుగాలీలు, ఎస్సీ బిసి మైనార్టీ ఏరియాల బాధితులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 10రోజుల్లో జాతీయ రహదారి విస్తరణ పెండింగ్ పనులు పూర్తి చేయకపోతే దిగ్బంధనం చేస్తాం..

ఎ కొండూరు, జూన్ 20, ప్రభాతవార్త :ఇబ్రహీంపట్నం మైలవరం ఎ కొండూరు తిరువూరు మీదుగా జగదల్‌పూర్ వెళ్లే జాతీయ రహదారి-30పై గత దశాబ్దకాలంలో పెండింగ్‌లో ఉన్న రహదారి విస్తరణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజల ప్రయాణీకుల ద్విచక్రవాహన చోదకుల కష్టాలను వెంటనే తొలగించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు మహిళ సంఘం వ్యవసాయ కార్మిక సంఘం



రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఉదయం రామచంద్రాపురం వద్ద జాతీయ రహదారిపై నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ జాతీయ రహదారి విస్తరణ పెండింగ్ పనులు గత వైసిపి ప్రస్తుత కూటమి ప్రభుత్వాల్లో రోడ్డు విస్తరణ పనులు ఏ మాత్రం జరగలేదని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు ఎన్‌హెచ్-30 అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని గత 10ఏళ్లగా ఈ రహదారి విస్తరణ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వంటావార్పు, రాస్తారోకోలు, నిరసనలు, ధర్నాలు అప్పట్లో నిర్వహించామని అయినా ప్రభుత్వాలు స్పందించకపోవడంతో ఈ రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహన చోదకులు ఈ ప్రాంత ప్రజలు రాత్రింబవళ్ళ తిరిగే వాహనాల వల్ల పక్కన ఉన్న గృహాల్లో దుమ్ము ధూళి వల్ల కలుషితం పెరిగి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని వాహనచోదకులు ప్రాణాలతో గత 10ఏళ్లగా నరకయాతన పడుతున్నారని అమ్మిరెడ్డి విమర్శించారు. ఈ రహదారి విస్తరణ పనులు 10రోజుల్లో పూర్తి చేయకపోతే తిరిగి రహదారిపై వంట వార్పు కార్యక్రమాన్ని చేపట్టి రహదారిని దిగ్బంధం చేస్తామని వీరు అల్టిమేటం జారీ చేశారు. అలాగే మైలవరం మండలం బావన ఎన్‌హెచ్-30 అధికారులు టోల్‌ఫీ పేరుతో లక్షలాది రూపాయలు అక్రమంగా వసూల ఓ చేయడం దారుణమని ఈ రహదారి-30 విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలని లేని పక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎండగడతామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అమ్మిరెడ్డి, ఆనందరావు, వెంకటేశ్వరరావు, ఎస్ రామకృష్ణారెడ్డి ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ వీఆర్వోలకు సత్కారం

ఎ కొండూరు, జూన్ 20, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం తహశీల్దార్ కె.లక్ష్మి డిప్యూటీ తహశీల్దార్ య.రాజకుమార్ ఆరీవ దివ్య ప్రసాద్ పాల్గొని రెవిన్యూ దేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రెవిన్యూ వ్యవస్థ ప్రజలు, రైతుల సమస్యల పరిష్కారం కొరకు అలాగే గ్రామాల్లో భూసమస్యల పరిష్కారం ఇంకా ఎన్నో సంస్కరణలతో ఈ రెవిన్యూ వ్యవస్థ ఏర్పాటు జరిగిందని ఈ వ్యవస్థ వల్ల ప్రజలకు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తహశీల్దార్ కె.లక్ష్మి తెలిపారు. మండలంలో రిటైర్ అయిన వీఆర్వో చన్నీళ్ల వెంకటేశ్వరరావు, నస్యర్ల వెంకటేశ్వరరావులకు వీరు శాలువాతో సత్కరించి వీరు సేవలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో వీఆర్వోలు నాగులమీరా ఎన్ మధుబాబు, లక్ష్మయ్య, రవికుమార్ గోపాల్, వెంకటేశ్వరరావు, రాణి, పాండుబాబు, వెంకట నర్సయ్య, వెంకటేశ్వరరావు, వీఆర్ఏలు, సర్వేయర్లు, చౌకధరల డిపోల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త సేకరించే విధానం పర్యవేక్షణ చేసిన మున్సిపల్ కమిషనర్

తిరువూరు, జూన్ 20, ప్రభాతవార్త : తిరువూరు నగర పంచాయతీ 1వ సచివాలయం పరిధిలోని 1వ వార్డులో కొత్తగూడెం రోడ్డులో తడిచెత్త పొడిచెత్త సేకరించే విధానాన్ని మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించారు.

## బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో లీగల్ లిటరసీ

తిరువూరు, జూన్ 20, ప్రభాతవార్త : తిరువూరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో లీగల్ లిటరసీ కార్యక్రమము జరిగినది. ముఖ్య అతిథిగా తిరువూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సూర్య తేజ పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల వెంకటరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఏపిలో ఈస్ట్‌మ్యాన్ క్లీన్‌ఎనర్జీ సోలార్ ఎనర్జీ

విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త :
ఏపిలో ఆధునిక సోలార్ ఉత్పత్తులను అందిస్తున్నట్లు ఈస్ట్‌మ్యాన్ ఆటో పవర్ లిమిటెడ్ ప్రతినిధులు తెలిపారు. మన్నికైన నిలకడైన శక్తికి పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలోపెట్టుకుని ఇప్పుడు తాము గ్రిడ్‌టై ఇన్వర్టర్స్, హైబ్రిడ్ ఇన్వర్టర్స్, ఆఫ్‌గ్రిడ్ ఇన్వర్టర్స్, లీడ్ యాసిడ్, లిథియం బ్యాటరీలు, సోలార్ ప్యానెల్స్‌ను అందిస్తున్నామన్నారు.

## కాలిఫోర్నియా బాదంతో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త :జూన్ 21న అంతర్జాతీయ యోగా దినాన్ని కాలిఫోర్నియా బాదంతో జరుపుకుని శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును పొందాలని సంస్థ నిర్వాహకులు తెలిపారు. బాదం 15 రకాలకనుకూలమైన పోషకాలనిస్తుందని డా మార్క్ కెర్న్ ఐజీవలి అధ్యయనం పేర్కొందన్నారు. బాదం తినడంద్వారా వ్యాయామం ముందు ప్రభావవంతమైన విరు ఆహారంగా పేర్కొన్నారు.

## విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు -కమీషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు తూర్పు, జూన్ 20 (ప్రభాతవార్త) : నగరపాలక సంస్థ తూర్పు సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ మహబూబ్ సుభానిని కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యం, ప్రజా ఫిర్యాదుల మేరకు తమ మాతృశాఖకు సరెండర్ చేస్తున్నామని శుక్రవారం నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సర్వేయర్ షేక్ మహబూబ్ సుభానికి కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంపై గతంలో పలుమార్లు హెచ్చరించినా పనితీరు మెరుగు పరుచుకోలేదన్నారు. సర్వే కోసం అర్జీలు అందించిన ప్రజల నుండి సర్వే సర్టిఫికెట్ల జారీలో కూడా అధికంగా ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. సుభానిని తమ మాతృశాఖకు తక్షణం సరెండర్ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నగరపాలక సంస్థలో కొరత ఉన్నందున డైరెక్టర్ సర్వే, సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఆంధ్రప్రదేశ్ వారికి జిఎంసికి అదనంగా సర్వేయర్లను కేటాయించాలని లేఖను పంపామన్నారు. దీర్ఘకాలంగా సర్వేయర్ల అసిస్టెంట్లులుగా ఉన్న అప్కాస్ సిబ్బందిని పూర్తి స్థాయిలో తొలగించి వారి స్థానంలో సీనియార్టీ క్రమంలోని పర్మినెంట్ ఛైన్మెన్లను అసిస్టెంట్లుగా విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని సిటీ ప్లానర్‌ని ఆదేశించారు. అలాగే పరిపాలన అవసరాల రీత్యా గుంటూరు 2 సర్వేయర్ లక్ష్మీనారాయణకు తూర్పు సర్వేయర్ విధులు అదనంగా కేటాయించామని తెలిపారు.

## హింసను ప్రేరేమిస్తున్న ప్రజలపై సంతృప్తి

గుంటూరు తూర్పు, జూన్ 20 (ప్రభాతవార్త) : వైసీపీ ప్రభుత్వం వస్తే రప్పా రప్పా నరుకుతామని వైసిపి కార్యకర్త ప్లెక్సీల ప్రదర్శనను జగన్మోహనరెడ్డి సమర్థిస్తున్నాడంటే రాష్ట్రంలో హింసను కోరుకున్నట్టుగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ వివరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైఖరి చూస్తుంటే రాష్ట్రంలో అలజడులు సృష్టించి ఆనందం పొందే విధంగా ఉన్నాడని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి పాలన బాగుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్న తరుణంలో జగన్మోహనరెడ్డి గుండాలను రౌడీలను కబ్జాదారులను ప్రోత్సహిస్తున్నట్లుగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ అసహనంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు విజయ వంతంగా అమలవుతుంటే జగన్ తట్టుకోలేకపోతున్నారన్నారు. ఆయన చేసే పర్యటనలు అన్ని రాజకీయ విధానాలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఆయన రాష్ట్రంలో రౌడీయిజాన్ని పెంచి పోషించే విధంగా ప్రవర్తిస్తున్నాడన్నారు. ఆయన తన విధానాలను మార్చుకోకుంటే 24లో వచ్చిన తీర్పే 29లో కూడా వస్తుందని జోష్యం చెప్పారు. ఇకనైనా తన పద్ధతిని మార్చుకోవాలని సూచించారు.

# రైల్వేస్వేషా ఈ విధి స్థిరపడ్డారు.

గుంటూరు తూర్పు, జూన్ 20 (ప్రభాతవార్త) : జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు ఛైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా పరిశీలించారు. జిల్లా పరిషత్తు కార్యాలయం నిర్మించి 60సంవత్సరాలు అయ్యింది. దీంతో కార్యాలయంలో చాలా చోట్ల స్లాబులు పెచ్చులు ఊడి పగుళ్ళు ఇచ్చి సిబ్బందికి ఇబ్బందికరంగా మారడంతో మరమ్మత్తుల నిమిత్తం రూ.30లక్షలు కేటాయించారు. దీంతో కార్యాలయంలోని కారిడార్ స్లాబ్, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టారు. ఛైర్మన్ క్రిస్టినా వీటిని పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గతంలో పలు సందర్భాల్లో పెచ్చులూడి పడిన సంఘటనలు ఉండటంతో వెంటనే మరమ్మత్తులు చేయటానికి ఆమె ఆదేశాలు జారీ చేశారు. జరుగుతున్న పనుల పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జడ్పీ నిధులతో చేపట్టిన పనులు వివరాలు తెలియజేయాలి

గుంటూరు తూర్పు, జూన్ 20 (ప్రభాతవార్త) : జిల్లా పరిషత్తు నిధులతో చేపట్టిన పనుల పురోగతిని ఎప్పకటిప్పుడు అధికారులు తెలియజేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా సూచించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయితీరాజ్, ఇంజనీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్య పాల్గొని మాట్లాడారు. సమావేశానికి జిల్లా పరిషత్తు సీఈవో జ్యోతి బస్సు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాఉడతూ జరుగుత్ను పనుల వివరాలను ప్రతి నెల మొదటి వారంలో జిల్లా పరిషత్ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. రద్దు పరిచిన, చేపట్టడానికి వీలులేని పనులు వివరాలను కూడా జిల్లా పరిషత్‌లోని సంబంధిత శాఖకు తెలియజేయాలని చెప్పారు. జడ్పీ నిధులతో చేపట్టిన పనుల వివరాలను ఎంబుక్, బిల్లులను సంబంధిత అధికారులు భద్రపరచాలని, సకాలంలో పనులకు సంబంధించిన డిపాజిట్లు చెల్లించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్, ఇంజనీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

## అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

గుంటూరు తూర్పు, జూన్ 20 (ప్రభాతవార్త) : భారతి విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 18వ అఖిలభారత మహాసభలు కేరళ కోజికోడ్ జిల్లాలో ఈనెల 27నుంచి 30వరకు జరుగుతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్ పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు గుంటూరు జిల్లాలో అన్ని మండలాలు, కాలేజీలో ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ఈ మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని, ఈ విద్యా విధానంలో విద్యను కాషాయకరణ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బిజెపి చేస్తుందని, విద్యార్థులకు ఎంతో నష్టపరిచే విధంగా ఉందన్నారు. దీని ప్రత్యామ్నాయని ఆలోచించి నూతన ప్రణాళికను రూపొందించాలన్నారు. 1970లో విద్యార్థులందరూ సమస్యలు తీరక ఇబ్బందులు పడుతున్నపుడు దేశ వ్యాప్తంగా విద్యార్థులందరూ కలసి కేరళలో మహాసభను ఏర్పాటు చేసుకొని విద్యార్థుల కంటూ ఒక సంఘం కావాలని ఆ సంఘం విద్యార్థుల సమస్యలు తీర్చే విధంగా ఉండాలన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చే విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో విద్యా రంగం ఎలా ఉండాలి, విద్యార్థుల సమస్యల మీద ఎలా పని చేయాలి అనే అంశాల మీద మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్ హిందూ కాలేజీలో జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ మహిళా కళాశాల దగ్గర ఎస్ఎఫ్ఐ ఉమెన్స్ కాలేజీ కార్యదర్శి సౌమ్య జెండా ఆవిష్కరించగా, ఏసీ కాలేజీ దగ్గర ఏసీ కాలేజ్ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి షేక్ సుభాని జెండాను, ప్రైవేటు కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ గుంటూరు నగర ఉపాధ్యక్షులు షంషీర్ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు జాన్, నగర సహాయ కార్యదర్శి రాజ్, నగర్ కమిటీ సభ్యులు ఇర్ఫాన్, నాగ ప్రవీణ్, సుభాని, సైదాబీ, తదితర విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ డే వేడుకలు

గుంటూరు తూర్పు, జూన్ 20 (ప్రభాతవార్త) : ప్రజలకు జవాబుదారీ, వేగవంతమైన పారదర్శకమైన పాలన అందించడంలో ప్రముఖ పాత్ర పోషించాలని జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ సూచించారు. శుక్రవారం గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో రెవెన్యూ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ భార్గవ్‌తేజ మాట్లాడుతూ రెఎవన్యూ శాఖ ఔన్నత్యాన్ని ఇనుమడింపజేసేలా అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఉద్యోగి ఇంటికి వెళ్ళేటప్పుడు కనీసం ఇక్కరికైనా మంచి చేశామనే భావన కలగాలంటే అది రెవెన్యూ ఉద్యోగికి మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ దేను పండుగలా జరుపుకోవడానికి అనుమతిచ్చిన ప్రభుత్వానికి తొలుత ధన్యవాదాలు తెలిపారు. రెవెన్యూ డే నిర్వహించడానికి హర్నిశలో కృషి చేసిన ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రజల జీవనాడి అని పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి మజిలీలోనూ ప్రజలకు రెవెన్యూతో ప్రయాణం ఉంటుందని తెలిపారు. రెవెన్యూ శాఖ ఏర్పడినప్పటి నుండి ప్రజలతో మమేకమైన ఏకైక శాఖ తమదేనని చెప్పడానికి గర్వపడుతున్నామని చెప్పారు. రెవెన్యూ ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా తాము ముందుండి నిలబడతామని స్పష్టం చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ సజావుగా నిర్వహించాలన్నా, ప్రోటోకాల్ బాధ్యతలు చూడాలన్నా అది రెవెన్యూ శాఖకే సాధ్యమని చెప్పారు. సత్వర సేవలు పొందిన రైతు చిరునవ్వులతో రెవెన్యూ కార్యాలయం నుంచి ఇంటికి వెళుతున్నపుడు ఆ కర్షకుని కళ్ళలో కనిపించే ఆనందమే సేవకు నిదర్శనమని తెలిపారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా మాట్లాడుతూ రెవెన్యూ డే సందర్భంగా ఉద్యోగులదరికీ శుభాకాంక్షలు తెలిపారు. డిఆర్ఓ ఖాజావలి మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను చర్చించుకోవడానికి ఇది ఒక గొప్ప వేదికని, రెవెన్యూ నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ కే.శ్రీనివాస్, ఏపీఎస్ డీఎంఏ పీడి ఏ.లక్ష్మీకుమారి, ఏపీ వీఆర్వోస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.అనుపమ, ఏపీ జిల్లా వీఆర్వోల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ అయూబ్, తహశీల్దార్లు, వీఆర్వో, విఆర్ఏలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డీ పడకుండా పన్ను చెల్లించడానికి ఈ నెల 30 ఆఖరు తేది

విజయవాడ కార్పొరేషన్,జూన్ 20,ప్రభాతవార్త: విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లించే వివిధ పన్నులు వడ్డీ పడకుండా చెల్లించడానికి ఆఖరు తేదీ ఈ నెల 30 అని డిప్యూటీ కమీషనర్ రెవిన్యూ జి.సృజన శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగర ప్రజలు తమకు వర్తించే వివిధ పన్నులైన ఆస్థిపన్ను,ఖాళీ స్థలాల పన్ను,డ్రైనేజీ పన్ను,నీటి పన్ను సకాలంలో చెల్లించాల్సిందిగా కోరారు. పన్నులు చెల్లించని యెడల జులై 1,2025 నుండి వడ్డీ పడుతుందని తెలిపారు. కావున నగర ప్రజలంతా వడ్డీ పడకుండా సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని ఆమె కోరారు.

## గురుకులంలో 5 ఫస్ట్ ఇంటర్‌లో చేరే విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు స్వీకరణ

ఎ కొండూరు, జూన్ 20, ప్రభాతవార్త : ఎపి స్టేట్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న డా॥బిఆర్ అంబేద్కర్ బాలుర గురుకులం ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెంలో 2025-26లో విద్యా సంవత్సరానికి 5వ తరగతి మరియు ఇంటర్ ఫస్ట్ ఇయర్ / ఎంపిసి బైపిసిలో చేరటానికి స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని తిరువూరు, పామర్రు, రుద్రవరం, కృష్ణారావుపాలెం, గురుకులాల్లో చేరదలచిన ఆశక్తి గల విద్యార్థులు ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం, ఎన్‌టిఆర్ జిల్లాలో 5వ తరగతికి ఈ నెల 23న సోమవారం ఇంటర్ ఫస్ట్ ఇయర్ 27న స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## అంకితభావంతో పనిచేయండి...ప్రజల్లో మంచి గుర్తింపు పొందండి -విశ్రాంత డిప్యూటి కలెక్టర్ ఏసురత్నం

కొల్లిపర,జూన్ 20 ప్రభాతవార్త: ప్రతి రెవిన్యూ ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు పొందుతారని విశ్రాంత డిప్యూటి కలెక్టర్ ఏసురత్నం అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర తహశీల్ధార్ కార్యాలయం ఆవరణ వద్ద రెవిన్యూ దినోత్సవాన్ని తహశీల్ధార్ సిద్దార్ధ ఆద్వర్యంలో




ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవిన్యూశాఖ స్పందించి సమస్యను పరిష్కరించేందుకు సిద్దంగా ఉంటుందన్నారు.విశ్రాంత తహశీల్ధార్ ఆరిమండ కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రతి రెవిన్యూ ఉద్యోగి ఓర్పు..సహనంతో పనిచేయాలన్నారు.దేశంలో ఎన్నికలు నిర్వహించాలంటే రెవిన్యూశాఖ కీలకపాత్ర పోషిస్తుందన్నారు.తహశీల్ధార్ గుమ్మడి సిద్దార్ధ మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలోనే రెవిన్యూ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రెవిన్యూ శాఖల సేవలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు రెవిన్యూ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టినట్లు చెప్పారు.అనంతరం తహశీల్ధార్ గుమ్మడి సిద్దార్ధ,ఎంపీడీవో విజయలక్ష్మి,రెవిన్యూ అధికారులు విశ్రాంత డిప్యూటి కలెక్టర్ ఏసురత్నంను,విశ్రాంత తహశీల్ధార్ కోటిరెడ్డిని ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో డిప్యూటి తహశీల్ధార్ రాజేష్,ఎఎస్ఓ మనోహర్‌రెడ్డి,ఆర్ఐ వంశీకృష్ణ,రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెబ్‌కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు పారదర్శకంగా జరిపించాలి



కొల్లిపర,జూన్ 20 ప్రభాతవార్త: వెబ్‌కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు పారదర్శకంగా జరిపించాలని యూనైటెడ్ ప్రొగ్రెస్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అద్యక్షుడు సతీష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో సొంత మండలంలోనే పనిచేసే విధంగా వెసులుబాటు కల్పించాలని సచివాలయ ఉద్యోగులు ఎంపీడీవో విజయలక్ష్మికి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ అంతర్‌జిల్లాల బదిలీలు అమలు చేయాలని తెలిపారు.జాబ్‌కార్డులు పక్కాగా అమలు చేయాలన్నారు.సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు సొంత మండలంలోనే పనిచేసే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలనర్నారు.కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు కె.అంబేత్కర్,ఈ.పణి,మధుసూధనరెడ్డి,కె.సృతి,జె.పూజిత,హెబీనా,రాజేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి దాతలు సహకరించటం అభినందనీయం

కొల్లిపర,జూన్ 20 ప్రభాతవార్త: విద్యార్ధుల విద్యాభివృద్ధికి దాతలు సహకరించటం అభినందనీయమని ప్రదానోపాధ్యాయుడు ఏడుకొండలు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని దంతలూరు మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో విద్యుత్ ఈఈ జ్యోతుల అనిల్‌కుమార్ అందజేసిన నోట్ పుస్తకాలు,పలకలను ప్రదానోపాధ్యాయుడు ఏడుకొండలు,ఉపాధ్యాయులు చింతయ్య



విద్యార్ధులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యనందిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు,విద్యార్ధుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దోనేపూడి గ్రామంలో రైతు సదస్సు

కొల్లూరు,జూన్ 20 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని దోనేపూడి గ్రామంలో శుక్రవారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లూరు మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు మాట్లాడుతూ కొల్లూరు మండల పరిధిలోని దోనేపూడి గ్రామంలో రైతు సదస్సు నిర్వహించి రైతులకు వరి పంటలో వెద పద్దతిపై రైతులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా వరి పంటపై రైతులకు పలు సూచించిన సలహాలు ఇచ్చారు. విత్తనాలు వేసిన తర్వాత 20 లేదా 40రోజుల తర్వాత కలుపు మొక్కలను తొలగించడం వల్ల ప్రభావంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు

కొల్లూరు,జూన్ 20 (ప్రభాతవార్త) : మండల కేంద్రమైన కొల్లూరులోని మండల పరిషత్ కార్యాలయం హాల్లో శుక్రవారం కొల్లూరు మండల తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జనరల్ సెక్రటరీ, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ వారైనా దివంగత తోట సుధాకర్ ప్రసాద్‌కి ఘన నివాళులర్పించారు. అనంతరం తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు.



అలాగే ప్రతిభ కనబరిచిన మరి కొంత మందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు, జేఏ తేజ, మండల రెవెన్యూ శాఖ, విఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

గుంటూరు క్రైమ్,జూన్ 20,ప్రభాతవార్త : శంకర్ విలాస్ ఫ్లైఓవర్ నిర్మాణ నేపధ్యంలో జూన్ 23 సోమవారం నుండి నగరంలో పలు ట్రాఫిక్ మళ్ళింపులు అమల్లోకి రానున్నాయి.

--ట్రాఫిక్ డైవర్షన్ వివరాలు :

1.అమరావతి రోడ్డు - రమేష్ హాస్పటల్ కూడలి వైపు వెళ్ళే హెవీ వెహికల్స్ - చిల్లిస్ పాయింట్ - ఇన్నర్ రింగ్‌రోడ్డు ద్వారా ప్రయాణించాలి

2.--రమేష్ హాస్పటల్ కూడలి - లాడ్జి సెంటర్ వెళ్ళే హెవీ వెహికల్స్- రమేష్ హాస్పటల్ - కంకరగుంట ఫ్లైఓవర్ మార్గం వినియోగించాలి.

3.లాడ్జి సెంటర్ - రమేష్ హాస్పటల్ సెంటర్ వైపు కార్లు,ఆటోలు,టూ వీలర్లు, : అరండల్‌పేట - పొట్టి శ్రీరాములు నగర్ - డొంకరోడ్డు- మూడు వంతెనలు లేదా బ్రాడీపేట - కంకరగుంట ఫ్లైఓవర్ ద్వారా ప్రయాణించవచ్చు



4.కోబాల్ట్‌పేట,కృష్ణనగర్,చంద్రమౌళినగర్,బృందావన్ గార్డెన్స్,లక్ష్మీపురం పరిసర ప్రాంతాల నుండి మార్కెట్ వైపుకు వచ్చే కార్లు,ఆటోలు, టూ వీలర్లు. : పట్టాభిపురం పోలీస్టేషన్ రోడ్డు లేదా బ్రాడీపేట 18వ లైన్ ద్వారా - కంకరగుంట అండర్‌పాస్- కలెక్టర్ ఆఫీస్ రోడ్డు - రమేష్ హాస్పటల్ మీదుగా ప్రయాణించాలి

5.రమేష్ హాస్పటల్ సెంటర్ - లాడ్జి సెంటర్ వచ్చు కార్లు,ఆటోలు,టూ వీలర్లు,: శంకర్ విలాస్ ఫ్లైఓవర్ పై ప్రయాణించవచ్చు.

6.పట్టాభిపురం - గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వెళ్ళే వారు = కంకరగుంట ఫ్లైఓవర్ - మెడికల్ కాలేజీ - శంకరవిలాస్ అండర్‌పాస్ మార్గంలోవెళ్ళాలి

7.మూడు వంతెనలు - గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వెళ్ళేవారు : నాజ్ సెంటర్ - పల్లవి థియేటర్ మార్గాన్ని అనుసరించాలి

8.గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి - రమేష్ హాస్పటల్ సెంటర్ : పల్లవి థియేటర్ - నాజ్ సెంటర్ -ఉమెన్స్ కాలేజీ రోడ్డు మార్గం వినియోగించాలి

9.గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి - బస్టాండ్ : పల్లవి థియేటర్ - నాజ్ సెంటర్ - భగత్‌సింగ్ విగ్రహం మార్గంలో వెళ్ళాలి

10.బస్టాండ్ - గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి
భగత్‌సింగ్ విగ్రహం - నాజ్ సెంటర్ - పల్లవి థియేటర్ మార్గంలో వెళ్ళాలి

11.లాడ్జిసెంటర్ - మార్కెట్ సెంటర్ హెవీ వెహికల్స్
చిల్లిస్ - ఇన్నర్ రింగురోడ్డు-ఆటోనగర్-బస్టాండ్ లేదా కంకరగుంట ఫ్లైఓవర్ మార్గాల్లో ప్రయాణించాలి.వాహనదారులు మరియు ప్రజలు పై మార్గదర్శకాలను అనుసరించి ట్రాఫిక్ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేయడమైంది.

## డా.బిఆర్ అంబేద్కర్ గురుకులంలో మిగుల సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ.. ప్రిన్సిపాల్ సిద్దయ్య

ఎ కొండూరు, జూన్ 20, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాల /కళాశాలలో 6,7,8,9 తరగతుల్లో మిగులు సీట్ల భర్తీకి విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య తెలిపారు. మిగులు సీట్లు కేటగిరీల వారీగా 6వ తరగతిలో బిసి సి కేటగిరికి 9 సీట్లు, బిసి కేటగిరికి 2సీట్లు, ఓసి కేటగిరికి 1సీటు, 7వ తరగతిలో బిసి-సి 3 సీట్లు, బిసికి 1సీటు, ఓసికి 1 సీటు, 8వ తరగతి బిసి-సికి 1సీటు, ఎస్టీలకు 2, బిసి-1సీటు, 9వ తరగతిలో బిసికి 5సీట్లు ఉన్నాయని ప్రిన్సిపాల్ సిద్దయ్య తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 25న బుధవారం ఉదయం 9 గంటలకు స్థానిక కృష్ణారావుపాలెం గురుకుల పాఠశాల / కళాశాలలో జరిగే పరీక్షకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య కోరారు.

## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడను కలిసిన ఎస్ఎస్ఎన్ కళాశాల సిబ్బంది

నరసరావుపేట, జూన్ 20 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును శుక్రవారం ఎస్ఎస్ఎన్ కళాశాల సిబ్బంది ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే



డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ 2006 బ్యాచ్‌కు చెందిన ఉద్యోగులు ఎన్.హరిబాబు, మారేపల్లి వెంకటేశ్వర్లు, షేక్.ఖాశింసైదా, ఎస్.డి.ఆశా, గూడూరు రూబేన్లు 1986 - 1988కి చెందినవారు. అప్పటి ప్రభుత్వం పెన్షన్ అర్హత లేదని తెలపడంతో 2011 నుండి న్యాయ పోరాటం కోర్టులో చేస్తున్నట్లు తెలియజేశారు. హైకోర్టు, సుప్రీం కోర్టులను ఆశ్రయించగా 2024 జూలైలో సుప్రీం కోర్టు నుండి వారికి అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫైల్‌ను పెండింగ్‌లో పెట్టిందన్నారు. అయితే తన దృష్టికి ఈ సమస్య రావడంతో పలుమార్లు ఉద్యోగులను తీసుకెళ్ళి సచివాలయంలో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించామన్నారు. వారి కుటుంబాలకు పెన్షన్ ఎంతో భరోసాను ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## మండలంలో రోడ్డు ప్రమాదం ...ఒకరు మృతి

నరసరావుపేట క్రైం, జూన్ 20 ప్రభాతవార్త : మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగి పొట్లపాడు గ్రామానికి చెందిన పాటిబండ్ల విద్యాసాగర్ కనుమూశారు. మృతుడు విద్యాసాగర్ మేడికొండూరు మండలం నుండి అతని స్నేహితునితో కలిసి వినుకొండ వైపు వెళ్తున్నారు. ఆ సమయంలో గుంటూరు వైపు నుండి వస్తున్న కారు అతి వేగంగా వారి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో విద్యాసాగర్ అక్కడికక్కడే మృతిచెందారు. కాగా అదే వాహనం పై ఉన్న అతని స్నేహితుడు తీవ్ర గాయాలపాలై చికిత్స కొరకు గుంటూరు వైద్యశాలకు తరలించారు. సంఘటనా స్థలాన్ని ఎస్.ఐ. చల్లా కిషోర్ సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

నరసరావుపేట టౌన్, జూన్ 20 ప్రభాతవార్త : పట్టణంలోని వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని నరసరావుపేట డి-1 సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రఫీ శుక్రవారం తెలియజేశారు. శనివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామన్నారు. బరంపేట, ఏనుగులబజారు, కోట సెంటర్, సత్తెనపల్లి రోడ్డులలో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. మెరుగైన విద్యుత్ సౌకర్యం కొరకు నిర్వహించే మరమ్మత్తులకు వినియోగదారులు తమవంతు సహకారం అందించాలన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఏఈ రఫీ సూచించారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన

నరసరావుపేట టౌన్, జూన్ 20 ప్రభాతవార్త : ఏఐటియుసి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద నిర్వహించిన ఆందోళన కార్య క్రమంలో నాయకులు కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, అశోక్‌రెడ్డి, సుబ్బారావు, నరసింహారావు తదితరులు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభించడం మానుకోవాలన్నారు. కార్మికులను బానిసలుగా చేసే విధానానికి స్వస్తి పలకాలన్నారు. పది గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. మహిళలకు పని స్థలాలలో పూర్తి భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, స్కీమ్ కార్మికులకు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## మనిషి ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం

### గురజాల ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, జూన్ 20 ప్రభాతవార్త: మనిషి ఆరోగ్యానికి ఒత్తిడిని తగ్గించేందుకు యోగ ఎంతో అవసరమని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం నిర్వహించనున్న యోగా డే సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ మార్కెట్‌యార్డులో నిర్వహిస్తున్న



యోగా కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ విశాఖపట్నంలో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఐదు లక్షల మందితో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమం వరల్డ్ రికార్డు సాధించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్నారని తెలిపారు. యోగా అనేది దైనందిన జీవనంలో భాగం కావాలన్నారు. యోగా చేయడం వలన మనిషి ఆరోగ్యంతోపాటు ఒత్తిడిని తగ్గించుకోవచ్చని, ఎంతటి కష్టంతో కూడుకున్న పనులైనా సాధిస్తూ ముందుకు వెళ్లవచ్చన్నారు. ఆరోగ్యం మన కొనుక్కునేది కాదని మన రోజువారి కార్యక్రమాలు ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

కారంపూడి, జూన్ 20 ప్రభాతవార్త: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం, శరీర దృఢత్వం, మానసిక ఆనందాన్ని పొందవచ్చని అర్చన సిస్టర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కారంపూడి మండలంలోని స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ప్రాంగణంలో బ్రహ్మకుమారీస్ రాజయోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో యోగాంధ్ర శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైనందిన జీవితంలో మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే యోగాతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ అనిల్‌కుమార్, సిస్టర్ వినోమా, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పిచర్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కారంపూడి, జూన్ 20 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని టీడీపీ నేతలు అన్నారు. శుక్రవారం మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి వంగలూరి పుల్లయ్య, సర్పంచ్ పుష్పలత శివరాం ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు టీడీపీ నేతలు శంకుస్థాపన చేశారు. రూ.40 లక్షలతో కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.10 లక్షలతో ఇసుక వాగు కల్వర్టు, రూ.12 లక్షలతో హిందూ స్మశానవాటిక, రూ.12 లక్షలతో వెంకటేశ్వరస్వామి కల్యాణ మండపం మరమ్మతులు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారంపూడిలో పీఎం సూర్యఘర్‌పై అవగాహన కార్యక్రమం

కారంపూడి, జూన్ 20 ప్రభాతవార్త: కారంపూడి పట్టణంలో పీఎం సూర్యఘర్‌పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యుత్తు అధికారులు సోలార్ ప్లేటేమేమి వివరించారు. ఈ సందర్భంగా అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు. ఏ విధంగా నమోదు చేసుకోవాలి, సబ్సిడీ ఎంత వస్తుంది. ఎంత ఖర్చవుతుంది వంటి వివరాలను వెల్లడించారు. డెమో సోలార్ ప్లేట్స్ చూపించి అవగాహన కల్పించారు. అనంతరం పీఎం సూర్యఘర్‌కు వచ్చిన దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేశారు.

## కారంపూడిలో ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు

కారంపూడి, జూన్ 20 ప్రభాతవార్త: రెవెన్యూ దినోత్సవ వేడుకలు కారంపూడి తహశీల్దారు కార్యాలయంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. స్థానికుల సమస్యలను తహశీల్దారు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సమస్యలపై వెంటనే దృష్టి సారించి, పరిష్కరిస్తామని తెలిపారు. వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తమ దృష్టికి తేవాలని కోరారు. గ్రామాల్లో రీసర్వే ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## యోగాంధ్ర, స్వచ్ఛభారత్ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం


కారంపూడి, జూన్ 20 ప్రభాతవార్త: కారంపూడి మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో నేడు జరగనున్న యోగాంధ్ర, ప్రతి నెలా మూడో శనివారం జరిగే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై సచివాలయ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అన్ని గ్రామాలు కలిపి 110 లొకేషన్స్‌ని గుర్తించి, ఒక్కొక్క ఉద్యోగిని ఇన్‌ఛార్జిగా నియమించామన్నారు. పైన తెలిపిన ప్రాంతాల్లో ఉదయం 6.30 గంటలకు యోగాంధ్ర ప్రారంభించాలని, గ్రామస్తులు, డ్వాక్రా గ్రూపు మహిళలు, ఎన్ఆర్ఈజీఎస్ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ప్రధాని, ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రజలందరికి యోగాను తెలియజేసి, తద్వారా పొందే ఆరోగ్య ప్రయోజనాలను వివరించి, ప్రతిరోజూ పాటించే విధంగా చేయాలన్నారు. మూడో శనివారం సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించాలన్నారు.

## మెప్మా ఆర్పిలకు ఫింగర్ స్కానర్లు అందించిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, జూన్ 20 ప్రభాతవార్త : పట్టణంలోని రఘురాంనగర్‌లో శనివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మెప్మా ఆర్పిలకు గాలక్సీ ల్యాబ్స్ 33 మందికి అందజేశారు. అదే విధంగా 25 మంది ఫింగర్ స్కానర్లను పంపిణీ చేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకుల పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ప్రముఖులకు సత్కారం

సత్తెనపల్లి, జూన్ 20 ప్రభాతవార్త : ఆర్యవైశ్య చలివేంద్రం సంఘం కమిటీలోని నాయకులకు పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆవరణలో ఐదుగురికి శుక్రవారం చిరు సత్కారం చేశారు. కార్యక్రమానికి మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొల్లిపర కాశీవిశ్వనాధం హాజరయ్యారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్ని పదవుల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించారని తెలియజేశారు. ఆర్యవైశ్య చలివేంద్ర సంఘంలో ఉన్న రామ్మోహన్‌రావుకు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీలో, పోతుగంటి రామకోటేశ్వరరావుకు మార్కెటింగ్‌యార్డు డైరెక్టర్‌గా, తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులుగా దివ్వెల శ్రీనివాసరావుకు అవకాశం కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చు వెంకటేశ్వర్లు, పెండ్యాల కాశీమల్లేశ్వరరావు, లక్ష్మయ్య, సత్యనారాయణ, కనమర్లపూడి సుబ్బారావు, బాబు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.....చీఫ్‌విప్ జీ.వీ పిలుపు

వినుకొండ, జూన్20, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ మేరకు విశాఖ భీమిలిలోని తెదేపా కారా ్యలయంలో మంత్రులు, భీమిలి ఎమె ్మల్యే గంటా శ్రీనివాసరావు, ముఖ్య



నేతలతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించి అనంతరం జీ.వీ మాట్లాడారు. యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. వినుకొండ నియోజకవర్గంలో కూడా యోగా దినోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవరంలో యోగాపై అవగాహన ర్యాలీ



నూజెండ్ల, జూన్20, ప్రభాతవార్త: మండలంలోని పెద్దవరం గ్రామంలో యోగాపై అవగాహన ర్యాలీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి, ఆరోగ్యమే మహాభాగ్యం నినాదాలతో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ చిన్న ఆంజనేయులు, హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వినుకొండలో తెదేపా-వైకాపా రాజీ రాజకీయాలు...........

### కాంగ్రెస్ నేత బోయపాటి రామాంజనేయులు

వినుకొండ, జూన్20, ప్రభాతవార్త: భూ ఆక్రమణలపై విచారణ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో పట్టణంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వినుకొండ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి బోయపాటి రామాంజనేయులు దీక్షా శిబిరంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బోయపాటి రామాంజనేయులు మాట్లాడుతూ వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు రూ.15కోట్లు విలువైన సీలింగ్ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని వినుకొండ తెదేపా, వైకాపా రాజీ రాజకీయాలు నడుస్తున్నారని ఆరోపించారు. తక్షణమే పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఎస్‌బిఐ యూనియన్ జనరల్ సెక్రటరీ వై.తారక్‌నాథ్ 21వ వర్ధంతి వేడుకలు

నూజెండ్ల, జూన్20, ప్రభాతవార్త: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ జనరల్ సెక్రటరీ వై.తారక్‌నాథ్ 21వ వర్ధంతి వేడుకలు నూజెండ్ల బ్రాంచ్ స్టాఫ్ తరుపున శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నూజెండ్ల కెజిబివి స్కూల్ నందు విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో నూజెండ్ల బ్రాంచ్ మేనేజర్ ఎస్.ఎల్ శ్రీవత్సవ, ఒంగోలు మేనేజర్ జి.జయరాజు, స్థానిక సెక్రటరీ సిహెచ్ అంకయ్య, ఎన్. సాంబయ్య, ఎం. కృష్ణ, ఆర్. శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు. తొలుత కామ్రేడ్ వై. తారక్‌నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా నూజెండ్ల బ్రాంచ్ మేనేజర్ శ్రీవత్సవ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రతి విద్యార్థిలో అనంతమైన శక్తి దాగి ఉంటుందని దాన్ని అర్థం చేసుకొని సానుకూల దృక్పథంతో ముందుకు కొనసాగినట్లయితే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు, పాఠశాల అభివృద్ధికి తనవంత సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ ఎస్‌వో ఉషారాణి, ఉపాధ్యాయులు, బ్యాంక్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెవిన్యూ డే వేడుకలు...

వినుకొండ, జూన్20, ప్రభాతవార్త: స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు రెవిన్యూ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ తహశీల్దార్లు కాళ్ళ కృష్ణమూర్తి, పూల వెంకటేశ్వర్లు, డి.వి శంకరావు, రిటైర్డ్ రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ సుబ్బారావు, రిటైర్డ్ వీఆర్వోలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల తహశీల్ధార్ ఎస్. సురేష్, డిటి సిహెచ్ మురళీధర్‌రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూమి దస్త్రాలతోనే రెవెన్యూశాఖకు ప్రత్యేక గుర్తింపు

బాపట్ల, జూన్20, ప్రభాతవార్త: భూమి దస్త్రాలతోనే రెవెన్యూశాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన రెవెన్యూ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అవార్డులు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానం పెంచుకుంటేనే రెవిన్యూశాఖ ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించగలమన్నారు. ప్రభుత్వ శాఖలన్నింటికీ మాతృ శాఖగా రెవెన్యూ శాఖ నిలుస్తోందన్నారు. ప్రత్యేక గుర్తింపు ఉన్న రెవెన్యూ శాఖ పుట్టినరోజును ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవడానికి అనుమతులు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. 240 సంవత్సరాల క్రితం రెవిన్యూ బోర్డు ఏర్పాటు కాగా, ఆ రోజునే రెవిన్యూ డే గా పాటిస్తున్నట్లు తెలిపారు. ఆర్ ఎస్ ఆర్ మొదలైన నాటినుండి రెవెన్యూకు ప్రత్యేక హోదా ఉందన్నారు. రెవిన్యూలో భూమి దస్త్రాల విలువ రూ.కోట్లతో సమానమన్నారు. ఇందులో పనిచేస్తే ఎంతో విలువ, హోదా లభిస్తుందన్నారు. విపత్తు సమయాలలో రెవెన్యూ శాఖ ఉద్యోగుల సేవలు వెల కట్టలేనివన్నారు. అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేసేది రెవెన్యూ శాఖ ఒకటేనన్నారు. రెవిన్యూశాఖలో అన్ని హోదాలలో శిక్షణ పొందిన తరువాతనే ఐఏఎస్ లుగా నియమితులవుతారన్నారు. రెవిన్యూ శాఖలోకి వచ్చిన ప్రతి ఉద్యోగి చట్టాలు, జీవోలపై అవగాహన పొందితేనే ప్రాధాన్యత మరింత పెరుగుతుందన్నారు. ప్రజలకు విశేష సేవలందించే భాగ్యం రెవిన్యూశాఖ ద్వారానే ఏర్పడుతుందన్నారు. నూతనంగా రెవిన్యూలోకి వచ్చే ఉద్యోగులకు చట్టాలపై కనీసం అవగాహన ఉండటం లేదన్నారు. విధుల నిర్వహణలో మరింత ప్రావీణ్యం పొందాలన్నారు. ఈనెలఖరకు ఉద్యోగ విరమణ ముగ్గురు తహసిల్దార్లు సీతారత్నం, త్రిపుర బాల సుందరమ్మ, వెంకటరత్నంలను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే ప్రత్యేక అధికారాలున్న రెవెన్యూశాఖ మాతృశాఖగా ప్రాచుర్యం పొందిందన్నారు. విపత్తు, ఎన్నికల నిర్వహణ సమయంలో రెవిన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. రెవెన్యూ బోర్డు ఏర్పాటైన నాటి నుంచి రెవెన్యూ వ్యవస్థ విస్తృతమైన అధికారాలతో ముందుకు సాగుతోందన్నారు. రెవిన్యూ అధికారులు భూ పరిపాలన అధికారులుగా వ్యవహరించడం విశేషం అన్నారు. రెవిన్యూ శాఖకు ఉన్న విస్తృతమైన అధికారాలను వివరించారు. బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవలందించే ప్రత్యేక హోదా రెవెన్యూ శాఖకు ఉందన్నారు. ప్రభుత్వంలో రెవెన్యూశాఖ ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలకు న్యాయం చేయడంలోనూ ప్రథమంగా నిలుస్తుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ విస్తృతమైన సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగాలు బాగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని కె ఆర్ ఆర్ సి ఉపకలెక్టర్ లవన్న చెప్పారు. భూమికి అన్ని రకాల భూములకు యాజమాన్య హక్కులు కలిగి ఉండేది, కల్పించేది రెవెన్యూ శాఖ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్స్ రికార్డ్సు సహాయ సంచాలకులు కనకరాజు, తహసిల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా యోగా మాసోత్సవాలు

మాచర్ల, జూన్ 20 ప్రభాతవార్త: యోగాంధ్ర 2025లో భాగంగా మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో మే 21 నుంచి జూన్ 20వ తేదీ వరకు ఉదయం 6.30 నుంచి 7.30 వరకు కమిషనర్ వేణుబాబు ఆధ్వర్యంలో యోగ శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి గురువులుగా స్వామి



వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఫౌండర్, ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, హేమలత శిక్షకులుగా వ్యవహరించారు. శిక్షణా కార్యక్రమం చివరిరోజు శనివారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు మాచర్ల ఎస్‌కేబీఆర్ మైదానంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నెల రోజులుగా తర్ఫీదునిచ్చిన శిక్షకులు మెట్టు గోవిందరెడ్డిని, హేమలతలను మున్సిపల్ కమిషనర్ ఘనంగా సత్కరించారు.

## సీనియర్ న్యాయవాది కెనడీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

మాచర్ల, జూన్ 20 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలో 13వ వార్డుకు చెందిన సీనియర్ న్యాయవాది కెనడీ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కెనడీ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే

మాచర్ల, జూన్ 20 ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం 5 గంటలకు మాచర్ల ఎస్‌కేబీఆర్ క్రీడా మైదానంలో వేలాది మందిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగా సమ్మేళనానికి ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఈ సమ్మేళనంలో ప్రజలు, పురప్రముఖులు, అధికారులు, కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై, యోగ విశిష్టతను తెలుసుకోవాలని ఆయన కోరారు. శిక్షణ పొందిన యోగా నిపుణులచే భారీ ఏర్పాట్లతో నిర్వహిసఉ్తన్న యోగా దినోత్సవానికి ప్రతిఒక్కరూ పాల్గొని విజయవతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు

మాచర్ల, జూన్ 20 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని తహశీల్దారు కార్యాలయ ఆవరణలో రెవెన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు కిరణ్‌కుమార్ మాటాన్లడుతూ పరిపాలనా విధానంలో ప్రజలకు అధికారులు జవాబుదారీతనంగా, పారదర్శకంగా ఉండాలన్నారు. అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ ప్రముఖమైందన్నారు. రెవెన్యూ సేవలను మండల ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్‌కుమార్‌ను, ఆర్ఐ అనిల్‌కుమార్‌ను, సర్వేయర్ శ్యామలరాజును చౌకడిపో డీలర్లు, పలు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు, వీఆర్ఏలు, డేటా ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## కెనడీ మృతదేహానికి నివాళులర్పించిన జడ్జిలు

మాచర్ల, జూన్ 20 ప్రభాతవార్త: మాచర్ల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కె.కెనడీ హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో గురువారం తుదిశ్వాస విడిచారు. పార్థివ దేహాన్ని మాచర్లలోని వారి స్వగృహానికి తరలించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జిలు శ్రీనివాసకల్యాణం, ప్రశాంత్‌లు సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. కెనడీ సేవలను కొనియాడారు. మాచర్ల కోర్టులో సంతాపసభ నిర్వహించారు. మాచర్ల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు సీహెచ్ నాగిరెడ్డి, గట్ల సత్యనారాయణరెడ్డి, కేవీ రంగారావు, గాలిబ్‌సాహెబ్, వైట్ కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, కాలం శ్రీనివాసరావు, న్యాయవాదులు కె.సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ మదార్‌సాహెబ్, కొమెర దుర్గారావు, కజ్జం సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ఎస్సైగా డి.అశోక్

విజయపురిసౌత్, జూన్ 20 ప్రభాతవార్త: నాగార్జునసాగర్, విజయపురిసౌత్ ఎస్సైగా డి.అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నరసరావుపేట రూరల్ పోలీసు స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహించిన అశోక్ బదిలీపై నాగార్జునసాగర్ పోలీసు స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, జూదం, అక్రమ రేషన్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు సోమయ్య, రామకృష్ణారెడ్డి, సింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఆర్‌డీసీలో యోగాంధ్ర కార్యక్రమం

విజయపురిసౌత్, జూన్ 20 ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక విజయపురిసౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నయీంబాను వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా మెట్టు గోవిందరెడ్డి పాల్గొని యోగ విశిష్టతను తెలియజేశారు. నిత్యజీవితంలో యోగా చేయడం ద్వారా అనేక రుగ్మతల నుంచి కాపాడి, అనారోగ్యం దరిచేరకుండా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుందన్నారు. స్వయంగా అధ్యాపకులు విద్యార్థులచేత యోగాసనాలు వేయించారు. అలాగే ధ్యానం విశిష్టతను వివరించారు. ప్రతిఒక్కరూ విద్యార్థి దశ నుంచే ధ్యానం చేయడం అలవాటు చేసుకుంటే ఏకాగ్రతతో అనుకున్నవి సాధిస్తారన్నారు. అదేవిధంగా ఆధునిక సమాజంలో మనిషి ఎదుర్కొంటున్న మానసిఇక ఒత్తిడిని కూడా జయించవచ్చున్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## సినిమాలో పల్నాడు జిల్లా నటీనటులకు ప్రాధాన్యం : డైరెక్టర్ చిత్తజల్లు ప్రసాద్

సత్తెనపల్లి, జూన్ 20 ప్రభాతవార్త : కృష్ణ ప్రసాద్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై చలనచిత్ర సీమలో 30 సంవత్సరాల అనుభవం కలిగిన రచయిత, దర్శకుడు చిత్తజల్లు ప్రసాద్ తెలుగు, తమిళ భాషల్లో మదర్ సెంటిమెంట్, కామెడీ, మాస్ యాక్షన్ కలిగిన చిత్రం సన్నాఫ్ సునామి. అదే విధంగా వెబ్



సిరీస్ చిత్రం "కత్తి + తాళి = పెళ్ళి" చిత్రాలను పల్నాడు జిల్లాలోని కొన్ని విశిష్టమైన లొకేషన్‌లో చేయబోతున్నామని డైరెక్టర్ చిత్తజల్లు ప్రసాద్ వెల్లడించారు. ఈ చిత్రాలలో నూతన నటీనటులకు అవకాశం కల్పించబోతున్నామన్నారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలోని కళాకారులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. సత్తెనపల్లిలోని కార్తీక్ రెసిడెన్సీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆసక్తి ఉన్న వారు ఈ తేదీలలో ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. 21వ తేదీ శనివారం పిడుగురాళ్ళలో, 22వతేదీన వినుకొండలో నటీనటుల ఎంపిక జరిపేందుకు నిర్ణయించామన్నారు. మా చిత్రాలలో జెన్నీ, సుమన్ శెట్టి, జబర్దస్త్ అప్పారావు, పొట్టి చిట్టిబాబు, సమ్మెట గాంధీ, తాగుబోతు రమేష్, సత్తెనపల్లికి చెందిన చెన్నకేశవ నాయుడు, ప్రముఖ న్యాయవాది సుబ్బారెడ్డి, సైదా, వర్ణిక, ఇరిగి రమేష్, మారనాత, సాగర్, కాళిదాసు, దుర్గ, ప్రియాంక, సైదులు తదితరులు నటిస్తున్నట్లు చిత్ర దర్శకులు పేర్కొన్నారు. ఈ చిత్రాలకు కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, చిత్తజల్లు ప్రసాద్, కో డైరెక్టర్ మురళీకృష్ణ దేవకి, కెమెరా సురేష్, కొరియోగ్రఫీ తాజ్ ఖాన్, ఫైట్‌ఖ్సు హుస్సేన్‌భాయ్, పాటలు దేవరకొండ శ్రీనివాస్, ప్రొడక్షన్ కంట్రోలర్ మంగారావు అని తెలిపారు. వివరాలకు 63033 09221, 95732 33771, 89771 13236, 94949 98177ను సంప్రదించాలన్నారు.

## అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, జూన్ 20 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. అనేక సమస్యలను ఈ కార్యక్రమంలో ఫిర్యాదులుగా అందించారని తెలిపారు. తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

## సత్తెనపల్లి బార్ అసోసియేషన్‌కు వాల్ క్లాక్


సత్తెనపల్లి, జూన్ 20 ప్రభాతవార్త : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కమిటీ సత్తెనపల్లి బార్ అసోసియేషన్‌కు వాల్ క్లాక్‌ను అందజేసింది. అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్‌కుమార్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి వి.విజయ్‌కుమార్‌రెడ్డి క్లాక్‌ను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి తౌసుద్దీన్, సుజన్‌కుమార్, ఇందిరా ప్రియదర్శిని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు నరిశేటి వేణుగోపాల్, సీనియర్ న్యాయవాదులు ఉన్నారు.

## నేడు అంతర్జాతీయ యోగ దినోత్సవం

బాపట్ల, జూన్20, ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా శుక్రవారం బాపట్ల మండలం సూర్యలంక బీచ్ తీరంలో ఏర్పట్లను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పరిశీలించారు. శనివారం 10వేల మందితో సూర్యలంక బీచ్ లో యోగా సనాలు చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

21-6Pg5.qxd:21-6Pg5.qxd 01/01/01 8:07 AM Page 1





# దాడులు ఆపాలని భారత్‌ను మేమే అడిగాం

## పాకిస్థాన్ ఉపప్రధాని ఇషాక్‌ధర్ ఒప్పుకోలు

**ఇస్లామాబాద్, జూన్ 20:** పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ పాకిస్థాన్‌లోని అనేక ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకొని క్షిపణి దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. తర్వాత ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందాన్ని తానే కుదిర్చానని చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రధాని మోడీ ఇచ్చిన స్పష్టతతో మాట మార్చుకున్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి తాజాగా పాక్ ఉప ప్రధాని ఇషాక్ ధర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో తమపై దాడులు ఆపాలని భారత్‌ను కోరింది వాస్తవమేనని అంగీకరించారు. ఆ సమయంలో భారత్ తమ ముఖ్య వైమానిక స్థావరాలైన నూర్ ఖాన్, షోర్కోట్‌లపై దాడి చేసిందని ఇషాక్‌దార్ వెల్లడించారు. ఈ దాడుల వల్ల తమ దేశానికి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉండటంతో ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని అమెరికాను కోరినట్లు తెలిపారు. సౌదీ యువరాజు ఫైజల్ ఫోన్‌కాల్ ద్వారా భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్‌తో సంప్రదింపులు చేశామని వివరణ ఇచ్చారు. 'ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ మే 7న పాక్‌లోని పలు స్థావరాలను లక్ష్యంగా చేసుకొని క్షిపణి దాడులు చేసింది. తర్వాత ఇరు దేశాల మధ్య జరిగిన దాడుల్లో భారత సైన్యం నూర్‌ఖాన్ వైమానిక స్థావరం, షోర్కోట్ వైమానిక స్థావరంపై దాడి చేసినట్లు గుర్తించాము. సౌదీ యువరాజు ఫైసల్ నాకు ఫోన్ చేశాడు. కాల్పుల విరమణ గురించి భారత్‌తో మాట్లాడాలా అని ఫైసల్ అడగగా.. సహాయం చేయమని ఆయనను కోరాను. మరోవైపు ఈ విషయంపై అమెరికాతోనూ చర్చలు జరిపాము. తర్వాత ఫైసల్ మళ్లీ కాల్ చేసి తాను భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడానని భారత్ కూడా కాల్పుల విరమణకు సానుకూలంగా ఉందని ఆయన తెలిపారు' అని ఇషాక్ దార్ ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్‌లోని ఉగ్రస్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాదాపు 12 సైనిక స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. భారత క్షిపణులు పాక్ ఆయుధగారాలు, ఎఫ్-16, జెఎఫ్-17 వంటి విమానాలు దాచిన సర్గోదా, భోలారీ ఎయిర్‌పోర్టులతోపాటు పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ ఉన్న చక్లాలలోని నూర్‌ఖాన్, షోర్‌కోట్ ఎయిర్ బేస్‌లను కూడా ధ్వంసం చేశాయి. రావల్పిండిలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ సమీపంలో ఇండియన్ ఆర్మీ ప్రిసిషన్ స్ట్రయిక్స్ చేసింది. దానికి అతిచేరువలో పాక్ న్యూక్లియర్ కమాండ్ కంట్రోలు ఉంది. అణ్వాయుధాలను నియంత్రించడం, నిల్వ చేయడంలో దీనిపాత్ర అత్యంత కీలకం. భారత్ దాడుల తీవ్రతకు వణికిపోయిన పాక్ చివరకు కాళ్ల బేరానికి వచ్చింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయాలనే లక్ష్యం నెరవేరడంతో కాల్పుల విరమణకు భారత్ సైతం అంగీకరించింది.



# అణు ఒప్పందంపై యుఎస్‌తో చర్చల ప్రసక్తిలేదు

## ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ స్పష్టీకరణ

**టెహ్రాన్, జూన్ 20:** తమపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో అమెరికాతో ఎలాంటి అణు ఒప్పంద చర్చలు జరిపేది లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. అణు ఒప్పందంపై ఇరాన్ చర్చలకు రానిపక్షంలో రెండు వారాల్లోగా దాడులపై నిర్ణయం తీసుకుంటానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన సంగతి విదితమే. ఈ క్రమంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పందిస్తూ 'అణు ఒప్పందానికి సంబంధించి అమెరికా చర్చలకు రావాలని పేర్కొంది. అయితే, మేం వాటిని తిరస్కరిస్తున్నాం' అని పేర్కొన్నారు. ట్రంప్ చేస్తున్న ఇజ్రాయెల్ అనుకూల వ్యాఖ్యలు చూస్తే.. దాడుల్లో అమెరికా ప్రమేయం ఉందనే విషయం స్పష్టమవుతోందన్నారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలువురు నేతలు పిలుపునిచ్చారన్నారు. తాము ఆత్మరక్షణ కోసం పోరాడుతున్నామని, ఇది ఆగదని అరాఘ్చీ అన్నారు. ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ట్రంప్ ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో అణుస్థావరాల లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. పరస్పర దాడులతో పశ్చిమాసియా రణరంగంగా మారింది.

ఈ క్రమంలో ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సిద్ధమవుతున్నట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. దీనిపై వైట్‌హౌస్ స్పందిస్తూ ట్రంప్ ఈ విషయంలో రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటారని పేర్కొంది. టెహ్రాన్‌తో దౌత్యపరమైన పరిష్కారానికే అధ్యక్షుడు సిద్ధంగా ఉన్నారని తెలిపింది.



# ఆంగ్లం నేర్చుకోవడం సిగ్గుచేటు కాదు..

## అమిత్ షాకు కౌంటర్ ఇచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ!

**న్యూఢిల్లీ, జూన్ 20:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్‌షా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేదన్నారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. ఆంగ్లభాష నేర్చుకోవడం సిగ్గుచేటు కాదని, విద్యార్థుల సాధికారతకు అది చిహ్నమన్నారు. ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థికి ఆంగ్లభాష అవసరం ఎంతో ఉందని మాతృభాషతో పాటు ఆంగ్లం తప్పకుండా నేర్పాలని సూచించారు. ఆ భాష విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని, ఉపాధిని కల్పిస్తుందని తెలిపారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లకు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని సమానత్వాన్ని సాధించడం ఇష్టంలేదని రాహుల్‌గాంధీ విమర్శించారు. అందుకే వారిని విద్యకు దూరం చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరికి మాతృభాష ఎంత ముఖ్యమో ఆంగ్లభాష కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రతి భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని మనం గౌరవించాలన్నారు. అదే సమయంలో ప్రపంచంతో పోటీ పడడానికి వీలుగా ఆంగ్ల విద్యను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇటీవల ఓ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని అన్నారు. మనదేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని పేర్కొన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు.

# ఫలితాలకు 45 రోజుల తర్వాత వీడియో రికార్డులు తొలగించాలి

## కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం




**న్యూఢిల్లీ, జూన్20:** ఎన్నికల సరళికి సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేసి తప్పుడు కథనాలు సృష్టించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో కేంద్రం ఎన్నికల సంఘం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ఆ ప్రక్రియకు సంబంధించిన సిసిటివి కెమెరా రికార్డింగ్‌లు, వెబ్‌కాస్టింగ్, వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు సూచించింది. ఇందుకు సంబంధించి రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులకు మే 30న లేఖలు పంపగా ఆ విషయం తాజాగా బయటికొచ్చింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా పలు దశల్లో చేపట్టే ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సిసిటివి రికార్డింగ్, వెబ్‌కాస్టింగ్ విధానాలపై ఇసి ఆ లేఖలో సూచనలు జారీచేసింది. సాధారణంగా ఎన్నికలకు సంబంధించిన చట్టాల ప్రకారం ఈ రికార్డింగ్‌లు తప్పనిసరి కానప్పటికీ పారదర్శకత కోసం ఇసి వీటిని ఓ సాధనంగా వినియోగిస్తోంది. అయితే ఇటీవల ఈ రికార్డులను దుర్వినియోగం చేసి కొందరు సోషల్‌మీడియాలో తప్పుడు సమాచారం, కథనాలను వ్యాప్తి చేస్తున్నట్లు ఎన్నికల సంఘం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులకు ఇసి పలు సూచనలు చేసింది. ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఏ వ్యక్తి అయినా 45 రోజుల్లోపు సంబంధింత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసే వీలుంది. అందువల్ల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సిసిటివి, వెబ్‌కాస్టింగ్, ఫొటోగ్రఫీ డేటాను ఫలితాలు వెలువడిన 45 రోజుల వరకు భద్రపరచాలి. ఆ లోగా సంబంధిత నియోజవర్గంలో ఓటర్ల తీర్పును సవాల్ చేస్తూ ఎలాంటి పిటిషన్ దాఖలు కాకపోతే ఆ రికార్డింగ్‌లను ధ్వంసం చేయ వచ్చు అని ఇసి అందులో స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన రికార్డింగ్‌లను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు గతేడాది డిసెంబర్‌లో కేంద్ర చట్టంలో సవరణలు చేసింది. సిసికెమెరా, వెబ్‌కాస్టింగ్ ఫుటేజీ, అభ్యర్థుల వీడియో రికార్డింగ్‌లను బహిరంగంగా తనిఖీ చేయకుండా ఆంక్షలు తీసుకొచ్చింది.

# అవినీతి కేసులో నిర్దోషిగా తేలే దాకా విధుల్లోకి అనుమతి లేదు..

## లంచం కేసులో ఉన్నతాధికారి పిటిషన్‌పై 'సుప్రీం'

**న్యూఢిల్లీ, జూన్ 20:** అవినీతి కేసులో దోషిగా నిర్ధారణ అయిన ప్రభుత్వ అధికారి, ఆ కేసు నుంచి పూర్తిగా నిర్దోషిగా బయటపడే వరకు తిరిగి విధుల్లో చేరేందుకు అనుమతించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి అవినీతి అధికారులను తిరిగి విధుల్లోకి తీసుకోవడం వల్ల ప్రజా విశ్వాసం దెబ్బతింటుందని జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ప్రసన్న బి వరాలేలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. లంచం తీసుకున్న కేసులో దోషిగా తేలిన ఒక రైల్వే ఇన్‌స్పెక్టర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. అవినీతికి పాల్పడిన ప్రభుత్వ అధికారిని తిరిగి ఉద్యోగంలో చేరేందుకు ఎందుకు అనుమతించాలని ధర్మాసనం ప్రశ్నించింది. ఒకవేళ దోషిగా తేలిన అధికారిని సర్వీసులో కొనసాగనిస్తే, అది వ్యవస్థ పునాదులనే బలహీన పరుస్తుంది. నిజాయితీపరులైన అధికారులను అవమానించడమే అవుతుందని ఘాటుగా వ్యాఖ్యానించింది. వివరాల్లోకి వెళితే, గుజరాత్‌లోని విచారణ కోర్టులో లంచం కేసులో దోషిగా తేలిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) కు చెందిన ఒక ఇన్‌స్పెక్టర్, తన శిక్షపై స్టే విధించాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అంతకుముందు గుజరాత్ హైకోర్టు ఆయనకు విధించిన జైలు శిక్షను సస్పెండ్ చేసి, బెయిల్ మంజూరు చేసినప్పటికీ, శిక్షను రద్దు చేయడానికి నిరాకరించింది. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది నితిన్ కుమార్ సిన్హా, విచారణ కోర్టు తన క్లయింట్‌ను దోషిగా నిర్ధారించి, రెండేళ్ల జైలు శిక్ష విధించడంలో పొరపాటు చేసిందని తెలిపారు. తన క్లయింట్ లంచం డిమాండ్ చేశారని లేదా అంగీకరించారనే ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని ఆయన వాదించారు. అందువల్ల, శిక్షపై స్టే విధించి, తన క్లయింట్‌ను తిరిగి విధుల్లో చేరేందుకు అనుమతించాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే, కేసీ సరీన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసును ఉటంకిస్తూ ధర్మాసనం, కేవలం ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ పెండింగ్‌లో ఉందన్న కారణంతో శిక్ష పడిన అధికారిని సర్వీసులో కొనసాగించడానికి అనుమతించలేము. అలాంటి ప్రభుత్వ సేవకులను ప్రభుత్వ పదవిలో కొనసాగించడం వల్ల ప్రజా విశ్వాసం దెబ్బతింటుందని స్పష్టం చేసింది.

అనంతరం, కోర్టు సదరు ఇన్‌స్పెక్టర్ పిటిషన్‌ను కొట్టివేసింది. కేసీ సరీన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తుచేసింది. ఒక ప్రభుత్వోద్యోగి న్యాయస్థానం నిర్వహించిన విచారణ ప్రక్రియ అనంతరం అవినీతికి పాల్పడినట్లు తేలినప్పుడు, ఉన్నత న్యాయస్థానం అతడిని నిర్దోషిగా ప్రకటించేవరకు అతడిని అవినీతి పరుడిగానే పరిగణించాలని ఆకేసులో సుప్రీం కోర్టు పేర్కొన్న విషయాన్ని ధర్మాసనం నొక్కి చెప్పింది.

# 215 మృతదేహాల గుర్తింపు: ఎయిరిండియా ప్రమాదంలో డిఎన్ఎ పరీక్షలు

**అహ్మదాబాద్, జూన్ 20:** అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో 279 మందికి పైగా ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగి వారం రోజులు కావస్తున్నా మృతుల గుర్తింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది. మృతదేహాలు చాలా వరకు గుర్తుపట్టలేని విధంగా కాలిపోవడంతో అధికారులకు ఇది పెద్ద సవాలుగా మారింది. ఈ విషయంపై అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాకేశ్ జోషి మాట్లాడుతూ, డీఎన్ఏ నమూనాల పరీక్షల ద్వారా ఇప్పటివరకు 215 మంది మృతులను గుర్తించినట్లు శుక్రవారం తెలిపారు. వీరిలో 198 మంది మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించామని ఆయన వెల్లడించారు. మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ, అప్పగింతలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రమాద తీవ్రతకారణంగా మృతదేహాలు ఛిద్రమై, తీవ్రంగా కాలిపోవడంతో వాటిని గుర్తించడం కష్టతరంగా మారిందని వైద్యులు చెబుతున్నారు.



# ఇరాన్ నుంచి స్వదేశానికి 1000 మంది భారత్ విద్యార్థులు!

**టెహ్రాన్, జూన్ 20:** ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నవేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల తన గగనతలాన్ని మూసివేసిన ఇరాన్ భారత్ కోసం ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చేందుకు సిద్ధమైంది. దీంతో ఇరాన్‌లో చిక్కుకుపోయిన దాదాపు 1000మంది భారతీయులు కొన్ని గంటల్లో భారత్‌కు చేరుకోనున్నట్లు సమాచారం. 'ఆపరేషన్ సింధు'లో భాగంగా ప్రత్యేక విమానాల్లో వీరు స్వదేశానికి రానున్నారు. ఆపరేషన్ సింధులో భాగంగా ఇరాన్‌లోని పలు నగరాల నుంచి ప్రత్యేక విమానాలు భారత్‌కు రానున్నట్లు తెలుస్తోంది. తొలి విమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు ఢిల్లీ చేరుకోనుండగా మరో రెండు విమానాలు శనివారం దిగనున్నట్లు సమాచారం. అయితే, దీనికి ముందు ఇరాన్ నుంచి ఇప్పటికే 110 మంది విద్యార్థులు ఢిల్లీకి చేరుకున్నప్పటికీ వీరు తొలుత ఆర్మేనియా, అక్కడ నుంచి భారత్‌కువచ్చారు. వారం క్రితం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడులతో ఇరాన్‌లోని అనేక స్థావరాలు ధ్వంసమయ్యాయి. తర్వాత ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్‌లతో టెహ్రాన్ ప్రతి దాడులకు దిగింది. ఈ నేపథ్యంలో తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. తాజాగా భారతీయ విద్యార్థులను తరలించేందుకు ఇరాన్ ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వడంతో తరలింపు ప్రక్రియ సులభం కానుంది. ఇదిలా ఉంటే, ఇరాన్‌లో దాదాపు 4 వేల మంది భారతీయులు ఉండగా అందులో 2 వేల మంది విద్యార్థులేనని సమాచారం.

# వీర్యదానంతో జన్మించిన పిల్లలకూ సంపద ధారాదత్తం

## టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ డ్యురోవ్ వీలునామా



**ప్యారిస్, జూన్ 20:** ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సీఈవో పావెల్ డ్యూరోవ్ తన భారీ సంపదకు సంబంధించి సంచలన నిర్ణయం ప్రకటించారు. తన వీర్యదానం ద్వారా జన్మించిన 100 మందికిపైగా పిల్లలు సహా తన వారసులకు 13.9 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.1.16 లక్షల కోట్లు సంపదను పంచనున్నట్టు ప్రకటించారు. ఫ్రాన్స్‌కు చెందిన లీపాయింట్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఫోర్బ్స్ కథనం ప్రకారం 40 ఏళ్ల ఈ టెక్ కుబేరుడు ముగ్గురు భాగస్వాముల ద్వారా కలిగిన ఆరుగురు పిల్లలతో పాటు, గత 15 ఏళ్లుగా స్పెర్మ్ దానం ద్వారా 12 దేశాల్లో 100 మందికి పైగా పిల్లలకు తండ్రయ్యాడు. ఈ నేపథ్యంలో తన సంపదను పంచుతూ ఇటీవలే వీలునామా రాసినట్టు తెలిపారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ఆయన సంపద విలువ 13.9 బిలియన్ డాలర్లుగా ఉంది. నా పిల్లల విషయంలో నేను ఎలాంటి తేడా చూపించను. సహజంగా జన్మించినవారు, స్పెర్మ్ దానం ద్వారా జన్మించినవారు అందరూ నా పిల్లలే. వారందరికీ సమాన హక్కులు ఉంటాయి. నా మరణం తర్వాత వారు గొడవ పడకూడదన్నదే నా కోరిక అని డ్యూరోవ్ లీ పాయింట్ మ్యాగజైన్‌కు వివరించారు. అయితే, ఈ ఆస్తి తన పిల్లలకు వెంటనే దక్కదని, మరో 30 ఏళ్ల తర్వాతే వారికి అందుబాటులోకి వస్తుందని డ్యూరోవ్ స్పష్టం చేశారు. నా వీలునామాను ఇటీవలే రాశాను. ఇప్పటి నుంచి ముప్పై ఏళ్ల కాలం పూర్తయ్యే వరకు నా పిల్లలకు నా సంపద అందుబాటులో ఉండకూడదని నిర్ణయించుకున్నాను. వారు సాధారణ ప్రజల్లా జీవించాలి, సొంతంగా నిలదొక్కుకోవాలి, తమపై తాము నమ్మకం పెంచుకోవాలి, సృజనాత్మకంగా ఎదగాలి కానీ, బ్యాంకు ఖాతాపై ఆధారపడకూడదు అని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా బిలియన్‌కు పైగా యాక్టివ్ యూజర్లున్న టెలిగ్రామ్‌ను సృష్టించడమే కాకుండా, తన విలక్షణమైన జీవనశైలితో డ్యూరోవ్ టెక్ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను రోజూ తన 11.1 మిలియన్ల టెలిగ్రామ్ ఫాలోవర్లతో సంప్రదింపులు జరుపుతానని, రోజూ 300 పుష్ అప్‌లు, 300 స్క్వాట్‌లు చేస్తానని.. మద్యం, కాఫీ, టీ వంటి వాటికి దూరంగా ఉంటానని వెల్లడించారు. పావెల్ డ్యూరోవ్‌పై పలు వివాదాలు కూడా ఉన్నాయి. ఆయన ముగ్గురు పిల్లల తల్లి, డ్యూరోవ్ ఆర్థిక సహాయం అందించలేదని, రహస్యంగా మరో జీవితం గడిపాడని, అప్పట్లో మూడేళ్ల వయసున్న తమ కుమారుడిని గది అవతలికి విసిరేంత బలంగా కొట్టాడని ఆరోపిస్తూ 2023, 2024 సంవత్సరాల్లో రెండు క్రిమినల్ ఫిర్యాదులు చేసినట్టు యుఎస్ జర్నల్ ఒకటి ప్రకటించింది. గతంలో భావప్రకటనా స్వేచ్ఛ విషయంలో రష్యా ప్రభుత్వంతో డ్యూరోవ్‌కు విభేదాలు తలెత్తాయి. ఆయన స్థాపించిన సోషల్ నెట్‌వర్క్ వీకాంటాక్టే (రష్యా ఫేస్‌బుక్‌గా పిలుస్తారు)లో ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీకి చెందిన గ్రూపులతో సహా కొన్ని ఉద్యమ గ్రూపులను మూసివేయడానికి నిరాకరించినందుకు రష్యా ప్రభుత్వం నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నారు. 2017లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఎగతాళి చేస్తూ డ్యూరోవ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పుతిన్ షర్ట్‌లెస్ చాలెంజ్ ప్రారంభించారు. గత ఏడాది తన ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌లో లైంగిక వేధింపులు, డ్రగ్ ట్రాఫికింగ్ నేరాలు విచ్చల విడిగా సాగడానికి అనుమతించారన్న ఆరోపణలపై ఫ్రెంచ్ అధికారులు ఆయనపై అభియోగాలు మోపారు. అయితే, డ్యూరోవ్ ఆ ఆరోపణలను ఖండించారు. గతవేసవిలో పారిస్ అధికారులు అరెస్ట్ చేసి, ప్రయాణాలపై నిషేధం విధించిన అనంతరం, మార్చిలో తాను దుబాయ్‌లోని తననివాసానికి తిరిగి వచ్చినట్టు డ్యూరోవ్ తెలిపారు.

# బీహార్‌ను జంగిల్‌రాజ్‌గా మార్చిన కాంగ్రెస్, ఆర్జేడీ

## సివాన్ ర్యాలీలో ప్రధాని మోడీ



**పాట్నా, జూన్ 20:** బీహార్‌ను ఆటవిక రాజ్యంలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. ఎన్డీయే బీహార్‌ను అభివృద్ధి చేస్తున్న దనడానికి ఒక్క మర్హౌరా రైలు ఫ్యాక్టరీయే ఉదాహరణ అన్నారు. సరన్‌జిల్లాలోనే ఈప్రాజెక్టు కొనసాగుతున్నదన్నారు. సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్ అని మేం చెపుతుంటే ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం పరివార్‌కాసాత్ అని చెపుతున్నాయని ఎద్దేవాచేసారు. ప్రజాసేవలోనే గడుపుతానని, ప్రజాసేవ చేయకపోతే తానుప్రశాంతంగాకూడా పడుకోలేనని మోడీ అన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. సివాన్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగించిన ఆయన, రూ.10,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించామన్నారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు.

పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎన్‌డీఏ ప్రభుత్వం బాబూ రాజేంద్ర ప్రసాద్, బ్రిజ్‌కిశోర్ ప్రసాద్ వంటి గొప్ప వ్యక్తుల జీవిత లక్ష్యాన్ని దృఢ సంకల్పంతో ముందుకు తీసుకెళ్తోందని, రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా ఈ రోజు ఈ వేదికపై వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించామని ప్రధాని మోదీ అన్నారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లు శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. బీహార్ స్వాతంత్ర్య సమర యోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యు ఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనఅర్బన్ (పీఎంఏవైయూ) కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవైయూ లబ్ధిదా రులకు తొలివిడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యుద్ధంతో నా కుటుంబానికి నష్టమే..

## కుమారుడి వివాహం వాయిదాపై ఇజ్రాయెల్ ప్రధాని



**టెల్ అవివ్, జూన్ 20:** ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ కుమారుడు అవ్నర్ నెతన్యహూ వివాహం రెండోసారి వాయిదా పడింది. ఈ నేపథ్యంలో బెంజిమన్ చేసిన వ్యాఖ్యల పట్ల ఇజ్రాయిలీ ప్రజల్లో అసహనం రేకెత్తించింది. ఇరాన్ చేసిన దాడిలో బీర్‌షెబాలో ఉన్న సొరోకా ఆస్పత్రి ధ్వంసమైన విషయం తెలిసిందే. అక్కడకు సందర్శనకు వచ్చిన నెతన్యహూ తన కుమారుడి వివాహం గురించి మాట్లాడారు. భావోద్వేగంగా మాట్లాడుతూ ఎన్నో కుటుంబాల తరహాలో తన కుటుంబం కూడా త్యాగాలు చేసినట్లు ఆయన చెప్పారు. అవ్నర్ గర్ల్‌ఫ్రెండ్‌తో పాటు భార్య సారా కూడా వివాహం వాయిదా పడడం పట్ల మనోవేదనకు గురవుతున్నట్లు ఆయన తెలిపారు. వాస్తవానికి గత నవంబర్‌లో అవ్నర్ పెళ్లి జరగాల్సి ఉంది. కానీ భద్రతా కారణాల వల్ల వాయిదా వేశారు. మళ్లీ ఈ వారం జరగాల్సిన పెళ్లిని ఇరాన్ దాడుల వల్ల వాయిదా వేశారు. అయితే తమ కుటుంబ పరిస్థితిని వివరిస్తూ రెండో ప్రపంచయుద్ధ సమయంలో బ్రిటీషర్లు ఈ పరిస్థితి ఎదుర్కొన్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూఇబ్బందిపడుతున్నారని, తమ కుటుంబం కూడా ఇబ్బందిపడుతోందని ప్రధాని నెతన్యహూ తెలిపారు. పర్సనల్‌గా నష్టం జరిగినా తన భార్య సారా ఓ హీరోలా మారినట్లు మెచ్చుకున్నారు. కుటుంబానికి నష్టం జరిగినట్లు నెతన్యహూ చెప్పడం పట్ల ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తాయి. సోషల్‌మీడియాలో స్పందిస్తూ దేశప్రజల బాధను విస్మరిస్తూ నెతన్యహూ వ్యవహరిస్తున్నట్లు కొందరు విమర్శించారు. ఖరీదైన వస్తువులు కొనే ఆమెను హీరోఅని ఎలా పిలుస్తారని కొందరన్నారు. నైట్ షిఫ్ట్‌లకు వెళ్లే డాక్టర్లు హీరోలుఅని, విద్యార్థులనుజూమ్ మీట్‌లో కలుపుతున్న టీచర్లుహీరోలని ఆన్‌లైన్‌లో కామెంట్స్ వస్తున్నాయి.

# బొలేరో ఎసీయూవీ, ట్రక్కు ఢీ: అక్కడికక్కడే తొమ్మిది మంది మృతి



**కోల్‌కత్తా, జూన్ 20:** పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్ సరిహద్దులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దీనితో కారులోని 9 మంది యువకులు మృతి చెందారు. బెంగాల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు వెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. పశ్చిమ బెంగాల్‌లోని పురులియా జిల్లా, బలరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నామ్షోల్ గ్రామం సమీపంలో శుక్రవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. హైవేపై బొలెరో ఎస్‌యూవీ కారు, ట్రక్కు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. దీనితో కారు బోల్తా పడి పూర్తిగా ధ్వంసం అయ్యింది. కారులో ఉన్న వారిని స్థానికుల సాయంతో ఆసుపత్రికి తరలించాం. అయితే అప్పటికే అందులోని తొమ్మిది మంది మరణించినట్లు వైద్యులు తెలిపారు. కారులో ఉన్నవారు బెంగాల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు వెళ్లి, తిరిగి వస్తున్నారు. వారంతా ఝార్ఖండ్‌లోని తిలైటాండ్ గ్రామానికి చెందినవారని తెలిసింది. ప్రాథమిక దర్యాప్తులో అతివేగం, నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. కేసు నమోదు చేశాం. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని బలరాంపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ సౌమ్యదీప్ మల్లిక్ తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని పురులియా జిల్లాలోని అడబానా గ్రామంలో ఓ వివాహ వేడుక జరిగింది. ఆ పెళ్లికి ఝార్ఖండ్‌లోని నిమ్డిహ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిలైటాండ్ గ్రామానికి చెందిన పలువురు వెళ్లారు. శుక్రవారం తిరిగి వస్తుండగా నామ్షోల్ గ్రామ సమీపంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. దీనితో బొలెరో యజమాని సహా అందులోని వారంతా మరణించారు. అయితే మృతు లందరూ ఒకే గ్రామానికి చెందిన యువకులు కావడంతో, అక్కడ విషాద ఛాయలు అలుముకున్నాయి.

21-06pg6fBPGOL.qxd:21-06pg6fBPGOL.qxd 01/01/01 8:34 AM Page 1



| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 238 | | | పట్టా | | యేకోల్లువెంకటసుబ్బయ్య (నరసింహం) | 348 | 356 | 357 | 355 | |
| 239 | | | పట్టా | | గుంటావెంకట సుబ్బయ్య (నరసపనాయుడు ) | 348 | 356 | 357 | 355 | |
| 240 | | | పట్టా | | దామచర్లచంద్రకళ (మధుసూధన రావు ) | 348 | 356 | 357 | 355 | |
| 241 | 350 | 4.43 | పట్టా | 4.43 | ఇతరులు (ఇతరులు) | 349 | _ | 352 | 342 | సపోటా |
| 242 | 351 | 1.51 | పట్టా | 0.38 | ద్వారంజాలిరెడ్డి (నారాయణ స్వామి రెడ్డి) | 330 | 353 | 349 | 352 | సపోటా |
| 243 | | | పట్టా | 0.38 | జక్కంపూడిరామతులసమ్మ (రమణయ్య) | 330 | 353 | 349 | 352 | |
| 244 | | | పట్టా | 0.75 | ముప్పాకవిత (వేణు ) | 330 | 353 | 349 | 352 | |
| 245 | 352 | 3.63 | పట్టా | 0.91 | బట్టిపాటిశ్రీదేవి (---) | 350 | 353 | 351 | No.66 Manneti kota | సపోటా |
| 246 | | | పట్టా | 0.44 | సేరెళ్ళవసంతమ్మ (లక్ష్మయ్య ) | 350 | 353 | 351 | No.66 Manneti kota | |
| 247 | | | పట్టా | 1.38 | జక్కంపూడిరామతులసమ్మ (రమణయ్య) | 350 | 353 | 351 | No.66 Manneti kota | |
| 248 | | | పట్టా | 0.72 | బుర్రా.వెంకటేశ్వర్లు (యానాది) | 350 | 353 | 351 | No.66 Manneti kota | |
| 249 | | | పట్టా | 0.18 | బోగినేనిసరోజనమ్మ (వెంకప నాయుడు..) | 350 | 353 | 351 | No.66 Manneti kota | |
| 250 | 354 | 1.21 | చుక్కలభూమి | 1.21 | గొల్లపోతురాములు (యల్లయ్య ) | 352 | 354 | 355 | No.66 Manneti kota | |
| 251 | 356 | 6.38 | పట్టా | 1.90 | మాగులురిశ్రీనివాసరావు (వెంకటస్వామి) | 357 | 361 | 359 | 355 | |
| 252 | | | పట్టా | 0.55 | వెంకటశ్రీదేవినకేశ్వర వీ (నకేశ్వర వీ) | 357 | 361 | 359 | 355 | |
| 253 | | | పట్టా | 0.45 | నాగేశ్వరరావుచెంచయ్య (చెంచయ్య ) | 357 | 361 | 359 | 355 | |
| 254 | | | పట్టా | 0.95 | మవులూరివెంకట స్వామి (మవులూరి వెంకట స్వామి) | 357 | 361 | 359 | 355 | |
| 255 | | | పట్టా | 0.30 | వెంకటశ్రీదేవినకేశ్వర వీ (నకేశ్వర వీ) | 357 | 361 | 359 | 355 | |
| 256 | | | పట్టా | 1.68 | బోగినేనిసరోజనమ్మ (వెంకప నాయుడు..) | 357 | 361 | 359 | 355 | |
| 257 | | | పట్టా | 0.32 | ఇతరులు (ఇతరులు) | 357 | 361 | 359 | 355 | |
| 258 | | | పట్టా | 0.23 | బోగినేనివెంకయ్య (Err) | 357 | 361 | 359 | 355 | |
| 259 | 357 | 2.86 | పట్టా | 2.86 | బోగినేనిసరోజనమ్మ (వెంకప నాయుడు..) | 347 | 356 | 358 | 348 | సపోటా&జామాయిల్ |
| 260 | | | పట్టా | | దద్దాలరాజేశ్వరి (మహేష్ ) | 347 | 356 | 358 | 348 | |
| 261 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 347 | 356 | 358 | 348 | |
| 262 | | | పట్టా | | బోగినేనిచెందుప నాయుడు (సుబ్బనాయుడు) | 347 | 356 | 358 | 348 | |
| 263 | | | పట్టా | | యేకోల్లువెంకటసుబ్బయ్య (నరసింహం) | 347 | 356 | 358 | 348 | |
| 264 | | | పట్టా | | గంటావెంకట సుబ్బమ్మ (వెంకట సుబ్బయ్య ) | 347 | 356 | 358 | 348 | |
| 265 | | | పట్టా | | దామచర్లచంద్రకళ (మధుసూధన రావు ) | 347 | 356 | 358 | 348 | |
| 266 | 358 | 5.02 | పట్టా | 1.00 | బోగినేనివెంకయ్య (రోశయ్య) | 347 | 356 | 305/ 304 | 357 | సపోటా |
| 267 | | | పట్టా | 0.62 | బోగినేనిసరోజనమ్మ (వెంకప నాయుడు..) | 347 | 356 | 305/ 304 | 357 | |
| 268 | | | పట్టా | 0.85 | జక్కంపూడివెంకటనాయుడు (కోటయ్య) | 347 | 356 | 305/ 304 | 357 | |
| 269 | | | పట్టా | 0.85 | బోగినేనిచెందుప నాయుడు (సుబ్బనాయుడు) | 347 | 356 | 305/ 304 | 357 | |
| 270 | | | పట్టా | 0.42 | యేకోల్లువెంకటసుబ్బయ్య (నరసింహం) | 347 | 356 | 305/ 304 | 357 | |
| 271 | | | పట్టా | 0.43 | గంటావెంకట సుబ్బమ్మ (వెంకట సుబ్బయ్య ) | 347 | 356 | 305/ 304 | 357 | |
| 272 | | | పట్టా | 0.85 | దామచర్లచంద్రకళ (మధుసూధన రావు ) | 347 | 356 | 305/ 304 | 357 | |
| 273 | 359 | 2.05 | పట్టా | 0.49 | ఇతరులు (ఇతరులు) | 358 | 360 | 305/ 304 | 356 | |
| 274 | | | పట్టా | 0.80 | వడ్డెవల్లివెంకటరావు (వెంకయ్య) | 358 | 360 | 305/ 304 | 356 | |
| 275 | | | పట్టా | 0.14 | గడ్డంవెంకట హరి కృష్ణ సాయి (వీర రాఘవయ్య ) | 358 | 360 | 305/ 304 | 356 | |
| 276 | | | పట్టా | 0.62 | వడ్డెవల్లివెంకటరావు (వెంకయ్య) | 358 | 360 | 305/ 304 | 356 | |
| 277 | 360/1 | 0.95 | పట్టా | 0.65 | బుర్రుఆదెమ్మ (కోటయ్య) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 278 | | | పట్టా | 0.27 | తన్నీరువరమ్మ (---- ) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 279 | | | పట్టా | 0.02 | పాతపాటిమారుతి (నాగేశ్వరరావు ) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 280 | | | పట్టా | 0.02 | పాతపాటిశ్రీనివాసరావు (వెంకట రావు ) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 281 | 360/2 | 3.02 | పట్టా | 0.87 | బుర్రుకోటయ్య (కోటయ్య) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 282 | | | పట్టా | 0.89 | బుర్రుఆదెమ్మ (కోటయ్య) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 283 | | | పట్టా | 0.57 | పాతపాటిమారుతి (నాగేశ్వరరావు ) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 284 | | | పట్టా | 0.12 | ఇతరులు (ఇతరులు) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 285 | | | పట్టా | 0.57 | పాతపాటిశ్రీనివాసరావు (వెంకట రావు ) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 286 | 360/3 | 0.18 | పట్టా | 0.03 | పాతపాటిమారుతి (నాగేశ్వరరావు ) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 287 | | | పట్టా | 0.12 | ఇతరులు (ఇతరులు) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 288 | | | పట్టా | 0.03 | పాతపాటిశ్రీనివాసరావు (వెంకట రావు ) | 359 | 362 | 305/ 304 | 361 | |
| 289 | 361 | 9.25 | పట్టా | 2.50 | పొందూరుచిన వెంకారెడ్డి (వీర రెడ్డి) | 356 | 362 | 360 | 355 | |
| 290 | | | పట్టా | 2.30 | పొందూరివెంకటరామి రెడ్డి (వెంకారెడ్డి ) | 356 | 362 | 360 | 355 | |
| 291 | | | పట్టా | 2.27 | పొందూరువెంకట క్రిష్ణా రెడ్డి (వెంకారెడ్డి ) | 356 | 362 | 360 | 355 | |
| 292 | | | పట్టా | 0.99 | బడితలసుందరరావు (యల్లమందయ్య) | 356 | 362 | 360 | 355 | |
| 293 | | | పట్టా | 0.99 | బడితలగోపాల్ (యల్లమందయ్య) | 356 | 362 | 360 | 355 | |
| 294 | | | పట్టా | 0.04 | ఇతరులు (ఇతరులు) | 356 | 362 | 360 | 355 | |
| 295 | | | పట్టా | 0.16 | ఇతరులు (ఇతరులు) | 356 | 362 | 360 | 355 | |
| 296 | 363 | 3.99 | పట్టా | 0.20 | భీమనధునివెంకటరామిరెడ్డి (వెంకట సుబ్బారెడ్డి) | 362 | _ | 360 | 364 | |
| 297 | | | పట్టా | 0.30 | నెల్లూరికామాక్షి (సతీష్ ) | 362 | _ | 360 | 364 | |
| 298 | | | పట్టా | 0.57 | వర్ధిరెడ్డిప్రసన్న లక్ష్మి (పురుషోత్తమ రెడ్డి) | 362 | _ | 360 | 364 | |
| 299 | | | పట్టా | 0.27 | కొత్తపద్మావతి (సుబ్బారెడ్డి ) | 362 | _ | 360 | 364 | |
| 300 | | | పట్టా | 0.86 | భీమనధునిరఘుపతి రామిరెడ్డి (కోటిరెడ్డి) | 362 | _ | 360 | 364 | |
| 301 | | | పట్టా | 0.86 | భీమనాధునిలక్ష్మి ప్రసన్న (బ్రహ్మానంద రెడ్డి ) | 362 | _ | 360 | 364 | |
| 302 | | | పట్టా | 0.92 | నల్లాసాహితి (జ్ఞాన దేవ్ రెడ్డి ) | 362 | _ | 360 | 364 | |
| 303 | | | పట్టా | 0.02 | ఇతరులు (ఇతరులు) | 362 | _ | 360 | 364 | |
| 304 | | | పట్టా | 0.56 | కూనంమదన్ మోహన్ రెడ్డి (కోటేశ్వరరావు ) | 362 | 366 | 363 | 365 | |
| 305 | | | పట్టా | 0.56 | గండుశ్రీనివాసులు (యనాదయ్య) | 362 | 366 | 363 | 365 | |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 306 | 364 | 4.06 | పట్టా | 0.75 | డబ్బుగోట్లుశ్రీనివాసులు (వీర రాఘవులు) | 362 | 366 | 363 | 365 | |
| 307 | | | పట్టా | 0.75 | డబ్బుగోట్లురాఘవేంద్ర రావు (శ్రీనివాసులు ) | 362 | 366 | 363 | 365 | |
| 308 | | | పట్టా | 1.25 | చింతంరమణమ్మ (వరదా రెడ్డి) | 362 | 366 | 363 | 365 | |
| 309 | | | పట్టా | 0.19 | ఇతరులు (ఇతరులు) | 362 | 366 | 363 | 365 | |
| 310 | 366 | 3.31 | చుక్కలభూమి | 0.35 | భీమనధునివెంకటరామిరెడ్డి (వెంకట సుబ్బారెడ్డి) | 364 | 1495 | 368 | No.66 Manneti kota | |
| 311 | | | చుక్కలభూమి | 0.35 | భీమనధునిరఘుపతి రామిరెడ్డి (కోటిరెడ్డి) | 364 | 1495 | 368 | No.66 Manneti kota | |
| 312 | | | చుక్కలభూమి | 0.35 | భీమనాధునిలక్ష్మి ప్రసన్న (బ్రహ్మానంద రెడ్డి ) | 364 | 1495 | 368 | No.66 Manneti kota | |
| 313 | | | చుక్కలభూమి | 2.26 | ఇతరులు (ఇతరులు) | 364 | 1495 | 368 | No.66 Manneti kota | |
| 314 | 367 | 2.21 | చుక్కలభూమి | 0.30 | బాపనపల్లివెంకట శేషయ్య (సుబ్బారాయుడు ) | _ | 368 | 1495 | No.61 Kolluru padu | |
| 315 | | | చుక్కలభూమి | 1.91 | ఇతరులు (ఇతరులు) | _ | 368 | 1495 | No.61 Kolluru padu | |
| 316 | 369 | 4.60 | చుక్కలభూమి | 0.31 | ఇతరులు (ఇతరులు) | 1496 | 1223 | 395/ A | 368 | |
| 317 | | | చుక్కలభూమి | 1.10 | మోతుకూరిరణదీప్ (రఘురాములు ) | 1496 | 1223 | 395/ A | 368 | |
| 318 | | | చుక్కలభూమి | 1.85 | షేక్సుబాని బాషా (తాజుద్దీన్ బాబా ) | 1496 | 1223 | 395/ A | 368 | |
| 319 | | | చుక్కలభూమి | 1.34 | షేక్మహబూబ్ బాష (తాజుద్దీన్ బాబా ) | 1496 | 1223 | 395/ A | 368 | |
| 320 | 370 | 2.49 | పట్టా | 0.18 | షేక్పీర్ సాహెబ్ (మీరసాహెబ్ ) | 371 | _ | 375/ A | 304/30 5 | |
| 321 | | | పట్టా | 2.00 | షేక్మీర్ ఉమర్ షఫీ (దావూద్ బాష ) | 371 | _ | 375/ A | 304/30 5 | |
| 322 | | | పట్టా | 0.31 | షేక్రహమత్ బాబ్జి (బషీర్ సాహెబ్ ) | 371 | _ | 375/ A | 304/30 5 | |
| 323 | 371 | 6.10 | పట్టా | 1.02 | వడ్డెల్లరాజ్యలక్ష్మి. (రవిచంద్ర) | 372 | 370 | 375/ B | 304/30 5 | సపోటా&డ్రాగన్ పండు |
| 324 | | | పట్టా | 2.03 | ఇతరులు (ఇతరులు) | 372 | 370 | 375/ B | 304/30 5 | |
| 325 | | | పట్టా | 0.60 | షేక్అస్సిఫ్ అల్లీ (మీరా సాహెబ్) | 372 | 370 | 375/ B | 304/30 5 | |
| 326 | | | పట్టా | 0.42 | షేక్అబిద (మస్తాన్) | 372 | 370 | 375/ B | 304/30 5 | |
| 327 | | | పట్టా | 0.30 | షేక్పీర్ సాహెబ్ (మీరసాహెబ్ ) | 372 | 370 | 375/ B | 304/30 5 | |
| 328 | | | పట్టా | 0.69 | షేక్అస్సిఫ్ అల్లీ (మీరా సాహెబ్) | 372 | 370 | 375/ B | 304/30 5 | |
| 329 | | | పట్టా | 0.28 | షేక్పీర్ సాహెబ్ (మీరసాహెబ్ ) | 372 | 370 | 375/ B | 304/30 5 | |
| 330 | | | పట్టా | 0.17 | షేక్రహమత్ బాబ్జి (బషీర్ సాహెబ్ ) | 372 | 370 | 375/ B | 304/30 5 | |
| 331 | | | పట్టా | 0.23 | షేక్పీర్ సాహెబ్ (మీరసాహెబ్ ) | 372 | 370 | 375/ B | 304/30 5 | |
| 332 | | | పట్టా | 0.36 | షేక్రహమత్ బాబ్జి (బషీర్ సాహెబ్ ) | 372 | 370 | 375/ B | 304/30 5 | |
| 333 | 372 | 4.98 | పట్టా | 0.00 | దోగిపర్తిశ్రీనివాసరావు (కోటిలింగం ) | 373 | 371 | 375/ A | 304/30 5 | సపోటా&జామాయిల్ |
| 334 | | | పట్టా | 1.03 | దోగిపర్తిశ్రీనివాసరావు (కోటిలింగం ) | 373 | 371 | 375/ A | 304/30 5 | |
| 335 | | | పట్టా | 0.18 | దోగిపర్తిశ్రీనివాసరావు (కోటిలింగం ) | 373 | 371 | 375/ A | 304/30 5 | |
| 336 | | | పట్టా | 0.99 | పఠాన్మునీర్ ఖాన్ (అహ్మద్ ఖాన్ ) | 373 | 371 | 375/ A | 304/30 5 | |
| 337 | | | పట్టా | 2.26 | ఇతరులు (ఇతరులు) | 373 | 371 | 375/ A | 304/30 5 | |
| 338 | | | పట్టా | 0.26 | ముళ్ళూరికృష్ణయ్య (సుబ్బయ్య ) | 373 | 371 | 375/ A | 304/30 5 | |
| 339 | | | పట్టా | 0.26 | ముళ్లూరికోటేశ్వరరావు (శ్రీరాములు) | 373 | 371 | 375/ A | 304/30 5 | |
| 340 | 373 | 4.38 | పట్టా | 0.96 | కొండూరిఅశోక్ కుమార్ (బాల కృష్ణారావు ) | 374 | 372 | 375/ B | 304/30 5 | |
| 341 | | | పట్టా | 0.96 | ఆదిపూడిశ్రీ గిరిజా శంకర కాండిల్య (వెంకట సుబ్బారావు) | 374 | 372 | 375/ B | 304/30 5 | |
| 342 | | | పట్టా | 1.44 | మద్దులూరిహరి ప్రేమనాద్ (రాంబాబు ) | 374 | 372 | 375/ B | 304/30 5 | |
| 343 | | | పట్టా | 0.41 | దోగిపర్తిశ్రీనివాసరావు (కోటిలింగం ) | 374 | 372 | 375/ B | 304/30 5 | |
| 344 | | | పట్టా | 0.63 | ఇతరులు (ఇతరులు) | 374 | 372 | 375/ B | 304/30 5 | |
| 345 | 374 | 4.37 | పట్టా | 2.18 | పొందూరివెంకటరామి రెడ్డి (వెంకారెడ్డి ) | 440 | 373 | 375/ B | 304/30 5 | సపోటా |
| 346 | | | పట్టా | 2.19 | పొందూరువెంకట క్రిష్ణా రెడ్డి (వెంకారెడ్డి ) | 440 | 373 | 375/ B | 304/30 5 | |
| 347 | 441 | 9.36 | పట్టా | 0.96 | దేవరపల్లివెంకట రామిరెడ్డి (మాలకొండారెడ్డి) | 442/ B | 440 | 445/ B | 304/30 5 | సపోటా |
| 348 | | | పట్టా | 0.96 | దేవరపల్లిరంగారెడ్డి (మాలకొండయ్య) | 442/ B | 440 | 445/ B | 304/30 5 | |
| 349 | | | పట్టా | 1.48 | బోగినేనిసరోజనమ్మ (వెంకప నాయుడు..) | 442/ B | 440 | 445/ B | 304/30 5 | |
| 350 | | | పట్టా | 1.50 | పాటూరునీలకంఠేశ్వర రావు (వెంకట సుబ్బయ్య ) | 442/ B | 440 | 445/ B | 304/30 5 | |
| 351 | | | పట్టా | 1.55 | పాటూరుప్రమీలమ్మ (కోటేశ్వరరావు ) | 442/ B | 440 | 445/ B | 304/30 5 | |
| 352 | | | పట్టా | 0.88 | రామిరెడ్డిఓబులరెడ్డి (శివ నాగిరెడ్డి ) | 442/ B | 440 | 445/ B | 304/30 5 | |
| 353 | | | పట్టా | 0.88 | బేతిసుబ్రహ్మణ్యరెడ్డి (పెద సుబ్బారెడ్డి ) | 442/ B | 440 | 445/ B | 304/30 5 | |
| 354 | 1215/ 1 | 15.12 | ఇనంపట్టా | 1.44 | సోమవరపు.మధుసూధనరెడ్డి (వెంకట సుబ్బారెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 355 | | | ఇనంపట్టా | 0.45 | సామంతులపద్మలత (మారుతీ రామ క్రిష్ణా రెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 356 | | | ఇనంపట్టా | 1.29 | లింగారెడ్డి.ఇందిరమ్మ (మూర్తి రెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 357 | | | ఇనంపట్టా | 0.86 | లింగారెడ్డి.అమరేంద్రరెడ్డి (మూర్తి రెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 358 | | | ఇనంపట్టా | 0.04 | బాపనపల్లిశారద (శ్రీనివాసులు ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 359 | | | ఇనంపట్టా | 1.68 | తాడిబోయినప్రశాంతి (అంజి బాబు) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 360 | | | ఇనంపట్టా | 1.69 | తాడిబోయినవెంకట లక్ష్మమ్మ (హనుమంతరావు) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 361 | | | ఇనంపట్టా | 1.68 | తాడిబోయినమమత (చిరంజీవి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 362 | 1215/ 2 | 10.45 | పట్టా | 0.87 | మద్దాళిఅనూషా (బారతి) | 1216 | 1231 | 1235 | 1230 | మామిడి |
| 363 | | | పట్టా | 0.87 | మద్దాళిభార్గవి (రవీంద్ర కుమార్) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 364 | | | పట్టా | 0.11 | సోమవరపు.మధుసూధనరెడ్డి (వెంకట సుబ్బారెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 365 | | | పట్టా | 0.10 | సామంతులపద్మలత (మారుతీ రామ క్రిష్ణా రెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 366 | | | పట్టా | 4.06 | లింగారెడ్డి.ఇందిరమ్మ (మూర్తి రెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 367 | | | పట్టా | 2.70 | లింగారెడ్డి.అమరేంద్రరెడ్డి (మూర్తి రెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 368 | | | పట్టా | 1.74 | బాపనపల్లిశారద (శ్రీనివాసులు ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 369 | | | పట్టా | 0.18 | మద్దాళిఅనూషా (బారతి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 370 | | | పట్టా | 0.18 | మద్దాళిభార్గవి (రవీంద్ర కుమార్) | 1216 | 1231 | 1235 | 1230 | |



# జగన్ పాలన చీకటి కాలం!

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి తీవ్ర విమర్శలు**
**- జగన్‌కు శేష జీవితం కొబ్బరిబోండాలు నరకడానికే**

**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని, రామ్మూర్తి నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకర్ల సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధిగా టీటీడీ బోర్డు మెంబర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి జీవితాంతం కొబ్బరిబోండాలు నరికే దానికి, పరోటా పిండి పిసికే దానికే మీ శేష జీవితం దానికే సరిపోతుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పాలనపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి నిప్పులు చెరిగారు. గత ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాష్ట్రానికి చీకటి రోజులను తీసుకొచ్చిందని, ప్రజలు ఆయన నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన మండిపడ్డారు. జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ విధానాలు, నాయకత్వ లోపాలు రాష్ట్రానికి తీరని నష్టాన్ని కలిగించాయని ఆయన దుయ్యబట్టారు. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ అవినీతి, అరాచకాలకు నియలంగా మారిందని, ప్రజలు తమ గుండెల్లో స్థానాన్ని కోల్పోయిన నాయకుడిగా జగన్‌ను చూస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయి. అవినీతి రాజ్యమేలిందని అని భాను ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో జగన్ ప్రజల గుండెల్లో స్థానాన్ని కోల్పోయారు. ఆయన రాజకీయ విధానాలు ప్రజలకు అన్యాయమే చేశాయి. ప్రజలు ఆయన నాయకత్వాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు అని భాను ప్రకాష్‌రెడ్డి అన్నారు. పోలీసులను రాజకీయ సేవకులుగా మార్చేశారు. ప్రజలకు కాకుండా అధికార పార్టీకి సేవ చేసే ధోరణి పెరిగింది. ఇది సాధారణ ప్రజలకు భయాన్ని కలిగిస్తూ రౌడీ మనస్తత్వాలను పెంచుతోంది అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శాంతి భద్రతలకు చెడు దారిన పడ్డాయని, చేసిన ప్రచారాలు రాష్ట్ర స్థిరత్వాన్ని దెబ్బతీశాయని చెప్పారు. జగన్ చుట్టూ ఉన్న నమ్మిన నేతలు, అధికారులు దూరమవుతున్నారు. రాజకీయ పరిణామాల్లో ఆయన ఒంటరిగా పోరాడుతున్నట్లు కనిపిస్తోంది. ఇది పార్టీ బలహీనతకు దారి తీస్తుందని భాను ప్రకాష్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. గతంలో జరిగిన శాంతి భద్రతలను కలవరపెట్టే చర్యలు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రత్యేకంగా ప్లాన్ చేసినట్లు స్పష్టమవుతోంది. ప్రజలలో అనిశ్చిత, ఆందోళనలు పెరిగాయి. ఆంధ్రప్రదేశ్ శాంతిని దెబ్బతీసిందని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ(బీజేపీ), తమ కూటమి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, శాంతిని తీసుకురావడానికి కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్ర పాలక శాఖతో సమన్వయంగా పని చేస్తూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గంలో ఉంది. రూరల్ పోర్ట్, రోడ్డు కనెక్టివిటి సహా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాలు అందుబాటులోకి రావడం, పోర్టుల అభివృద్ధి, పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలకుఉపాధి సృష్టిస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. రౌడీ సాంస్కృతిక, అంతిమంగా చరమగీతం పాడతాం, చట్టాన్ని గట్టిగా అమలు చేయడం ద్వారా ఎవరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా చూస్తాం అని భాను ప్రకాష్‌రెడ్డి హెచ్చరించారు. జగన్‌రెడ్డి, వైసీపీ పార్టీలో ఉన్న అనేక అనుమానస్పద వ్యవహారాలపై సంబంధిత అధికారులతో సహా అడుగడుగునా సక్రమ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. వెలుగులోకి తీసుకురావాల్సిన అంశాలు ప్రజల ముందు ఉంచుతాం అని అన్నారు. జగన్‌రెడ్డి తన విధానాలను సరిదిద్దుకోకపోతే రాజకీయంగా వైఫల్యం ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ప్రజల మద్దతుతో అభివృద్ధి పనులకు శ్రద్ధ చూపుతుంది. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ వంటి అనుభవజ్ఞుల సహకారంతో రాష్ట్రం నూతన శిఖరాలను అధిరోహిస్తుందని భాను ప్రకాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నరసింహనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు యారబోలు రాజేష్, యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్, నెల్లూరు రూరల్ కన్వీనర్ మండ్ల ఈశ్వరయ్య, ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జి ముక్కు రాధాకృష్ణ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రసాద్, మండల అధ్యక్షులు మింగా కిరణ్, మదన్ సాయిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ముని సురేష్, బీజేపీ సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, నారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ల బదలీ

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యారోగ్యశాఖలో వివిధ హోదాల్లో చాలాకాలంగా పనిచేస్తున్న పలువురు సీనియర్ డిప్యూటీ డైరెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. జాతీయ ఆరోగ్య మిషన్ ముఖ్య పరిపాలనాధికారి ఎం.గణపతిరావును ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేసింది. ఆ స్థానంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో డయాలసిస్ విభాగానికి రాష్ట్ర నోడల్ అధికారిగా ఉన్న డి.ప్రకాశరావును నియమించినట్లు తెలిసింది. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్‌లో డీడీగా పనిచేస్తున్న వివి శేషారెడ్డిని నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ నోడల్ అధికారిగా నియమించారు. ఆ స్థానంలో ఒంటోలు సర్వజన ఆస్పత్రిలో పనిచేసే అధికారి ఎం.మంజులను నియమించారు.

# వైద్యారోగ్య శాఖలో 7,927 మంది వివిధ స్థానాలకు బదలీలు

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యారోగ్య శాఖలో చేపట్టిన సాధారణ బదిలీల్లో 7,927 మంది వైద్యులు,ఇతర సిబ్బందికి స్థానచలనం కలిగింది. సంబంధిత ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు అందచేస్తున్నారు. బదిలీ అయిన వారు ఈ నెల 23 లోగా విధుల్లో చేరాల్సి ఉంటుంది. గత నెల 31న చేపట్టిన బదిలీల ప్రక్రియ ముగిసిందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. వైద్యారోగ్యశాఖ పరిధిలో పనిచేసే 9వేలకు పైగా ఏఎన్‌ఎం గ్రేడ్-3 బదిలీలను గ్రామ సచివాలయ శాఖ చేపట్టాల్సి ఉంది. సాధారణ బదిలీల ప్రక్రియ ముగింపు దశకు చేరడంతో మూడేళ్ళ సర్వీసు పూర్తిచేసుకున్న పాలనా సిబ్బంది ఎంతమంది బదిలీ అయ్యారు. ఐదేళ్ళు దాటినా ఇంకా ఎంతమంది ఒకేచోట కొనసాగుతున్నారనే అంశాలపై వివరాలు ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ యావ్ విభాగాధిపతులను ఆదేశించారు.నర్సింగ్ కౌన్సిలింగ్‌లతో 4జోన్‌లో బదిలీల కౌన్సిలింగ్ మూడు సార్లు నిర్వహించారు.

# మదన్‌రెడ్డి ఆరోపణలపై విచారణాధికారిగా ఐజీ ఆకే రవికృష్ణ

**విజయవాడ, జూన్ 20,** మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారులు తనను విచారణకు పిలిచి వేధించారంటూ ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ మదన్‌రెడ్డి ఇటీవల చేసిన ఆరోపణలపై నిజానిజాలు తెలుసుకునేందుకు డీజీపి హరీష్‌కుమార్ గుప్తా విచారణాధికారిని నియమించారు. ఈగల్ విభాగం ఐజీ ఆకే రవికృష్ణకు ఈ భాధ్యతలు అప్పగించారు. మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో భాగంగా పలువురికి నోటీసులిచ్చి విచారిస్తున్న సిట్ అధికారులు వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి వద్ద పదేళ్ళ పాటు గన్‌మెన్‌గా పనిచేసిన మదన్‌మోహన్‌రెడ్డిని ఈ నెల 11న విచారణకు పిలిచారు. ఆయన విచారణకు సహకరించలేదు. 12న తనకు ఆరోగ్యం బాగోలేదంటూ ఆస్పత్రిలో చేరారు.

సరిగ్గా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అరెస్ట్ చేసిన రోజు...అంటే ఈ నెల 17న సిట్ అధికారులపై పలు ఆరోపణలు చేస్తూ డీజీపీకి మదన్‌రెడ్డి లేఖ రాశారు. హైకోర్టులోనూ పిటీషన్ వేశారు. సిట్ అధికారులు తనపై పిడిగుద్దులు కురిపించారని ఆ లేఖలో ఆరోపించారు. అతను చేసిన ఆరోపణలపై సీనియర్ అధికారితో విచారణ జరిపించాలని సిట్ కూడ డిజిపిని కోరింది.

ఈ నేపథ్యంలో ఆకే రవికృష్ణను విచారణాధికారిగా నియమిస్తూ డీజీపీ గురువారం ఆదేశాలిచ్చారు.

21-06pg7fBPGOL.qxd:21-06pg7fBPGOL.qxd 01/01/01 8:37 AM Page 1



| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 371 | | | పట్టా | 1.44 | సోమవరపు.మధుసూధనరెడ్డి (వెంకట సుబ్బారెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 372 | | | పట్టా | 0.27 | వీరఘుంధం.హనుమంతరావు (నరసింహం) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 373 | | | పట్టా | 0.45 | సామంతులపద్మలత (మారుతీ రామ కిష్ణా రెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 374 | 1215/3 | 4.28 | పట్టా | 0.44 | లింగారెడ్డి.ఇందిరమ్మ (మూర్తి రెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | మామిడి |
| 375 | | | పట్టా | 0.26 | లింగారెడ్డి.అమరేంద్రరెడ్డి (మూర్తి రెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 376 | | | పట్టా | 0.26 | బాపనపల్లిశారద (శ్రీనివాసులు ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 377 | | | పట్టా | 0.27 | తాడిబోయినప్రశాంతి (అంజి బాబు) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 378 | | | పట్టా | 0.27 | తాడిబోయినవెంకట లక్ష్మమ్మ (హనుమంతరావు) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 379 | | | పట్టా | 0.27 | తాడిబోయినమమత (చిరంజీవి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 380 | | | పట్టా | 0.04 | షైక్.కాలేషా (రాంతునియా షైహెబ్) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 381 | 1221 | 1.10 | పట్టా | 0.73 | యర్రాబత్తినశ్రీదేవి (గురునాధరావు ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 382 | | | పట్టా | 0.33 | ఇతరులు (ఇతరులు) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 383 | | | పట్టా | 0.61 | చెంచేటివెంకటేశ్వర్లు (మల్లయ్య ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 384 | | | పట్టా | 0.61 | చెంచేటితిరుపతి (మల్లయ్య ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 385 | 1223/1 | 4.50 | పట్టా | 1.64 | బొమ్మిశెట్టిశ్రీనివాసులు (రామారావు ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 386 | | | పట్టా | 1.64 | పేర్లహరేరామ్ (చిన సుబ్బరాయుడు ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 387 | | | పట్టా | 0.46 | షేకఅస్సిఫ్ అల్లి (మీరా సాహెబ్) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 388 | | | పట్టా | 0.46 | షేక్మహర్త్ అలీ (మీరాసాహెబ్ ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 389 | | | పట్టా | 0.46 | షేకఇమాం సాహెబ్ (మీరాసాహెబ్ ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 390 | 1225/A1 | 9.68 | పట్టా | 0.46 | షేక్జలాలుద్దీన్ మహమ్మద్ (మీరా సాహెబ్ ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 391 | | | పట్టా | 0.81 | కొడవలూరినాగేశ్వర రావు (సింగయ్య ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 392 | | | పట్టా | 0.50 | కొమరాకోటేశ్వరమ్మ (మోహనరావు ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 393 | | | పట్టా | 0.87 | కొడవలూరిత్రివేణి (శ్రీహరి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 394 | | | పట్టా | 0.46 | మోహమద్వాతిమున్నిసా బిబి (షేక్ అహ్మద్) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 395 | | | పట్టా | 0.46 | షేక్రహమత్ బాబ్లి (బషీర్ సాహెబ్ ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 396 | | | పట్టా | 0.47 | షేక్మీర్ ఉమర్ షఫీ (దావూద్ బాష ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 397 | | | పట్టా | 1.06 | ఇతరులు (ఇతరులు) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 398 | | | పట్టా | 1.61 | బొమ్మిశెట్టిశ్రీనివాసులు (రామారావు ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 399 | | | పట్టా | 1.61 | పేర్లహరేరామ్ (చిన సుబ్బరాయుడు ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 400 | 1225/A2 | 3.34 | పట్టా | 1.67 | పాకలఉదయశ్రీ (నరసింగరావు) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 401 | | | పట్టా | 1.67 | చింతంశరణ్ దామోదర్ రెడ్డి (రామలింగారెడ్డి) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 402 | | | పట్టా | 0.00 | ఇతరులు (ఇతరులు) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 403 | | | పట్టా | 0.05 | బిల్లంకొండమాలకొండయ్య (పిచ్చయ్య ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 404 | | | పట్టా | 0.05 | బిల్లంకొండసుబ్బారావు (అచ్చన్న ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 405 | | | పట్టా | 0.05 | బిల్లంకొండరాఘవులు (అంకయ్య ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 406 | 1225/C | 0.65 | పట్టా | 0.05 | బిల్లంకొండయానాది (అంకయ్య ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 407 | | | పట్టా | 0.04 | బిల్లంకొండమాలకొండయ్య (పిచ్చయ్య ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 408 | | | పట్టా | 0.05 | బిల్లంకొండసుబ్బారావు (అచ్చన్న ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 409 | | | పట్టా | 0.05 | బిల్లంకొండరాఘవులు (అంకయ్య ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 410 | | | పట్టా | 0.05 | బిల్లంకొండయానాది (అంకయ్య ) | 1216 | 1231 | 1235 | 1230 | |
| 411 | 1228 | 0.73 | పట్టా | 0.73 | షేక్మహ్మద్ ఖాసిం (చినిగే సాహెబ్) | 1227 | _ | 1229 | No.67 Kollurpadu | |
| 412 | | | పట్టా | 0.09 | షేక్మహ్మద్ హుస్సేన్ (చినిగే సాహెబ్ ) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 413 | | | పట్టా | 0.99 | షేక్మహ్మద్ ఖాసిం (చినిగే సాహెబ్) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 414 | | | పట్టా | 0.08 | దేవరపల్లిమల్లిఖార్జున రెడ్డి (రంగారెడ్డి) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 415 | | | పట్టా | 0.01 | దేవరపల్లిమాలకొండారెడ్డి (రంగారెడ్డి) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 416 | | | పట్టా | 0.98 | దేవరపల్లివెంకారెడ్డి (బలరామిరెడ్డి) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 417 | 1230 | 17.90 | పట్టా | 3.73 | కొత్తవెంకటసుబ్బమ్మ (బాలి రెడ్డి) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 418 | | | పట్టా | 1.80 | ఒగుబోయినశ్రీ మన్ననారాయణ (వెంకటసుబ్బయ్య) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 419 | | | పట్టా | 1.55 | షేక్మహ్మద్ రసూల్ (మహ్మద్ ఖాశిం) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 420 | | | పట్టా | 0.90 | షేక్మహబూబ్ వల్లి (మహ్మద్ ఖాశిం) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 421 | | | పట్టా | 0.70 | దేవరపల్లివరదారెడ్డి (సుబ్బారెడ్డి ) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 422 | | | పట్టా | 0.08 | గండురమణయ్య (వెంకటేశ్వర్లు ) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 423 | | | పట్టా | 1.80 | పాములపాటిరమేష్ (ఓబయ్య ) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 424 | | | పట్టా | 1.80 | పాములపాటిప్రసాద్ (ఓబయ్య ) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 425 | | | పట్టా | 1.08 | ఇతరులు (ఇతరులు) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 426 | | | పట్టా | 0.57 | దేవరపల్లికోదండరామిరెడ్డి (వెంకట రామిరెడ్డి ) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 427 | | | పట్టా | 0.04 | దేవరపల్లివెంకట్రామిరెడ్డి (కోటిరెడ్డి) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 428 | | | పట్టా | 0.86 | షేక్పయాజ్ అలీ (మస్తాన్ సాహెబ్ ) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 429 | | | పట్టా | 0.86 | షేకఅబ్దుల్ సమద్ (మస్తాన్ సాహెబ్ ) | 1229 | No.67 Kollurpadu | 1215 | 1229 | |
| 430 | | | పట్టా | 0.89 | చేవూరివెంగమ్మ (సంజీవయ్య) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 431 | | | పట్టా | 0.89 | కత్తి.అక్కమ్మ (నరసింహ) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 432 | | | పట్టా | 0.89 | కత్తి.చెన్నమ్మ (రమణయ్య) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 433 | | | పట్టా | 0.89 | యాటగిరిలక్ష్మమ్మ (నాగేశ్వరరావు ) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 434 | | | పట్టా | 0.89 | కత్తిమహాలక్షమ్మ (రమణయ్య) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 435 | | | పట్టా | 0.89 | కత్తి.అంజమ్మ (చిన వెంకటేశ్వర్లు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 436 | | | పట్టా | 0.89 | ఇతరులు (ఇతరులు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 437 | | | పట్టా | 0.89 | ఇతరులు (ఇతరులు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 438 | | | పట్టా | 0.89 | మానికలరాములు (రామారావు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 439 | | | పట్టా | 0.89 | నంబూరిఅంకమ్మ (అంకయ్య) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 440 | | | పట్టా | 0.89 | మానికలఅంకమ్మ (అంకయ్య) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 441 | 1231 | 21.05 | పట్టా | 0.89 | చేవురిరాగమ్మ (రామయ్య) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 442 | | | పట్టా | 0.58 | ఇతరులు (ఇతరులు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 443 | | | పట్టా | 0.89 | కత్తిశంకరమ్మ (యల్లమంద) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 444 | | | పట్టా | 0.89 | కత్తికోటేశ్వరరావు (యలమంద) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 445 | | | పట్టా | 0.89 | కత్తిశేషమ్మ (రాధయ్య) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 446 | | | పట్టా | 0.89 | చేవూరియల్లమందయ్య (యల్లమంద) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 447 | | | పట్టా | 0.89 | జయంపువెంకటేశ్వర్లు ( అంజయ్య) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 448 | | | పట్టా | 0.89 | కొట్టేరామానుజమ్మ (రామయ్య ) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 449 | | | పట్టా | 0.89 | గంజికోటేశ్వరమ్మ (కోటయ్య ) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 450 | | | పట్టా | 0.89 | గింజిసుబ్బులు (నారయ్య ) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 451 | | | పట్టా | 0.89 | గంజిరమణమ్మ (బుజ్జయ్య ) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 452 | | | పట్టా | 0.89 | అల్లాడివెంకమ్మ (నరసింహ ) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 453 | | | పట్టా | 0.89 | ఇతరులు (ఇతరులు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 454 | 1232 | 14.14 | పట్టా | 14.14 | కందులతిరిపాలు (రామస్వామి) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 455 | | | పట్టా | | పిన్నినాగరత్తమ్మ (వెంకటేశ్వర్లు ) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 456 | | | పట్టా | | మర్రిబోయినశ్రీనివాసులు (వెంకటసుబ్బయ్య) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 457 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 458 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 459 | | | పట్టా | | మర్రిబోయినశ్రీనివాసులు (వెంకటసుబ్బయ్య) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 460 | | | పట్టా | | బుజ్జంసుబ్బయ్య (వెంకయ్య) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 461 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 462 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 463 | | | పట్టా | | బత్తులశివరామిరెడ్డి (రాఘవరెడ్డి) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 464 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 465 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 466 | | | పట్టా | | తంబునాగేంద్ర (మస్తాన్) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 467 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 468 | | | పట్టా | | తంబురోసమ్మ (వెంకటేశ్వర్లు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 469 | | | పట్టా | | సింగోతుమహాలక్ష్మమ్మ (సుబ్బారావు ) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 470 | | | పట్టా | | ధన్యాసిబాల కోటమ్మ (కనకరాజు) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 471 | | | పట్టా | | పాములాచెంచమ్మ (వెంకటేశ్వర్లు ) | 1215 | 1232 | 1235 | 1230 | |
| 472 | | | పట్టా | 0.53 | ధన్యాకులరాములు (మూర్తియ్య ) | 1232 | _ | 1234 | No.67 Kollurpadu | |
| 473 | | | పట్టా | 0.34 | ధన్యాకులమాల్యాద్రి (మూర్తియ్య ) | 1232 | _ | 1234 | No.67 Kollurpadu | |
| 474 | 1233 | 3.92 | పట్టా | 2.87 | పాటూరురాధా కృష్ణమోహన్ (వెంకట సుబ్బయ్య ) | 1232 | _ | 1234 | No.67 Kollurpadu | |
| 475 | | | పట్టా | 0.18 | ధన్యాకులమాల్యాద్రి (మూర్తియ్య ) | 1232 | _ | 1234 | No.67 Kollurpadu | |
| 476 | | | పట్టా | 8.90 | కుద్దుస్రోశ్నారు (మొహమ్మద్ ముక్త) | _ | 1292 | 1235 | 1294 | |
| 477 | | | పట్టా | 8.90 | కుద్దుస్కరీం (ముద్దుష్) | _ | 1292 | 1235 | 1294 | మామిడి&సపోటా |
| 478 | 1293 | 21.80 | పట్టా | 3.86 | నిడమనూరుదివ్య (వెంకట సుబ్రమణ్యం) | _ | 1292 | 1235 | 1294 | |
| 479 | | | పట్టా | 0.04 | నిడమనూరుదివ్య (వెంకట సుబ్రమణ్యం) | _ | 1292 | 1235 | 1294 | |
| 480 | | | పట్టా | | జంగాలిజయపాల్ (జంగాలి) | _ | 1296 | 1293 | 1295 | |
| 481 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | _ | 1296 | 1293 | 1295 | |
| 482 | | | పట్టా | | నిడమనూరులక్ష్మీదేవి (వెంకట సుబ్రమణ్యం) | _ | 1296 | 1293 | 1295 | |
| 483 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | _ | 1296 | 1293 | 1295 | |
| 484 | 1294 | 15.92 | పట్టా | 15.89 | ఇతరులు (ఇతరులు) | _ | 1296 | 1293 | 1295 | మామిడి |
| 485 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | _ | 1296 | 1293 | 1295 | |
| 486 | | | పట్టా | | పులిమిరమణమ్మ (కృష్ణారెడ్డి) | _ | 1296 | 1293 | 1295 | |
| 487 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | _ | 1296 | 1293 | 1295 | |
| 488 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | _ | 1296 | 1293 | 1295 | |
| 489 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | _ | 1296 | 1293 | 1295 | |
| 490 | | | పట్టా | | చెంచేటిచంద్రమౌళి (సి ) | _ | 1296 | 1293 | 1295 | |
| 491 | | | పట్టా | | చెంచేటిచంద్రమౌళి (సి ) | _ | 1296 | 1293 | 1295 | |
| 492 | | | పట్టా | | నల్లాశివరామయ్య (మునిస్వామి) | _ | 1296 | 1293 | 1295 | |
| 493 | | | పట్టా | | కోరిశపాటిగోపాల్ రెడ్డి (శంకరారెడ్డి) | _ | 1296 | 1293 | 1295 | |
| 494 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | _ | 1296 | 1293 | 1295 | |
| 495 | | | పట్టా | | ఇతరులు (ఇతరులు) | _ | 1296 | 1293 | 1295 | |
| 496 | | | పట్టా | 0.95 | ఇతరులు (ఇతరులు) | 1294 | _ | 1296 | 1293 | |
| 497 | | | పట్టా | 2.15 | నిడమనూరువెంకట సుబ్రమణ్యం (వెంకటసుబ్బయ్య) | 1294 | _ | 1296 | 1293 | |
| 498 | | | పట్టా | 0.92 | కత్తి.కాంతమ్మ (వెంకయ్య) | 1294 | _ | 1296 | 1293 | |
| 499 | | | పట్టా | 0.92 | పాలేటిరాములు (కోటేశ్వరరావు ) | 1294 | _ | 1296 | 1293 | |
| 500 | | | పట్టా | 0.47 | కవర్తపుసుజాత (సుబ్రహ్మణ్యం) | 1294 | _ | 1296 | 1293 | |
| 501 | 1295 | 9.54 | పట్టా | 0.44 | గంజివిజయ లక్ష్మి (రమేష్) | 1294 | _ | 1296 | 1293 | |
| 502 | | | పట్టా | 0.91 | కవర్తపుసుజాత (సుబ్రహ్మణ్యం) | 1294 | _ | 1296 | 1293 | |
| 503 | | | పట్టా | 0.91 | కాటాబత్తినరమణమ్మ (నాగయ్య) | 1294 | _ | 1296 | 1293 | |
| 504 | | | పట్టా | 0.49 | కాటాబత్తినరమణమ్మ (నాగయ్య) | 1294 | _ | 1296 | 1293 | |
| 505 | | | పట్టా | 0.42 | కాటాబత్తినశ్రీలక్ష్మి (సాంబశివరావు) | 1294 | _ | 1296 | 1293 | |
| 506 | | | పట్టా | 0.91 | కాటాబత్తినశ్రీలక్ష్మి (సాంబశివరావు) | 1294 | _ | 1296 | 1293 | |
| | | | మొత్తం | 506.34 | | | | | | |

సం/- శ్రీ ఓ.ఆనంద్, ఐ.ఏ.ఎస్.,
కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

# పెండింగ్ బిల్లులు చెల్లించాకే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

## మాజీ సర్పంచ్‌ల సంఘం జెఏసి నాయకులు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** గ్రామాలలో అభివృద్ధి పనలకు చేసిన పెండింగ్ బిల్లులు, ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచ్‌ల జేఏసీ నాయకులు సుర్వి యాదయ్యగౌడ్, లక్ష్మీ నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇందిపార్క్‌లో మాజీ సర్పంచ్‌ల జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లు చెల్లింపు కోసం మంత్రులతో పాటు, గవర్నర్‌కు కూడా అనేక వినతి పత్రాలు అందచేసినా ఎటువంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులుపై అదిగో, ఇదిగో అంటున్నారే కానీ ఒక స్పష్టమైన హామీ ఇవ్వడం లేదన్నారు. పరిస్థితి ఇంతే ఉంటే మరోసారి ఆందోళన నిర్వహించేందుకు కూడా వెను కాడమని హెచ్చరిస్తున్నారు. ఈ సమావేశం అనంతరం వారు మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌ల సంఘం నాయకులుప్రణీల్ చందర్ గుంటి మధుసూదన్‌రెడ్డి, రాంపాక నాగయ్య కేశబోయిన మల్లయ్య. నెమలి సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో విషాదం

## చెరువులో దూకి తల్లీకూతుళ్ల ఆత్మహత్య

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్‌కు చెందిన వృద్ధురాళ్లు అనారోగ్య కారణాలో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికంగా వుండే సుంకరి లక్ష్మీభాయి (80), ఆమె కుమార్తె గౌరమ్మ (58) చాలా కాలంలో ఒకే ఇంట్లో వుంటున్నారు. కొన్నేళ్లుగా ఇద్దరు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో మానసికంగా కృంగిపోయిన తల్లీ, కూతుళ్లు బంగల్‌పేట్ కాలనీలోని వినాయక్‌సాగర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. గురువారం రాత్రి వీరిద్దరు చెరువులో దూకగా శుక్రవారం ఉదయం శవాలు నీటిలో తేలడంతో ఈ విషయం వెలుగు చూసింది. దీనిపై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నిర్మల్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. దీనిపై వారి బంధువులకు సమాచారం అందించిన పోలీసులు విచారణ చేబట్టారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం ముందు అభ్యర్థుల ఆందోళన చేస్తున్న దృశ్యం

# వ్యవసాయ వర్సిటీలో అభ్యర్థుల ఆందోళన

## సమాచారం లేకుండా ఇంటర్వ్యూలు వాయిదా

## రిజిస్ట్రార్ హామీతో నిరసన విరమణ

**హైదరాబాద్ (అత్తాపూర్) జూన్ 20, ప్రభాతవార్త:** వ్యవసాయ విశ్వవిద్యాలయం హస్టళ్లకు అసిస్టెంట్ వార్డెన్ పోస్టుల భర్తీ కోసం చేపట్టిన ఇంటర్వ్యూలు ఉద్రిక్తతకు దారితీసింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం హస్టళ్లకు సంబంధించిన అసిస్టెంట్ వార్డెన్ ఉద్యోగాలకు మహిళలకు 10, పురుషులకు 10 నోటిఫికేషన్ విడుదల చేయగా వివిధ జిల్లాలకు చెందిన అభ్యర్థులు నమోదు చేసున్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలో వార్డెన్ పోస్టులకు ఇంటర్వ్యూలు ఉన్నట్లు తెలపడంతో పెద్దఎత్తున వివిధ జిల్లాలను నుండి పిల్లలతో కలిసి అభ్యర్థులు తరలివచ్చారు. అయితే అధికారులు ఇంట ర్వ్యూలు వాయిదా వేసినట్లు నోటీసు బోర్డు పెట్టడంతో పరిపాలన భవనం అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలా వాయిదా వేస్తారంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీ సులు పెద్దఎత్తున మోహరించారు. ఎసిపి శ్రీనివాస్‌జోక్యం చేసుకొని అభ్యర్థులకు సర్దిచెప్పిన వినకపోవడంతో మళ్లీ నోటిఫికేషన్ ఇస్తామని ఎవ్వరూ కూడా ఆందోళన చెందాల్సి అవసరం లేదని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఆయన హామీ ఇవ్వడంతో అభ్యర్థులు నిరసన విరమించారు.



విద్యార్థి నిరుద్యోగ మహాధర్నాలో అభివాదం చేస్తున్న వివిధ పార్టీల నేతలు

# రెండు లక్షల ఉద్యోగాలు భర్తీచేసేదాకా పోరాడుదాం

## మహాధర్నాలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్ని కల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసే వరకు పోరాడతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డిలు స్పష్టం చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో వేలాది మంది నిరుద్యోగులు తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, జనార్దన్‌ల ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధులుగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నిరు ద్యోగులపై దృష్టి పెట్టాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తే ప్రభుత్వానికి ఎటువంటి నష్టం లేదని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ వయసు పెంచి, నిరుద్యోగులకు అన్యాయం చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన బీజేపీ అనేక పోరాటాలు చేసిం దని, భవిష్యత్తులో కూడా నిరుద్యోగుల పక్షాన బీజేపీ పోరాడుతూనే ఉంటుం దని, ఎల్లప్పుడూ నిరుద్యోగులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఇంజినీరింగ్ కోర్సులు, ఉపాధిపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన

## నేడు జెఎన్‌టియులో పారిశ్రామిక నిపుణులు, విద్యారంగ నిపుణులతో సమావేశం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరాల నుకునే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నేడు(శనివారం) అవగాహన కల్పించనున్నారు. ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. వాటి మూలంగా లభించ బోయే ఉపాధి మార్గాలపై అవగాహన కల్పించనున్నారు. ఇంజనీరింగ్ ప్రవే శాల కోసం నిర్వహించే ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. అందులో భాగంగా కూకట్‌పల్లిలోని జేఎన్‌టియు క్యాంపస్‌లో నేడు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జేఎన్‌టియు, ఉన్నత విద్యా మండలి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి. ప్రతి ఏడాది కూడా ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ హాజరయ్యే విద్యార్థులు కౌన్సెలింగ్ సందర్భంగా ఇబ్బందులు పడుతున్నారని భావించిన ఉన్నత విద్యా మండలి ఈ నిర్ణయం తీసుకుంది.

# ఇంగ్లండ్ గడ్డపై.. భారత్‌కు టెస్ట్ సవాల్


అజిత్ వాడేకర్


కపిల్ దేవ్



రాహుల్ ద్రవిడ్

## 3 సార్లు మాత్రమే సిరీస్ కైవసం

### వాడేకర్, కపిల్, ద్రవిడ్ కెప్టెన్సీలో గెలుపు

**న్యూఢిల్లీ:** క్రికెట్ జన్మస్థలం ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలవడం లేదా కనీసం డ్రా చేసుకోవడం అనేది ఏ జట్టుకైనా, ముఖ్యంగా భారత జట్టుకు ఒక గొప్ప మైలురాయి. ఇంగ్లండ్ పిచ్‌లపై లభించే స్వింగ్, సీమ్ పరిస్థితులు, అక్కడి వాతావరణం, అక్కడి హోమ్ అడ్వాంటేజ్ కారణంగా భారత జట్టుకు ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్‌లు ఎప్పుడూ ఒక సవాలే. భారత క్రికెట్ చరిత్రలో, కొద్దిమంది కెప్టెన్లు మాత్రమే ఇంగ్లండ్‌లో సిరీస్‌లను గెలవగలిగారు లేదా డ్రా చేసుకోగలిగారు. భారత జట్టు ఇప్పటివరకు ఇంగ్లండ్ గడ్డపై కేవలం మూడు సార్లు మాత్రమే టెస్ట్ సిరీస్‌లను గెలుచుకుంది. ఈ అద్భుతమైన విజయాలను సాధించిన కెప్టెన్లు ఎవరో తెలుసుకుంటే భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇంగ్లండ్‌లో తొలిసారి సిరీస్ విజయం సాధించిన కెప్టెన్ అజిత్ వాడేకర్. 1971లో వాడేకర్ సారథ్యంలోని భారత జట్టు 3 టెస్టుల సిరీస్‌లో 1-0 తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి చరిత్ర సృష్టించింది. ఓవల్ టెస్ట్‌లో భగవత్ చంద్రశేఖర్ అద్భుత బౌలింగ్ (6/38) భారత్‌కు విజయాన్ని తెచ్చిపెట్టింది. అలాగే ప్రపంచ కప్ విజేత కెప్టెన్ కపిల్ దేవ్ నాయకత్వంలో భారత జట్టు 1986లో ఇంగ్లండ్‌లో 2-0 తేడాతో టెస్ట్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇది ఇంగ్లండ్‌లో భారత్‌కు లభించిన అత్యంత ఆధిపత్య సిరీస్ విజయాలలో ఒకటి. ఈ సిరీస్‌లో భారత్ రెండు మ్యాచ్‌లలో ఘన విజయాలు సాధించగా, చివరి టెస్ట్ డ్రాగా ముగిసింది. ఇక ది వాల్ రాహుల్ ద్రవిడ్ కెప్టెన్సీలో భారత జట్టు 2007లో ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్ విజయాన్ని సాధించింది. 3 టెస్టుల సిరీస్‌ను భారత్ 1-0 తేడాతో గెలుచుకుంది. నాటింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో భారత్ విజయం సాధించగా, మిగిలిన రెండు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. కాగా విజయం సాధించకపోయినా, కొన్నిసార్లు టెస్ట్ సిరీస్‌ను డ్రా చేసుకోవడం కూడా ఒక గొప్ప ఘనతే. ఇంగ్లండ్ గడ్డపై సిరీస్‌ను డ్రా చేసుకున్న భారత కెప్టెన్లలో సౌరవ్ గంగూలీ కెప్టెన్సీలో 2002లో భారత జట్టు ఇంగ్లండ్‌తో జరిగిన 4 టెస్టుల సిరీస్‌ను 1-1తో డ్రా చేసుకుంది.

ఈ సిరీస్‌లో హెడింగ్‌లీలో భారత్ ఇన్నింగ్స్ 46 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో 2021లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ (ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఒకటి కోవిడ్ కారణంగా వాయిదా పడింది) 2-2తో డ్రా అయింది. కోహ్లీ నాయకత్వంలో భారత్ ఇంగ్లండ్ గడ్డపై మూడు టెస్టులు గెలిచింది (2018లో ఒకటి, 2021లో రెండు), ఇది ఒక భారత కెప్టెన్‌కు అత్యధిక టెస్ట్ విజయాల రికార్డు.




## గోల్ఫ్ నెక్స్‌జెన్ ఛాంపియన్‌గా మనీష్

**న్యూఢిల్లీ:** ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పిజిటిఐ) నెక్స్‌జెన్ టోర్నీ ఛాంపియన్‌గా మనీష్ ధక్రాన్ నిలిచాడు. లూధియానాలో పిజిటిఐ నెక్స్‌జెన్ ఇంపీరియల్ గోల్ఫ్ ఎస్టేట్‌లో జరిగిన మూడవ, చివరి రౌండ్‌లో గురుగ్రామ్‌కు చెందిన మనీష్ ధక్రాన్ అత్యుత్తమ స్కోర్ ఐదు-అండర్ 67ను సాధించించాడు. తన ప్రత్యర్థులందరినీ అధిగమించి, తొమ్మిది-అండర్ 171 స్కోరుతో తన తొలి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. 20 ఏళ్ల ధక్రాన్ (36-68-67), రాత్రిపూట నాలుగు షాట్లు వెనుకబడి నాల్గవ స్థానంలో నిలిచాడు. తదుపరి రెండు షాట్ల విజయ ఆధిక్యాన్ని నమోదు చేశాడు, ఇది 2025 పిజిటిఐ నెక్స్‌జెన్ ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో 11వ స్థానానికి చేరుకున్నాడు. మూడు షాట్ల తేడాతో ఓవర్‌నైట్ లీడర్‌గా నిలిచిన చండీగఢ్ టీనేజర్ వాసు సెహగల్ (33-67-73) మూడో రౌండ్‌లో 73 పరుగులు చేసి సెవెన్ అండర్ 173తో రెండో స్థానంలో నిలిచాడు. ఓవర్‌నైట్ టైలో రెండో స్థానంలో నిలిచిన కర్నాల్ గోల్ఫర్ తుషార్ పన్ను (31-72-70) మూడో రోజు 70 పరుగులు చేసి జాయింట్ రన్నరప్‌గా నిలిచాడు. రాజేష్ కుమార్ గౌతమ్ 2025 పిజిటిఐ నెక్స్‌జెన్ ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. కాగా ఇంపీరియల్ గోల్ఫ్ ఎస్టేట్ అనేది పార్ 72 తొమ్మిది రంధ్రాల మ్యాచ్. ఇక్కడ తొమ్మిది రంధ్రాలను రెండుసార్లు ఆడి ఒక రౌండ్‌ను పూర్తి చేస్తారు. గతంలో పిజిటిఐ ప్రధాన పర్యటనలో విజయానికి దగ్గరగా వచ్చిన మనీష్ ధక్రాన్, కొన్ని అద్భుతమైన టీ షాట్‌లు, అప్రోచ్ షాట్‌లతో రోజును ఘనంగా ప్రారంభించాడు, దీని వలన అతనికి ఫ్రంట్ తొమ్మిదిలో రెండు బర్డీలు వచ్చాయి, రెండూ ఐదు అడుగుల దూరంనుండివచ్చాయి. ఆ తర్వాత మనీష్ బ్యాక్ తొమ్మిదిలో మరిన్ని లాభాలను సాధించాడు, అక్కడ అతను ఒక సోలిటరీ బోగీకి బదులుగా నాలుగు బర్డీలు చేశాడు. అతను 11వ హోల్‌లో బర్డీ కోసం 30ఫుటర్‌ను ముంచాడు, ఆ తర్వాత అతను 12వ బోగీని చేశాడు. ధక్రాన్ చివరికి బర్డీలతో తన రౌండ్‌ను స్టైల్‌గా ముగించాడు.

### ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

## క్వార్టర్ ఫైనల్స్‌కు మానసి



**న్యూఢిల్లీ:** స్టార్ పారాషట్లర్ మానసి జోషి ఆసియా ఛాంపియన్‌షిప్స్-2025లో పారిస్ పారాలింపిక్స్ ఛాంపియన్ జియావోను ఖంగుతినిపించి సంచలనం సృష్టించింది. థాయ్‌లాండ్‌లోని కోరాట్‌లో జరిగిన ఆసియా పారా-బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో చివరి గ్రూప్ దశ మ్యాచ్‌లో భారత ఏస్ మానసి జోషి పారిస్ పారాలింపిక్ ఛాంపియన్ జియావో జుక్సియన్‌ను ఓడించింది. ఎస్‌ఎల్3 విభాగంలో ఆడుతున్న మానసి, లోయర్ లింబ్ ఇమ్పార్మల్స్ ఉన్న క్రీడాకారిణులతో కూడిన ఈ టోర్నమెంట్‌లో గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో సానుకూల ఫలితం రావడంతో క్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని బుక్ చేసుకుంది. మూడు గేమ్‌ల (16-21, 21-15, 21-14) హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో మానసి వెనుకబడి జియావోను ఓడించింది. అలాగే మహిళల సింగిల్స్ విభాగంలో మూడు విజయాలలో రెండింటితో గ్రూప్ సిలో రెండవ స్థానంలో నిలిచింది. కాగా అంతకుముందు, మానసి తన రెండవ గ్రూప్ దశ మ్యాచ్‌లో మలేషియాకు చెందిన బిని మట్ లావానీ చేతిలో మూడు ఆటల్లో ఓడిపోయి, దారుణమైన ఆరంభాన్ని సాధించింది. ఆ తర్వాత గ్రూప్ దశ నిష్క్రమణ అనివార్యంగా కనిపించింది. ముందస్తు ఎలిమినేషన్‌ను నివారించడానికి, ఆమె జియావోతో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో గెలవాల్సి వచ్చింది. గత నాలుగు సమావేశాల్లో ఆమె ఆ మ్యాచ్‌ను గెలవలేకపోయింది. అయితే, ఆమె తన సంయమనాన్ని నిలుపుకుని ఈ కష్టమైన పనిని సాధించింది. పారిస్ పారాలింపిక్ క్రీడల తర్వాత మానసికి ఇది మొదటి అంతర్జాతీయ టోర్నమెంట్.

# గాలే టెస్ట్‌లో బంగ్లా 187 రన్స్ ఆధిక్యం

### తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 495, శ్రీలంక 485 రన్స్




**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న మొదటి టెస్టు, నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్‌లో బాంగ్లాదేశ్ 187 పరుగుల ఆధిక్యంలో ఉంది. గాలేలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ తన రెండో ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు నష్టానికి 177 పరుగులు చేసింది. చేతిలో ఏడు వికెట్లు ఉన్నాయి, మరియు మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీలు సాధించిన నజ్ముల్ హుస్సేన్ శాంటో మరియు ముష్ఫికర్ రహీమ్ క్రీజులో ఉన్నారు. బంగ్లాదేశ్ 495 మరియు 3 వికెట్లకు 177 (శాంటో 56, ముష్ఫికర్ 22, షాద్‌మన్ 76, జయసూర్య 148) శ్రీలంక 485 (నిస్సాంక 187, కమిందు 87, నయీమ్ 5121, మహ్మద్ 374) 187 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇక తొలి ఇన్నింగ్స్‌కు సంబంధించి 368/4 స్కోర్ వద్ద నాలుగో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక మరో 107 పరుగులు చేసి మిగిలిన 6 వికెట్లు కోల్పోయింది. ఓవర్ నైట్ బ్యాటర్ కమిందు మెండిస్ (87) అద్భుతమైన పోరాటం చేసి తన జట్టును బాంగ్లాదేశ్ స్కోర్‌కు దగ్గరగా తీసుకెళ్లాడు. నాల్గవ రోజు ఆటలో కమిందు రతన్నాయకేతో (39) భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అంతకుముందు పథుమ్ నిస్సంక (187) భారీ సెంచరీతో చెలరేగడంతో లంక ఇన్నింగ్స్‌ను బలమైన పునాది పడింది. నిస్సంక చండీమల్ (54) సాయంతో లంక ఇన్నింగ్స్‌ను తీర్చిదిద్దాడు. ఇతర బ్యాటర్లలో లహీరు ఉదార 29, ఏంజెలో మాథ్యూస్ 39, ధనంజయ డిసిల్వ 19, కుసాల్ మెండిస్ 5, అశిత ఫెర్నాండక్ష 4 పరుగులకు ఔటయ్యారు. ప్రభాత్ జయసూర్య 11 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 495 పరుగులు భారీ స్కోర్ చేసింఇ. ముష్ఫికర్ రహీమ్ (163), కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో (148) భారీ సెంచరీలతో కదం తొక్కారు.

### క్వీన్స్ క్లబ్ ఛాంపియన్‌షిప్‌లో..

## క్వార్టర్ ఫైనల్స్‌కు అల్కరాజ్

**న్యూఢిల్లీ:** క్వీన్స్ క్లబ్ ఛాంపియన్‌షిప్‌లో కార్లోస్ అల్కరాజ్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. తన స్వదేశీయుడు జౌమ్ మునార్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని బుక్ చేసుకున్నాడు. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ భారీ మ్యాచ్‌లో 6-4 6-7 (79) 75 తేడాతో విజయం సాధించాడు. ఫ్రెంచ్ ఓపెన్ విజేత తొలి సెట్‌లోని మూడవ గేమ్‌లో మొదట బ్రేక్ చేశాడు, రెండవసారి అడిగినప్పుడే తొలి ఆధిక్యాన్ని సాధించాడు. కానీ, హోరాహోరీగా సాగిన ఈ పోరులో మొదటి సెట్‌ను గెలవడానికి అల్కరాజ్‌కు 46 నిమిషాలు అవసరం కావడంతో, టాప్ సీడ్ రెండవ సెట్‌లో ఇబ్బంది పడ్డాడు. అల్కరాజ్ 3-3తో బ్రేక్ పాయింట్లను కాపాడుకున్నాడు.

తొమ్మిదవ గేమ్‌లో బ్రేక్ చేసే అవకాశాన్ని కోల్పోయిన తర్వాత, అతను మొత్తం ఆరు సెట్ పాయింట్లను కాపాడుకుని టైబ్రేక్‌కు యత్నించాడు. అయితే, మెజారిటీ కోసం పోటీ పడుతున్నప్పటికీ, చివరిలో మునార్ ఆధిక్యంలోకి చేరుకున్నాడు. ఆ తర్వాత ఈ జంట డిసైడర్ ప్రారంభంలో బ్రేక్‌లు మార్చుకుని 4-2 ఆధిక్యంలోకి వెళ్లిన తర్వాత మునార్ షాక్ విజయం సాధించబోతున్నట్లు అనిపించింది. అయితే, అల్కరాజ్ చివరి ఎనిమిది స్థానాల్లో తన స్థానాన్ని నిర్ధారించడానికి చివరి ఆటలో విరామం తీసుకునే ముందు సమం చేశాడు.

# ఇక టూవీలర్లన్నింటికీ యాంటీ లాక్ బ్రేక్స్

**ముంబై, జూన్ 20:** ద్విచక్ర వాహన ప్రమాదాలు తగ్గించేందుకు కేంద్రం ఓ కీలక నిర్ణయం తీసుకొనే దిశగా అడుగులు వేస్తోంది. దేశంలో అమ్ముడయ్యే టూవీలర్లన్నింటికీ యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్‌ను తప్పనిసరి చేయనుంది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురాలని కేంద్రం భావిస్తోంది. ఈమేరకు త్వరలోనే కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం దేశీయంగా అమ్ముడవుతున్న 150 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన టూవీలర్లకే ఏబీఎస్ తప్పనిసరి అన్న నిబంధన అమలవుతోంది. ఇకపై ఎంట్రీ లెవల్ మోడళ్ల సహా అన్ని టూవీలర్లకూ దీన్ని తప్పనిసరి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశంలో మొత్తం ఎంట్రీ లెవల్ మోడళ్లే దాదాపు 75 శాతం వరకు ఉన్నాయి. 2022లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 20 శాతం వరకు టూవీలర్ల కారణంగా జరుగుతున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఏబీఎస్ నిబంధనను తప్పనిసరి చేస్తే ఆ మేర టూవీలర్ ధరలు పెరగనున్నాయి. ఏబీఎస్‌ను అమర్చడం వల్ల ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. ఆ భారాన్ని కంపెనీలు వినియోగదారులకే బదిలీ చేస్తాయి. దీనివల్ల ఎంట్రీ లెవల్ టూవీలర్ మోడళ్ల ధరలు



రూ.2500 నుంచి రూ.5వేల వరకు పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ప్రమాదాలను అడ్డుకోవడంలో ఏబీఎస్ ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. ఏబీఎస్ అంటే యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్. ఇది వాహనాల్లో ఉపయోగించే ఒక భద్రతా వ్యవస్థ. సడన్ బ్రేకింగ్ సమయంలో చక్రాలు లాక్ అవ్వకుండా నిరోధిస్తుంది. దీనివల్ల డ్రైవర్‌కు వాహనం మీద నియంత్రణ ఉంటుంది. వాహనం స్కిడ్ కాకుండా నివారిస్తుంది.

## అప్పుల ఊబిలో అమెరికా!

**వాషింగ్టన్, జూన్ 20:** అమెరికాపై అప్పుల భారం ఏటా వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు అమెరికా జాతీయ అప్పు 37 లక్షల కోట్ల డాలర్లను దాటింది. ఇది అమెరికాలో ఆందోళన కలిగిస్తోంది. కేవలం వడ్డీ చెల్లింపులకే ఏటా ఒక లక్ష కోట్ల డాలర్ల వరకు ఖర్చవుతోంది. ఇదే విధంగా అప్పులు పెరుగుతూ పోతే అమెరికా బడ్జెట్‌పై తీవ్రప్రభావం పడి, ఆ దేశ ఆర్థిక వృద్ధి నిలిచిపోవచ్చని చెబుతున్నారు. జూన్ 20 నాటి అమెరికా ప్రభుత్వంపై ఉన్న అప్పు దేశ ఆర్థిక వ్యవస్థ ఏడాదిలో పెరిగే మొత్తం కంటే ఎక్కువ. కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం అంచనా ప్రకారం.. పెద్ద సంస్కరణలు లేకుండా 2055 నాటికి అప్పు జీడీపీలో 156 శాతానికి పెరుగుతుంది. ప్రస్తుత స్థాయిలో పెరుగుతున్న ఖర్చులు, స్థిరమైన వృద్ధి కారణంగా ఏటా 2 లక్షల కోట్ల డాలర్ల లోటు అప్పుల పెరుగుదలకు దారితీస్తోంది. అమెరికాకు అతిపెద్ద, తాజా ముప్పు వడ్డీ చెల్లింపుల రూపంలో ఉంది. మొత్తం ట్యాక్సుల ద్వారా వచ్చే ఆదాయంలో దాదాపు నాలుగింట ఒక వంతు ఇప్పుడు అప్పులు తీర్చడానికే ఖర్చవుతోంది. దీని అర్థం సామాజిక భద్రత, మెడికేర్, జాతీయ రక్షణ, మౌలిక సదుపాయాల కోసం చాలా తక్కువ డబ్బు మిగులుతుంది. ఈ రంగాలు లక్షలాది మంది అమెరికన్లకు చాలా కీలకంగా ఉన్నాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థపైనా సంక్షోభం ప్రభావం ముప్పు కేవలం బడ్జెట్ కోతలకు మాత్రమే పరిమితం కాదు. ఈ అప్పు ప్రైవేట్ పెట్టుబడులను తగ్గించగలదని, రుణ ఖర్చులను పెంచగలదని, ఆర్థిక వృద్ధికి ఆటంకం కలిగించగలదని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. అప్పుల భారం నియంత్రించబడక పోతే రాబోయే దశాబ్దంలో జీడీపీ340బిలియన్ల నష్టం సంభవించవచ్చని నివేదిక అంచనా వేస్తోంది. ఇది 1.2 మిలియన్ల ఉద్యోగాలను కోల్పోవడానికి, అన్ని రంగాలలో వేతన పెరుగుదల మందగించడానికి దారితీయవచ్చు. డాలర్ విలువ పడి పోవచ్చు.. వడ్డీరేట్ల పెరుగుదల నష్టాన్ని మరింత పెంచుతోంది.



## మరోసారి మైక్రోసాఫ్ట్‌లో లేఆఫ్స్

**న్యూఢిల్లీ, జూన్ 20:** ప్రపంచ టెక్ రంగంలో దిగ్గజంగా పేరొందిన మైక్రోసాఫ్ట్ మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రెండు విడతల్లో ఉద్యోగాలను తొలగించిన ఈ సంస్థ, ఇప్పుడు మూడోసారి అదే దిశగా అడుగులు వేస్తోంది. జూలై నెల మొదటి వారంలో అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశముందని బ్లూమ్‌బర్గ్ వార్త సంస్థ విశ్వసనీయ వర్గాల సమాచారం ఆధారంగా పేర్కొంది. ఇప్పటివరకు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డెవలపర్లు ఉద్యోగాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కానీ తాజా దఫా తొలగింపుల్లో విక్రయాలు విభాగం పెద్ద ఎత్తున ప్రభావితమయ్యే అవకాశముంది. మైక్రోసాఫ్ట్‌లో దాదాపు 45 వేల మంది ఉద్యోగులు సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లో పని చేస్తున్నారు. వీరిలో కొంత మందిపై ప్రభావం తప్పదని భావిస్తున్నారు. ఏఐ దిశగా మైక్రోసాఫ్ట్ దృష్టి కృత్రిమ మేధరంగంలో మైక్రోసాఫ్ట్ భారీగా పెట్టుబడులు పెడుతోంది. దీనికి సంబంధించి సంస్థ అంతర్గతంగా పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టింది. దీంతో కొంత మంది ఉద్యోగుల అవసరంతగ్గినట్లు తెలుస్తోంది. సంస్థ కొత్త ఆర్థిక సంవత్సరం జూలై నుంచే ప్రారంభం కావడంతో, ఇప్పుడే లేఆఫ్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.




# వాణిజ్యం

## ఉద్రిక్తతల్లోనూ లాభాలోనే స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నా మన సూచీలు రాణించడం గమనార్హం. దీంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ప్రధానంగా బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆటో, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా రాణించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ వెయ్యికి పైగా పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 25,100 మార్కును దాటింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.4 లక్షల కోట్లు పెరిగి రూ.446.37 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 81,354.85 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,361.87) ఫ్లాట్‌గా ప్రారంభమైంది. రోజంతా భారీ లాభాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 82,494.49 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1046.30 పాయింట్ల లాభంతో 82,408.17 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 319 పాయింట్లు లాభపడి 25,112.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.59గా ఉంది. మారుతీ సుజుకీ మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.

అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్లు కాగా.. బంగారం ఔన్సు 3372 డాలర్లు వద్ద కొనసాగింది.



## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపిఒ

**ముంబై, జూన్ 20:** హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అనుబంధ బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ధరల శ్రేణిని ప్రకటించింది. రూ.12,500 కోట్ల ఐపీఓలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.700 740గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధరల శ్రేణి వద్ద కంపెనీ మార్కెట్ విలువ రూ.61,400 కోట్లు కానుంది. తొలి పబ్లిక్ ఆఫర్ ఈనెల 25న ప్రారంభమై 27న ముగియనుంది. ఇందులో భాగంగా యాంకర్ ఇన్వెస్టర్లు ఈనెల 24న బిడ్లు దాఖలు చేసుకోవచ్చు. అర్హత కలిగిన కంపెనీ ఉద్యోగులు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వాటాదార్లకు ఐపీఓలో భాగంగా షేర్లను కేటాయించనున్నారు. ఐపీఓలో భాగంగా రూ.2,500 కోట్ల విలువైన తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సేల్‌లో రూ.10,000 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విక్రయించనుంది. ప్రస్తుతం హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు 94.36 వాటా ఉంది. ఐపీఓ ద్వారా వచ్చిన నిధులతో కంపెనీ తమ టైర్ 1 కేపిటల్ బేస్‌ను బలోపేతం చేసుకోనుంది. భవిష్యత్ వ్యాపార వృద్ధికి కొంత మొత్తాన్ని వినియోగించనుంది. **సంభవ్ స్టీల్ ట్యూబ్స్ ఐపీఓ** సంభవ్ స్టీల్ ట్యూబ్స్ ఐపీఓకూడా జూన్ 25 నుంచి ప్రారంభం కానుంది. జూన్ 27న ముగియనుంది. ఐపీఓలో భాగంగా రూ.540 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.7782గా నిర్ణయించింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.440 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద రూ.100 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్లు విక్రయించనున్నారు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా వచ్చిన నిధులను రుణ చెల్లింపులు, కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు.




## 16 బిలియన్ల పాస్‌వర్డ్‌లు లీక్

### ఆపిల్, ఫేస్‌బుక్, గూగుల్ ఖాతాల హ్యాక్!

**ముంబై, జూన్ 20:** డిజిటల్ యుగంలో సాంకేతికత వల్ల లాభాలే కాకుండా నష్టాలు కూడా తీవ్రమవుతున్నాయి. సాంకేతికతను ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పంథాల్లో ప్రజలను మోసం చేస్తున్నారు. దీంతో ఆన్‌లైన్ మోసాలు ప్రపంచవ్యాప్తంగా ఒక తీవ్రమైన సమస్యగా మారాయి. పలు ప్రముఖ సంస్థల డేటాలను కూడా సైబర్ నేరగాళ్లు సులభంగా లీక్ చేయగలుగుతున్నారు. తాజాగా ఆపిల్.. ఫేస్‌బుక్.. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలకు చెందిన 16 బిలియన్ల పాస్‌వర్డ్‌లు లీక్ అయినట్లు సైబర్ భద్రతా పరిశోధకులు పేర్కొన్నాయి. ప్రపంచంలోనే ఇది అతిపెద్ద డేటా లీక్ ఉల్లంఘనల్లో ఒకటిగా తెలిపాయి. మే 23న విడుదలైన ఫోర్బ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. యాపిల్, ఫేస్‌బుక్, గూగుల్, గిట్‌హబ్, టెలిగ్రామ్, ఇతర ప్రభుత్వ వెబ్‌సైట్ల యూజర్ల లాగిన్ వివరాలు లీక్ అయినట్లు తెలిపింది. వివిధ రకాల సామాజిక మాధ్యమాల ఖాతాలు, టెక్ సంస్థల యూజర్ల పాస్‌వర్డ్‌లు సైతం సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. గతంలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థలకు చెందిన 184 మిలియన్ల యూజర్ల లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు లీక్ అయినట్లు సైబర్ సెక్యూరిటీ నిపుణులు పేర్కొనగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 16 బిలియన్‌లకు చేరిందని అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. నివేదికల ప్రకారం.. సైబర్ భద్రతా పరిశోధకులు మొత్తం 30 డేటాసెట్‌లను కనుగొన్నారు. ఒక్కో డేటాసెట్ లో 3.5 బిలియన్ రికార్డులు ఉన్నట్లు గుర్తించారు. సోషల్‌మీడియా వీపీఎన్ లాగిన్‌లతో పాటు వివిధ కార్పొరేట్ డెవలపర్ ప్లాట్‌ఫారమ్‌లను కలిగిఉన్న సంస్థలకు చెందిన ఖాతాలలో 2025 ప్రారంభం నుంచి లాగిన్ అయిన అన్ని ఖాతాల వివరాలు వీటిలో రికార్డ్ అవుతున్నట్లు తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14